శ్రీరస్తు

పారిజాతాపహరణము

నంది తిమ్మయ విరచితము



యస్. అప్పలస్వామి అండ్ సన్సు
పబ్లిషర్స్ అండ్ బుక్సెల్లర్స్
రాజమండ్రి.

1947

[వెల పంద్రెండణాలు

గౌతమీ ప్రింటింగ్ వర్క్సు
రాజమండ్రి.



అక్టోబరు :: 1947
1000 ప్రతులు



Paper Issue Card E. G. No. 84
for S. Appalaswmy & Sons,
Rajahmundry.

శ్రీరస్తు

పారిజాతాపహరణము

పీఠిక.

శ్రీమదికిం బ్రియం బెసఁగఁ, జేర్చినయుయ్యెలలీల వైజయం
తీమిళితాచ్ఛకౌస్తుభము, నిద్దపుఁగాంతిఁ దనర్చి యాత్మవ
క్షోమణివేదిఁ బొల్పెసఁగఁ, జూడ్కులపండువు సేయువేంకట
స్వామి కృతార్థుఁజేయు నర, పక్షితినాథునికృష్ణరాయనిన్. 1

మ. పొలతు ద్దొంగిట గ్రుచ్చి యెత్తి తలఁబ్రా లోయించు నవ్వేళ నా
దల గంగం దననీడఁ దాన కని మాద్గర్వం బొప్ప వే ఱొక్కతో
య్యాలి యంచు న్మది నెంచుపార్వతి యసూయావాప్తికి న్నవ్వుల్రో
న్నెలవూదాలుపు కృష్ణరాయనికి సంధించు న్మహైశ్వర్యముల్. 2

మ. తనదంతాగ్రముచేతఁ దీక్ష్ణమతి యుద్యత్కుంభయుగ్మంబుచే
తనితాంతోన్నతిదానవిస్ఫురణ మత్సాహంబుశుండాముఖం
బున దీర్ఘాయువు నిచ్చుఁ గావుత గుణాంభోరాశికిం గృష్ణరా
యనికి న్వారణరాజవక్త్రుఁడు కృపాయత్తైకచిత్తాబ్జుఁడై. 3

చ. సరసపుటల్కఁ దీర్చుతతి శార్ఙ్గసుదర్శననంద కాబ్జసం
భరణగుణాప్తి నెన్నడుముపైఁ గటిపై జడపై గళంబుపై
పూరినలంగెలంఁ బైకొన సుఖాంబుధి నిచ్చలుఁ దూలలాడునిం
దిర కృపఁ జూచుఁ గాత నరదేవశిఖామణి కృష్ణరాయనిన్. 4

చ. తన మృదుగీతికాపరిణతధ్వనివైఖరిఁ బల్కుమంచు మిం
చిఁరహిఁ జేతివీణియకుఁ జెక్కులు గీటుచు నేర్పుచున్నదో
యననఖరాంకురంబులనయుమ్మనఁ దంత్రులు మీటి గానమిం
పొనరఁగఁ జేయువాణి ప్రతిభోన్నతుఁ జేయుతఁ గృష్ణరాయ. 5

చ. వలిమలయల్లువాఁడు తలవాఁక ధరించినపూవుగుత్తి వేనిన్
ల్వలగమిజీవగఱ్ఱ యుడివోవనిచల్వలఁ బెంకి వెన్నెల

లొ్మ్మలచినపాదు పాల్కడలిముద్దులపట్టి నృసింహకృష్ణరా
యలఁగరుణారసంబునను పారెడి మాపులఁజూచుఁ గావుతన్. 6

— కృతిపతివంశావళి —

ఉ. ఆయమృతాంశువందుదయమయ్యెబుధుండతఁడార్తరక్షణో
పాయుఁ బురూరవుంగనియె నాతనికాయువు పుట్టెఁ దద్యువ
త్యాయతకీర్తికిన్నహుషుఁడాత్మజుఁడై యిలయేలె దత్సుతుం
డైయలరెన్యయాతియతఁ డాహవసోములఁ గాంచెదుర్వసున్. 7

క. ఉర్వీశమౌళియగు నా, తుర్వసువంశంబునందు దుష్టాంభుజా
దుర్వారగర్వరేఖా, నిర్వాపకుఁడీశ్వరాఖ్య నృపతిజనించెన్. 8

ఉ. తామసవృత్తిలేదు సతతంబును నుగ్రుఁడు గాఁడు పౌరుషం
బేమియు వెత్తిగాదు తనకెందును దైమతి రాజు లేదు సం
గ్రామములోన నొక్కరుఁగాసికి వానిఁ దొలంగఁ డీశ్వర
క్ష్మామహిళామనోహరునిసాటియొయీశ్వరుఁ డెన్నిభంగులన్. 9

ఉ. రాజులనొస్తుటం బరశురాముఁడు వంతలు నేసెరండుమూఁ
డీజగతిన్ గణింపనది యెంతటివిస్మయ మబ్జినీసుహృ
త్తేజుఁడు కందుకూరికడఁ దిమ్మయయీశ్వరుచే జనించి తా
రాజి పెడండకోట యవనాశ్వికరక్తనదీసహస్రముల్. 10

క. శాశ్వతవిజయుఁడు తిమ్మయ, యీశ్వరనృపతికిని గౌరికిని యగుతత్రా
లేశ్వరి లక్కాంబికకు, న్విశ్వాతిగయశుఁడు నరసవిభుఁ డుదయించెన్.

సీ. ఎవ్వానివిజయంబు లెత్తిగించు శాసన, స్తంభంబు గోకర్ణశైలవితతు
లెవ్వానియరిగావు లేపాయ కాళింగ, యవనాదివివిధదేశాధినాను
లెవ్వానినిత్యదానైకవిలాసంబు, గారూపతేగతులాపూరుషంబు
లెవ్వానిచిరకీర్తి యింద్రలోకాంగనా, భోగినీగీతికాభోగపదము

తే. వాఁడు పొగడొందు సర్వసర్వంసహాధి, దేవతాముఖదర్పణద్విజయనగర
ధర్మసింహాసనస్థుఁడున్నిద్రతేజుఁ, డీశ్వరాధిపువరసభూమీశ్వరుండు. 12

సీ. [illegible]శ్వరుండు సెక్కు వడంగ విద్యాపు, రంబు గైకొని నిజప్రౌఢి నరపెఁ
బారసీకులకు దుర్భరమానవత్వంబుఁ, దొలగించె మానవదుర్గసీమఁ
బోశవల్లభునకు మరవధూమధురాధ, రము లిచ్చి మధురాపురంబుఁ గొనియె
శ్రీరంగపట్టణసీమ ఖడ్గాటవి, నాదంబు హైహయేంద్రునకుఁ జూపె

తే. అతఁడు నుతికెక్కె హైమసేత్వంతరాళ, కలితషోడశదానవిఖ్యాతయశుఁడు
మండలీకరమేఘమార్తాండబిరుదుఁ, డీశ్వరాధిపునరసపృథ్వీశ్వరుండు. 13

క. ఆనరసమహీమహిళా, జానికిఁ గులసతులు పుణ్యచరితలు తిప్పాం
బా నాగాంబిక లిరువురు, దానవదమనునకు రమయు ధరయును బోలెన్.

క. వారలలోఁ దిప్పాంబకు, మారుఁడు పరిపంథికంధిమంథాచలమై
వీరనృసింహారాయఁడు, వారాశిపరీతభూమివలయం బేలెన్. 15

— కృష్ణదేవరాయవర్ణనము. —

శా. వీరశ్రీనరసింహశౌరి పిదప న్విశ్వక్షమామండలీ
ధౌరంధర్యమునన్ జనంబు ముదమంద న్నాగమాంబాసుతుం
డారూఢోన్నతిఁ గృష్ణరాయఁడు విభుండై రాజ్యసింహాసనం
బారోహించె విరోధులు న్గహనశైలారోహముం జేయఁగన్.

సీ. యాదవత్వమున సింహాసనస్థుఁడు గామి, సింహాసనస్థుఁడై చెన్ను మెఱయ
గొల్లయిల్లాండ్రతోఁ గోడిగించుటఁ జేసి, పరకామినీసహోదరతఁ జూప
మఱి జరాసుతునకై మథుర డించుటఁ జేసి, పరవర్గదుర్గముల్ బలిమిఁ గొనఁగ
బాఁజాతము నాసపడి పట్టి తెచ్చుట, నౌదార్యమున దాని నడుగువఱుపఁ

తే. గొంతలోలు మేనఁ దనకైన కొదువ లెల్ల, మాన్పుకొనవచ్చి భువనైకమాన్యలీల
నవతరించినకృష్ణుఁ డనఁగ మించె, నరసవిభుకృష్ణరాయభూనాయకుండు. 17

శా. శ్రీరంగేశ్వరనాభిపంకజగజశ్శ్రీకంబై బోటీంద్రత
స్వారాజత్కుచపాళి కుంకుమముకంబై సహ్యభూభృత్తటీ
నీరంధ్రీకృతగైరికద్రవముకంబై స్వన్ని గావించెఁ గా
వేరీతోయముఁ గృష్ణరాయఁ డహితోర్వీనాథరక్తప్రభన్.

సీ. చక్రవర్తిమహాప్రశస్తి నాఁడును నేఁడు, చెలఁగి ధర్మక్రమస్థితి ఘటించె
భూభృదుద్ధరణవిస్ఫూర్తి నాఁడును నేఁడు, గోరక్షణఖ్యాతిఁ గుదురుపఱిచె
సాధుబృందావనసరణి నాఁడును నేఁడు, వంశానురాగంబు వదలఁడయ్యె
సత్యభామాభోగసక్తి నాఁడును నేఁడు, నాకల్ప మనని నింపార నిలిపె

తే. నాఁడు నేఁడును యాదవాన్వయమునందు, జనన మందెను వసుదేవమనుజవిభుని
కృష్ణుఁ డనుపేర నరిసేంద్రుకృష్ణదేవ, రాయఁ డనుపేర నాదినారాయణుండు.

చ. అలఘఫణీభోగరత్నములు నా దిగిభోత్కటగండగంధము
ల్దలఁపునఁ బాతి నవ్వసుధాపతి దా భుజకీర్తిమౌక్తిక

చ్ఛలమునఁ గృష్ణరాయనృపచంద్రుని బాహువునందు భూవధూ
జ్జ్వలమణులన్ మృగీమదమువాసన యుంగని ధూర్తలంగనల్.

చ. మునుకొని కొండవీటికడ మూఁడవ రుద్రుఁడు కృష్ణనందను
న్మనసిజుని న్జయించె నది మానుషమే నరసేంద్రుకృష్ణరా
యనృపుఁడు కొండవీటికడ నాహవభూమిఁ బ్రతాపరుద్రనం
దనుఁడగు వీరభద్రుఁ గరుణామతిఁ గాచె జగత్ప్రసిద్ధిగన్.

చ. నెలకొని కృష్ణరాయధరణీవిభుఁ డుత్కలభూమిపాలుతోఁ
గలన నెదిర్చి హస్తికరకాండలతుల్యసకంపుఁ బాము నై
మలసిన చోటఁ గూడిన సమగ్రయశోవసనంబు గప్పి తా
వలవఁగఁ జేసె భూసతిని వశ్యవిధిజ్ఞుఁడు గాన నేర్పునన్. 22

సీ. ఉదయాద్రి వేగ యత్యుద్ధతి సాధించె, వినుకొండ మాటమాత్రన హరించెఁ
గూటము ల్పెదరంగ కొండవీ డగలించె, బెల్లముకొండయు చ్చెల్లఁ గొలిచె
దేవరకొండయుద్వృత్తి భంగము సేసె, జల్లిపల్లె సమగ్రశక్తి దులిచెఁ
గినుక మీఱ వనంతెగిరి క్రిందుపడఁ జేసెఁ, గంబంబుమెట్టు గ్రక్కునఁ గదల్చె

తే. బలని కాయము కాలిమట్టులనె యడఁచెఁ, గటకమును నింక ననుచు నుత్కలమహీశుఁ
డనుదినమ్మును వెఱచు నెవ్వనికి నతఁడు, రాజమాత్రుండె శ్రీకృష్ణరాయవిభుఁడు.

సీ. బాహాసహాధక్రీడఁ బరగుపంటవలంతి, తొయ్యలినిదుదకస్తూరిబొట్టు
వైరిసైన్యాబ్ధిలో వచ్చుగెల్పులనావఁ, గడ జేర్చుప్రాపుఁ దుంగడపుఁ జేయి
యరికుంభికుంభముక్తాత్తరాంకిత మగు, జయరమాకన్యక చదువుపలక
శత్రురాజులకు వచ్చరల నాకర్షించు, సమరేంద్రజాలపింఛంపుఁ గుంచె

తే. మేను సగము యశోమహి[illegible]శౌర్యాతిఁ గోరి వచ్చినదాయశేష
నరపవిభుకృష్ణరాయభూనాథచంద్రు, చేత నవిలోన మించు కౌక్షేయకంబు.

— షష్ఠ్యంతములు. —

క. ఏవంవిధగుణఘనునికిని, ద్యోవనితా ప్రార్థ్యమానధూర్తాధర
శ్రీవరసంగతిసుభగం, భావుకరణముదితకలహపారణమునికిన్. 25

క. రాధాతనయాధారిత, గాధాధకకరణనిపుణకరపదయునకున్
మేధావదసాధారణ, బోధాకరహృదయునకు విశుద్ధపదయునకున్.

క. నాగాంబికాకుమారున, కాగామిగతాధునికనృపాలభ్యయశ
శ్శ్రీగలహస్తితహీమగుచె, శాగజతనుకటసైల్యసంభారునకున్. 27

క. సామగ్రదళితపరభట, సామజహయసాలముద్రుజక్షతజధునీ
కాముకితాఖిలజలధికి, నాముష్యాయణసుధీగృహాంగణనిధికిన్; 28

క. కోదండద్రోణునకును, వేదాధ్యస్థాపనప్రవీణునకు సమి
త్స్వేదిష్ఠ విమతతరసా, స్వాదనవశతుండకపరివృఢకృపాణునకున్. 29

క. అనుహ్లాదసుపవనవిసర, గ్రసనరసవ్యసనవశవికసదసిరసనా
ప్రసరణశయఫణివిలసన, పేస్ఫురదమరుకకీతసమరవీధీస్థలికిన్. 30

క. వైంధ్యద్విపగంధనిబ, ధ్వాంక్షాళిప్రతిపదోదితాలయవిభవా
వంధ్యప్రబంధకృతిసం, బంధ్యనుభావునకు బుధితమనుభావునకున్. 31

క. వనితాజనతాస్మరునకు, ఘనతాపనితాగకాభికద్యుచరగవీ
ఘనతాయనకారకప, త్పనితాత్మనితాంతదానపరతంత్రునకున్.

క. పరివంధిగర్వ్బలసమి, త్పరివర్ధిష్ణుప్రతాపదహనారణికిన్
నరసకశాగ్రరణికిన్, నరసాధపకృష్ణరాయనాయకమణికిన్, 33



ప్రథమాశ్వాసము

కథాప్రారంభము.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన పారిజాతాపహరణం బను
మహాప్రబంధంబునకుం గథాక్రమం బెట్టిదనిన 34

క. జనమేజయనృపవల్లభుఁ, డనుదినమును హరికథాసుధాస్వాదమునం
దనివి సనక వైశంపా, యనముని కిట్లనియెఁ గౌతుకాయత్తమతిన్ 35

సీ. హరివంశకథలెల్ల నానుపూర్విగ నిట్లు, విని కృతార్థుఁడ నైతి మునివరేణ్య
యాదానవారాతి యమరులఁ బ్రోవంగఁ, బూని యాయదువంశమున జనించి
యతఁడు గ్రమ్మఱ వారి కాధార మగుపారి, జాతంబు పుడమి కేక్రియఁ దెచ్చె
ననుమతి నిచ్చెనో యావేల్పుఱేఁడేని, బలిమిఁ జేకొనియెనో పాడి గాఁగ

తే. తెలియ నానతి యిమ్ము సందియము దీఱ, వినఁగ వేడుక యయ్యెడు సవిస్తరముగ
ననిన నావ్యాసమునిశిష్యుఁ డతనితోడ, నృప వినుము నీ పల్కి నత్యాదరమున. 36

చ. హరి నరకాసురుం గెలిచి యద్దనుజేంద్రునియింట నున్న య
చ్చరల కొలంబువారి నెలజవ్వనముం బోలిపోనివారిఁ ద
త్స్వరునిఁగఁ గోరువారి లలనామణులం బదియాఱువేవురం
బరిణయమయ్యె నారదునిపంపున సౌఖ్యపరైకలోలుఁడై. 37

తే. మఱియు రుక్మిణి సత్యజాంబవతి మిత్ర, వింద భద్ర సుదంత కాళింది లక్ష్మ
ణ యనఁగా మున్న కల రబ్జనాభునకును, మహిషు లెనమండ్రు సమతాభిమానవతులు

ఉ. ఆరమణీలలామల నందఱఁ గూడి యదూద్వహుండు త
ద్ద్వారవతీపురోపవనవాటికలం గృతకాద్రిసీమల
న్వారిధితీరకుంజసదనంబులఁ గేళితరంగిణీతటీ
కైరవిణీసహాయమణికల్పితసౌధముల న్వసించుచున్. 39

శా. ఏయేవేళల నేసరోజముఖి యేయేలీలలం గోరుఁ దా
నాయావేళల నాసరోజముఖి నాయాలీలలం దేల్చి యే
చాయం జూచినఁ దానయై మెలఁగుచున్ సౌఖ్యాబ్ధి నోలాడు భో
గాయత్తుం డయి పెక్కురూపములమాయాకల్పనాచాతురిన్. 40

క. హరి యిట్లు సతుల నందఱ, సరిగాఁ జూచియును భోజజనపాలసుతం
దరుణీమణి సాత్రాజితి, నిరువుర మన్నించి మిగుల నిచ్చుం జనవుల్. 41

చ. కులమును రూపము న్మగనికూరిమియుం గలదానంచు నీ
వల వలరుక్మిణీరమణి వానిఁ బెసంగఁగ సత్యభామయుం
గులమును రూపమున్మగనికూరిమియుం గలదానంచు నా
వలఁ బచరింపగా రవరవ ల్వొడమెన్మది వారికెంతయున్. 42

ఉ. అంతట నొక్కనాడు ధవళాంబుజనేత్రుడు వచ్చి రుక్మిణీ
కాంతగృహంబులోన శశికాంతశిలామయవేదిమీద నే
కాంతమునందుఁ గొందఱువ్వు గాయతనేత్రలుగొల్వఁజూడమ
త్యంతవినోదకేళిమెయి నాడుచు నుండఁగనద్భుతంబుగన్. 43

— శ్రీకృష్ణునివద్దకు నారదుఁడు వచ్చుట. —

సీ. సరిగమపదనిసపంజ్ఞస్వరంబుల, మహతి నభోవాయునిహతి మొరయ
భాగీరథీపయఃపరిపూర్ణ మణికమం, డలువు హస్తంబునఁ జెలువుమిగులఁ
బ్రణవమంత్రావృత్తిపావనస్ఫటికాక్ష, వలయంబు కర్ణశష్కులిక వ్రేల
సమరసప్రోచితచమరవాలంబును, గక్షపాలయు భుజాగ్రమున మెఱయ
తే. దేహకాంతు లకాలచంద్రికల నీన, జడలు మోత్కద్రుపల్లవశంక సేయ
గగనమునసుండి వచ్చె నాకస్మికముగ, నారివేరంపుఁ దపసి దైత్యారికడకు. 44

క. వచ్చిన మునిపతికెదురుగ, వచ్చి నమస్కృతు లొనర్చి వనితయుఁ దానుం
బొచ్చెంబు లేనిభక్తి వి, యచ్చరరిపుభేది సలిపె నాతిథ్యంబున్. 45

తే. అపుడు రుక్మిణికనుసన్న నబ్జముఖులు, రత్నసింహాసనంబు నారదున కిడిరి
హరియు నప్పుణ్యమునియనుమతి నగ్రపీఠ, మున సుఖాసీను డయి కరంబులు మొగిడ్చి.

క. సురసంయమివర ! మీరిట, కరుదేరగ నిప్డు డే గృతార్థుడ నయితిన్
నిరతంబు మీరు నాపయి, గరుణ గలిగి యునికి యిది యకారణము సుఁడీ.

క. నావుఁడు శౌరికి నిట్లను నావేలంపుఁదపసి మర్త్య డాడెడిరీతిన్
నీవిట్లు పలుక నుచితమె ?, యో విశ్వజననీనచరిత ! యెఱుఁగనె నిన్నున్ 48

— నారదుఁడు శ్రీకృష్ణుని నుతించుట. —

సీ. ప్రామిసుకులకొంగఁ బాతాళకుహరంబుఁ, జొరఁబాటి చీఁటినఁ జోల వీవ
తరిగొండ వెన్నుపైఁ దాల్చి వేల్పులఁ గూడి, చవి జేల్చినట్టికచ్ఛపమ వీవ

నీటిలోఁ మునిగిన నేలచేడియఁ గొమ్ము, కొన నుల్లసిల్లఁ నెత్తిన ఘోణి వీవ
మునిమాపు బలుగంబమునఁ బుట్టి బంటు న, క్కఁగాఁ జీరినట్టి సింగంబ వీవ
తే. దితిజు మెట్టిన యాపొట్టి దిట్ట వీవ, పుడమిఱేఁడుల నడఁచిన ప్రోడ వీవ
కడలిఁ గోలలఁ గట్టిన గబ్బి వీవ, యిపుడు ద్వారక వసియించు నీవు నీవ. 49

క. రక్కసిమగువల యాలుపు, మొక్కఁ బతిచెడిన పాపముల గమి కాలం
ద్రొక్కుడవు నీవ యింకిటు, నిక్కముగా నిన్నుఁ బొగడ నేర్తునె కృష్ణా!

క. ద్వారక వైకుంఠపురం, బీరుక్మిణి లక్ష్మి మీర లిచ్చట నునికిన్
సారెకుఁ గొల్వఁగ వత్తును, గోరికతోఁ గంసహర! ముకుంద! మురారీ!

వ. అని యిట్లు బహుప్రకారంబులం బ్రశంసించి యివ్విరించినందనుం డమందానందం బొందం బునం గ్రందుకొను నిజవాస నాభిరూప గంధాకర్షణవంగి భృంగాయమానాంగింపబడు రంబును నుచితోపచారాగత జనితానంద బాష్ప సందోహాశంకాపహామక రందతుందిలంబును నిఖిల మనోరథ ప్రభూత కీర్తనాంకార కరవిశద ప్రభా నిచుళితంబును నగు పారిజాత ప్రసూనంబు పసిండి నెత్తమ్మి చిగురుటాకు ... దవి యిచ్చిన

క. వినయంబున విస్మయంబును, మనమునఁ బెనఁగొనఁగ నప్పుడు మాధవుఁ డా
న్నన గయికొని భీష్మకినం, దనఁ గనుఁగొని సత్యభామ తలఁపున నిలుచన్.

మ. ఇది భోజాత్మజ కిచ్చినం గినుకతో నేమంచు నూహించునో
మది సాత్రాజితి దాని కే నిపుడు ప్రేమం బంపినన్ వీని చె
ల్లిదముం జేసినజాడ నొచ్చునొకొ యాలోచింపనే మున్కఁ
జెల్లదువో యేరికిఁ బంపగాననుచు లీలన్ రుక్మిణీకాంతుఁడున్. 54

చ. కనుగవఁ బిన్ననవ్వు దొలఁక న్మునినాథుని కన్న సన్నని
చ్చివఁ దగ భోజనందనయుఁ జేకొని మానికెముక్క యవ్విరం
దవనెటిగొప్పునం దెరవిన వ్వలిగుబ్బలిమ్రుడ్డుఁ బట్టి శేఁ
గసెల ధరించినట్లుమరి దగ్గరు మోహనకాంతిసంపదన్. 55

సీ. మగమీల నగ జాలు తెగ గిలుకొనువాలుఁ, గనుగవ కొంకవింత కాంతి యొదవె
వలిజక్కవల పెక్కువలు దక్కవగ నిక్కు, చనుదోయి కొకవింతచాయ దోఁచె
నెలతుమ్మెదలదిమ్ము వెలిఁజిమ్ము చెలువమ్ము, గలవేణి కొకవింతవలపు మీఱె
వలచెందొవలవిందు చెలువొందు వెసఁ జెందు, మొగమున కొకవింతజిగి దొలంకెఁ
తే. జక్కదనమున కొకవింత చక్కఁదనము, జవ్వనంబున కొకవింత జవ్వనంబు
విభ్రమంబున కొకవింత విభ్రమంబు, గలిగె నద్దివ్యకుసుమంబు గతన సతికి. 56

క. కలకంఠకంఠి యీగతిఁ, బులుగడిగినముత్యంపుఁ బోలు...గా
నెలన గ్రోలయుగఁ బలికెను, జలజాసను...మహాసంభ్రమయుక్తుఁడై. 57

— నారదుఁడు పారిజాతప్రభావంబు రుక్మిణీదేవికిఁ జెప్పుట. —

సీ. జలజాక్షి! యిది పారిజాతప్రసూనంబు, నరులకు ధరియింప నరిది సూవె
పౌలోమి పార్వతి పద్మ పద్మజురాణి, యును శిరంబునఁ దాల్తు రనుదినంబు
హరిబహిఃప్రాణంబ వగుట నేఁడిటుఁగంగ, వచ్చె నీ కిపు డిది యిచ్చెఁ గాన
వలదుఁబుం పతిగూఱు వేవురలో నెన్న, సరి లేరు సౌభాగ్యగరిమ నీకు

తే. నీవు దాల్చినకతన నీపూవు నేఁడు, భాగ్యము వహించె నుచితోపయోగవృత్తి
నిప్పుతార్థంబు నొడఁ గూర్చునిది లతాంగి, దీనిమహిమంబు చెప్పెదఁ దెలియవినుము

క. పసనుళము సెనదు వాడదు, వరువము దప్పదు పరాగభరభరితం బై
నిరతము జగదేకమనోహర మగు నీ కుసుమరాజ మంబుజవదనా! 59

మ. అళినీలాలక! నీవు నీపతి రహస్యక్రీడ వర్తించువే
ళ కాంతాయుతసంగమంబునకు నుల్లాసంబు గల్పించును
...రతిశ్రమసంజాతఘర్మాళ్ళ
గ్మలవంబు ...లఁగింపఁగా సురటియై రంజిల్లు నిచ్ఛాగతిన్.

చ. అసగత యంతిలో గపిరసాన్నముల న్నమకూర్చు నాఁకట
న్నపలికఁ జెందనీక యశుభంబు లడంచు జగత్త్రయంబునం
బసయఁగ ...సర్వగుణాభవ్యము నమ్మది గీనిఁ దాల్చియి
ప్పుడుఁగులఁ గనుంగొనుమపారమహామహిమానుభావముల్.

ఉ. కువలయపత్త్రనేత్ర తెఱిగొప్పున నీకుసుమంబు దాల్చుటన్
సవతులు వచ్చి నీచరణసాగసయుగ్మము నాశ్రయింపఁగా
ధవుఁ డలరేసి ...జవదాఁటక నీపలు కాదరింపఁగా
నవిరళభోగభాగ్యమహిమాన్వితవై విహరింతు గావుతన్.

క. నెలకొని వేసవిఁ జలువను, జలివేళల నుష్ణగుణము సముచితభంగిం
గలిగించు నిలతాంగిమా, కోలఁదులం జెప్పంగ నిచ్చకొత్తలు నుమ్మా. R.C 63

క. అలరుంబోఁడులలోపల, నలరుం బోఁడుములు నీకు నగల మగుచున్ ఫ్రెష్. సైం
దలపూ వాడక యుండును. తలపూవు ధరించి వికచతామరసాక్షీ! 64

ఉ. ఇన్నిదినంబులుం బ్రవతు లిందఱిలో నలసత్యభామ కన్
సన్నలఁ ద్రిమ్మరుకా హరివశంవదుఁడై యనవిందుఁగాని దో

కన్నియ! నీయెడం గలుగుగౌరవ మెయ్యెదఁజూచి కానకే
కన్న ననర్ఘ్యదివ్యకుసుమోత్తమ మేరికి నైన నిచ్చునే? 65

ఉ. చక్కనిదాన నంచు నెలజవ్వని నంచు జగంబులోనఁ జే
రెక్కినదాన నంచుఁ బెఱయెంతయు నాకమరక్తుఁ డంచుఁదా
నిక్కలు విఱ్ఱవీఁగుచు గణింపదు కాంతల సత్య యింతకున్
గ్రుక్కకయున్నె నీమహిమ సూచినబోటులు విన్నవించినన్.

క. ధరియించిన మొదలాకవ, త్సగమాత్రము దానికీనధమ్మిల్లములో
నిరవుకొని మగుడ నివ్వేరి, తరుణీ యలపారిజాతతరువున కరుగున్ 67

తే. అనుచు నారదుఁ డాడినయట్టి పలుకు, లచటివృత్తాంత మంతయు నరసి పోయి
వేఱు వేఱున సఖులు దేవేరులకును, విన్నవించిన వారును జిన్నవోయి. 68

ఉ. అందఱిలోనఁ బెద్దమహిమాన్విత రుక్మిణి గానఁబూవు గో
విందుఁడు దాని కిచ్చుఁ దగఁ జెప్పనిలక్షణయోర్చె సైఁచె గా
ళింది శమించె భద్రయవు లెస్సని యూరడిలెన్ సుదంతలోఁ
గుందుట మానె జాంబవతి కోపముపం చెను మిత్రవిందయున్

తే. వారిలోపల సౌందర్యవతియు మాన, వతియు మహనీయసౌభాగ్యవతియు నైన
సత్య యంతట నేమొకో శౌరి కడకుఁ, బోయి రాదయ్యెఁ జెలి ప్రొద్దు వోయెననుచు

మ. తనశృంగారవనంబులోన గిరిసాంతం బక్కఁగా దిద్ది తీ
ర్చినపూదేనియ యేటి కాలువదరిం జెంగల్వపుప్పొళ్లు నిం
చినచంద్రోపలవేదిపై సగసగోష్ఠిన్ బోటియుం దాను న
వ్వనజాతాయతనేత్ర శౌరిగుణముల్ వాక్రుచ్చి వర్ణించుచున్.

చ. అలికులరావముల్ గిసలయాకులకోకిలకాకలీ
కలకలనాదముల్ సెలఁగఁ గమ్మనితమ్మికొలంకు తెమ్మెరల్
వోలయఁగఁ దొంత్రిచంద్రమున బుద్ధికి నేమియు నింపుగామికిం
గలఁగుచు సత్యభామ చెలిఁ గన్గొని యించుక సంశయించుచున్.

చ. అకటయ దేమిరో యొఱుఁగనయ్యెదఁ దొయ్యలి దక్షిణాంస
చూ, చుకనయనప్రకంపగుణసూచన లేమియు వల్లగావు పో
లెను మదిజాలివొందీ యొకరీతిఁదలంకెదు ప్రాణనాథుఁ డో
డోకచపలాక్షిఁ గూడి నన్ను నొల్లనిచెద్దియును లేమి నే సనో.

క. అని సత్యభామ తనవిధ, మనుఁగుందొయ్యలికిఁ జెప్పునవసరమునఁ జ
య్యన వచ్చి యొక్కచెచ్చెలి, కనుఁగవ నెఱసంజ వొడమఁగా నిట్లనియెన్. 74

క. అమ్మా! యేమని చెప్పుదు, నెమ్మి న్విభుఁడు రుక్మిణీసతిమణిసౌ
ధమ్మున నుండఁగ సురముని, గ్రమ్మఱ నాకస్మికముగా నచ్చటికిన్. 75

క. చనుదెంచి యమ్మురారికి, ననఘ మ్మమరైకయోగ్య మతిసౌఖ్యకర
మ్మనితరసులభ మ్మిది యని, కొనియాడుచు నొక్కదివ్యకుసుమ మ్మొసఁగెన్. 76

క. మిన్నంది వేగ గయికొని, కన్నుల నొత్తికొని మ్రొక్కి గారవ మెసఁగన్
వెన్నుఁడు రుక్మిణి కొసఁగెను, ఆన్నెలంతయుఁ గొప్పులోన నవ్విరి దాల్చెన్. 77

తే. అంతలోనన యద్భుతం బావహిల్లఁ, గొలఁది యిడరానియొకవింతచెలువు గలిగి
రాజబింబాస్య రుక్మిణి తేజరిల్లె, సానఁ బట్టినమకరాంకుశస్త్ర మనఁగ. 78

ఉ. ఆకుసుమంబు దాల్చినమహామహిమంబునఁ దోడికామినీ
లోకము మచ్చరంబు మదిలోనఁ దొలంగి భజించుచుండ న
స్తోకనిజప్రభావములు నూపెడుగద్దియమీఁద నెక్కి ము
ల్లోకము దాన యేలంగతి లోలవిలోచన యేమి సెప్పుదున్. 79

ఉ. ఎంతపు లేఁడు నారదమునీంద్రుఁడు శౌరి వినంగ రుక్మిణీ
కాంతి వినంగ నేను వినఁగాఁ బలికెం బతిఁ గూర్చుదాన నా
యంతటివారు లేరని యహంకృతి నెప్పుడు విఱ్ఱవీఁగుచున్
వంతున వచ్చుసత్యగరువం బిఁకఁ జెల్లదటంచు మానినీ 80

క. ఆగణభోజనుమతికము, లారుక్మిణినటన లామురాంతకుచెయ్వుల్
చేరకనుఁగొనుచో నె, వ్వారికిఁ గోపంబు రాదు వారిజనేత్రా! 81

— సత్యభామ చింతనొందుట. —

చ. అన విని వ్రేటువడ్డయురగాంగనయుంబలె నేయివోయ భ
గ్గన దరికొన్న హవ్యవహుతాశనకీల యనంగ లేచి హె
చ్చినకనుదోయి కెంపు దనచెక్కులఁ గుంకుమపత్త్రభంగసం
జనితనవీనకాంతి వెదచల్లఁగ గద్గదభిన్నకంఠి యై 82

శా. ఏమేమీ కలహాశనుం డచటికై యేతెంచి యిట్లాడెనా
యామాట ల్విభుఁ డొగ్గి తా వినియెనా యాగోపికావల్లభుం
డేమీ మాఁడెను రుక్మిణీసతియు నీ వింకేటికిన్ దాఁచెదే
నీ వేమాటలు మాని నీరజముఖీ! నిక్కంబు వెల్లింపవే.

చ. అతులమహానుభావ మని యవ్విరిఁ దా నొకపెద్ద సేసి యు
చ్యుతునకు నిచ్చెఁ గం బొదవ నూడిద యిచ్చిన నిచ్చెఁ గాక తా
నతఁడు ప్రియంబు గల్గునెడ కర్పణ సేసినఁ జేసెఁ గాక యో
మతకరివేలుపుందపసి మమ్ముఁ దలంపఁగ నేల యచ్చటన్ 84

క. పలుదెఱఁగుముళ్ళమాటలు, కలహమె కల్యాణ మని జగంబుల వెంటన్
మెలఁగెడుమౌనికి సహజము, వలదని వారింపవలదె వల్లభుఁ డతనిన్. 85

క. ముని యేమి సేయు? రుక్మిణి, గొనఁ గారణ మేమి? ధూర్తగోపాలుఁడు నే
సినచేయిద మేమి చెప్పుదు?. మన మెఱియదె ప్రాణ మైనమగఁ డిట్లయినన్. 86

క. పరికింపరు శమజాడలు, తిరుణులతగులములు నమ్మఁ దగ దంద్రు మదిన్
శరదంబుదచలచిత్తులు, పురుషులె పో వారి నమ్మఁ బోలునె! చెలియా! 87

ఉ. ఇన్నిదినంబులున్ సవతు లిందఱిలోఁ గడు గారవంబునం
గన్నియ యన్న వల్లభుఁడు గన్నులఁ గప్పుకొనంగ నుండి యీ
వన్నెయు వాసియుం దఱిఁగి వారును నుం దలతెత్తిచూడఁగా
సన్నలఁ జాయలం బలుకఁ డైతునె ప్రాణము లింత యేటికో!

ఉ. నా మొగమోటకై వలసి నాటకముల్ ఘటియించి రుక్మిణీ
కామిని మీఁదటం గలుగు గౌరవముం గృపయుం బ్రియం
బుఁ దా, నేమియుఁ గాన నీక యిట నిన్నదినంబులు నన్నుఁ
దేల్చెనో, తామరసాక్షి! మెచ్చవలదా మురదానవభేది కృత్యముల్ 89

ఉ. ఓ చెలి! శౌరి కిచ్చెనఁట యొక్కలతాంతము దెచ్చి నారదుం
డా చపలాక్షి కిచ్చె నఁట యాతఁడు నవ్విరి యిట్టిమాటలా
హా! చెవుల న్వినంబడియెఁ బ్రాణము దాల్చిద నేన నింక గా
నోఁచితి నింక నెట్టివి కనంగొన నెమ్మయి నున్నదానగా 90

క. పూనుకొని మేలుగీళ్లకు, లోనయి విచారించువారి లోక మెఱుఁగనో
యానరకాసురదమనుఁడు, దా నెఱుఁగఁడొ భోజకన్య తా నెఱుఁగదొకో. 91

ఉ. ఆసరసీరుహాక్షి నిలయంబునఁ బంకజనాభుఁ డుండుటం
జేసి యొసంగెఁ బోతగవు సేకొని యొక్కలతాంత మింతలో
వాసియు వన్నెయుం దగవు వైభవముం జలమున్ వివేకముల్
బోసవతుల్ భజించుటకుఁ బో వెఱఁగయ్యెడు నేమి చెప్పుదున్

క. కలకాల మొక్కగతిఁ బూ, సలలో దారంబుమాడ్కి సతిమదిలోనన్
మెలఁగెడుపురుషులఁ గలుగుట తొలిజన్మమునోముఫలము తోయజనేత్రా!

సీ. కలలోనసైన నవ్వుల కైన నామాట, జవ దాట వెఱచునో చంద్రవదన!
యేపదార్థంబు నాయెదుటఁ బెట్టకమున్న, యెవ్వారి కొసఁగఁడో యిగురుఁబోఁడి!
చెలులు నాతో నేమి చెప్పుదురో యని, లంచంబు లిచ్చునో చంచలాక్షి!
తోడిచేడియలు నాతోడివంతులకు రా, సయిరింపఁజాలఁడో సన్నుతాంగి!

తే. యరమరలు లేనికూరిమి నవఁగి పెనఁగి, కొదలు దీఱ నిక్కోర్కుల గూడి మాడి
కపట మెఱుగనిమమతలఁ గలసి మెలసి, యున్నవిభు డిట్లు సేయునే యోలతాంగి!

సీ. కృతకాద్రికందరా కేళీనిగూహన, వేళా పరస్పరాన్వేషణములు
పోషితమాధవీపున్నాగపరిణయో, త్సవకల్పితానేకసంభ్రమములు
చాతురీనిర్జితద్యూతపణాదాన, కలితచేలాంచలాకర్షణములు
సాయంసమారంభచక్రవాకద్వంద్వ, విరహావలోకన విభ్రమములు

తే. సాంద్రతరచంద్రికాకేళిచంక్రమములు, విధుశిలామయ వేదికావిశ్రమములు
ఫలకచిత్రితనిజరూపభావనములు, మఱచెనో కాక రుక్మిణిమాయఁ దగిలి.

క. పతి ప్రాణసదృశబంధువు, పతి దైవం బేడుగడగు బతి సతులకు న
ప్పతియ కడు వేఱ దప్పిన. గతి కుల కాంతలకు వేఱు గలదే చెప్పుమా. 96

క. ధన మిచ్చి పుచ్చుకొన్నను మనమున నోర్వంగ వచ్చు మగ డింతులకున్
జన విచ్చి పుచ్చుకొన్నను, మనవచ్చునె యింక నేటిమాటలు చెలియా! 97

క. అని పగల మిగుల బొగులుచు, జనితామర్షమునఁ గోపసదనంబునకున్
జనియెను లతాంగి హరిచం, దనకోటరమునకు నాగతరుణియుఁబోలెన్. 98

ఉ. మాసినచీర గట్టికొని మానముతోడ నిరస్తభూషయై
వాసెనకట్టు గట్టి నిడువాలికగస్తురిపట్టు వెట్టి లోఁ
గాసిలి చీకటింటికడకంకటిపై జలదాంత చంద్రరే
ఖాసదృశాంగి యై పొరలె గాఢమనోజవిషాద వేదనన్. 99

ఉ. బిసరుహపత్త్రలోచనకుఁ బెల్లగుమోహము సంఘటిల్లె వె
క్కసముగ నెవ్వగల్ వొడమెఁ గంపము పుట్టెఁ జెమర్చె మేనుమా
టసవము విన్నఁబా టొదవె నాటె గడుం బరితాపవేదనల్
మసలక పుట్టెఁ బాటిగతి మచ్చర మన్వన మగ్గలింపగన్. 100

చ. వెతవెత గన్నుమూయుఁ గనువిచ్చు నగుం దలయూచుఁ
బాన్పుపైఁ, బడు సుసురంచు లేచు దడఁబాటును దత్త
రముం జలంబు లో నడరఁగ గోపవేగమున నగ్గలమైన
మనోజబాధలం బడి మదహస్తిహస్తగతపద్మినియుం బలె
సొంపు సెడం బడన్. 101

క. ఈపగిది సాత్రాజితి, కోపాగారమున నగల నుంచుచు ఘనసం
తాపంబు పేర్మి నితర, వ్యాపారము మాని యుండె హరియు నచటన్. 102

— సత్యభామకడకు శ్రీకృష్ణుఁడు వచ్చుట. —

మ. ముని నా కిచ్చినపూవు చందమును నేమున్నాఁడ యీ భోజనం
దనకర్పించినజాడయుం దెలియఁ జెంతం బొంచి వీక్షించి పో
యినసాత్రాజితిబోఁటి నావలనఁ దా నేమేమి కల్పించెనో
యని ప్రద్యుమ్నుని మానిదం డగడి చింతాయత్తచిత్తంబునన్. 103

చ. అరదము నెక్కి కేతనపటాంచలచంచలమైన తాల్మితో
దురగజవంబు మున్నడవఁ ద్రోచి కడంగదు తత్తరంబుతో
దిరిగెడుబండి కండ్లపగిదిన్ భ్రమియించుమనంబుతోడ నా
హరి సనుదెంచె సత్యసముదంచిత కాంచనసౌధవీథికిన్. 104

తే. వచ్చి యరదంబు డిగ్గి తద్ద్వారసీమ, దారుకుని నుండ నియమించి తాన యొకఁడు
కమలనాభుండు కక్ష్యాంతరములు గడచి, యాలబలము లేని నగరెల్ల వరసి చూచి.

సీ. కనకపంజరశారికలకు జక్కెర వెట్టి, చదివింప రేలొకో సకియ లిపుడు
కరతాళగతుల మందిరమయూరంబులఁ నాడింప రేలొకో యతివ లిపుడు
క్రొవ్వాడిగోళ్ల దంత్రులు మీటి వీణియ, లాలకింప రేలొకో భామ లిపుడు
కలికిరాయంచబోదల నెల్ల నెలయించి, నడిపింప రేలొకో పడతు లిపుడు

తే. ఇన్నిదినములవలె నుండ దేమి నేఁడు, చిన్నవోయిన దీమేడ చెన్ను దఱిగి
పద్మముఖితోడ నెవ్వరే పారిజాత, వృత్తవృత్తాంత మెఱిఁగింప బోలుఁ గాక

క. అని యనుమానించుచు నొ, య్యనఁ గోపగృహంబు సేర నా సాత్రాజి
త్తనయ ముసుంగిడి యుండఁగ, నను వెఱయఁ జొచ్చి మాయ యచ్చుపడంగన్.

ఉ. కొందఱు మంతనంబులను గొందఱు జంకెనవాఁడి జూపులం
గొందఱఁ జేతిసన్నలఁ దగుల్పడ జేయుచు నేఱగోయి ను

ధ్యందినభానుమండలకరావళి హావళి వాడి యున్నతీ
గందలఁపించునమ్మృగువఁగన్గొనియెంతయు విస్మితాత్మయై. 108

ఉ. ఈలలితాంగిచందమొకయించుక చూచెదనంచు ధూర్తగో
పాలుఁడు తాలవృంత మొకభామిని సత్యపిఱుందనుండి మం
దాలసలీలమై విసర నాదట నైకొని వీచె తద్వపుః
కీలితపంచసాయకశిఖిం దరిఁగొల్పుచు నున్నకైవడిన్. 109

ఉ. అంతటఁ బారిజాతకుసుమాగతనూతనదివ్యవాసన
ల్వింతలు సేయఁ దావియది విస్మయమంచు మనుంగు ద్రోచియు
క్కాంత గృహంబు నల్గడలు నారసి సంభృతతాలవృంతునిం
గాంతునిఁ జూచి బాష్పకణికాతరళీకృతలోచనాంత యై.

క. తల వాంచి మగుడ మునుఁగిఁడె, గొలుకుల డిగజాఱి జాలుకొను బాష్పంబుల్
పలుచని చెక్కుల లవలీ, దళపతితమరందబిందుతతిఁ బురుడింపన్. 111

ఉ. ఓర్పొకయింత లేనివిక చోత్పలలోచన చిత్తవీథిఁ జ
ల్లార్పఁగ నీలనీరదశుభాంగుఁడు వే సనుదెంచె నంచు గం
దర్పహుతాశను న్వెలికి దార్పసఖుండును బోలె వేడిని
ట్టూర్పు దళంబుగా నిగిడె నున్నమితావరణాంశుకాంతమై. 112

చ. వనితకుచద్వయంబుపయి వ్రాసినకుంకుమపత్త్రభంగము
ల్ఘనతనితాంతఘర్మకణజాలముచేతఁ గరంగి మెల్లమె
ల్లన వెలిపట్టుపయ్యెదకెలంకుల జాఱుట యొప్పె మానసం
బున నెలకొన్న క్రోధరసము న్వెడ బెట్టుచు నున్న కైవడిన్. 113

క. మానవతి యిట్లు మానని, మానక్రోధములచే గుమారిలి చింతా
దీనగతి నుండె మదిలో, మానిని ప్రేమమున నంబుజోదరు డనియెన్. 114

— శ్రీకృష్ణుఁడు సత్యభామ ననునయించుట. —

ఉ. ఇందునిభాస్య! మైతోఁదవు చేల ధరింపవు నున్నఁ గావులీ
నెందును మాన లేవు తల వేటికఁ గట్టితి వీటికారుచు
ల్కొందలిరాకు మోవిఁ దులకింపఁగ జేయక యున్కి యేమి
నీచందము వింత యయ్యెడు నిజంబుగ నాకెఱుఁగంగఁ జెప్పుమా. 115

చ. మన మరయందలంచి యొకమార్గము వన్నితొ సవ్వటాలకో
నను వెలివించెదో యకట నాయెడ నిక్కము తప్పు గల్గెనో

5

వనజదళాయతాక్షి ! పగవాడనె నన్నిటులేల చూడ వా
క్కనిమిష మైన నీవు దయ గన్గొనకుండిన నిల్వనేర్తునే

చ. పలుకుల దేనె లుట్టిపడ బల్కవు నే డిదియేమి వాలుఁగ
న్నుల నునుసిగ్గుదేఱఁగ గనుంగొనవేల ముదంపుఁ బల్కులం బు
న్నుల నెదురొత్తి మక్కువ ననుం బిగికౌఁగిట జేర్పవేటికిఁ
చిలుకలకొల్కి ! యెవ్వ రెడ వేసిరి నీ కిటు లేల చింతిలన్.

చ. మనముల మాటలం గ్రియల మన్నన లేకొకనాఁడు సవతికా
మినులకు గారవంబు మెఱమెచ్చులకై పచరింతు గాని పా
యనియనురక్తి నీయెడల యగ్గలమై కనుపట్టు నాథ నీ
పనిచినపంపు సేయుటయ ప్రాభవ మాటది నీ వెఱుంగవే. 118

మ. పడఁతీ ! నీమధురాధరామృతము నీబాహోపగూహంబునుం
బడయన్ ధన్యుఁడఁ గాకయుండిన వసన్వ్యాకించి యొక్కింతసే
నిడువాలుంగడకంటఁ జూడుమనుచున్నిల్పోపమిం బై వెఱం
గొడయం జేవిరిదమ్మి ప్రేయుటయునై యుంకించి జంకించినన్.

ఉ. పాటలగంధి చిత్తమున బాటిలు కోపభరంబు దీర్ప వి
ప్పాటను బాటు గామి మృదుపల్లవకోమలతత్పదద్వయీ
పాటలకాంతిమౌళిమణిపంక్తికి వన్నియ వెట్టి నాజగ
న్నాటకసూత్రధారి యదునందను డర్మిలి మ్రొక్కె మ్రొక్కినన్. 120

మ. జలజాతాసనవాసవాదిసురపూజాభాజనం బై తన
ర్చులతాంతాయుధుకన్నతండ్రి శిరమచ్చో వామపాదంబునం
దొలఁగం ద్రోచె లతాంగి యట్లయగునాథుల్నేరముల్సేయ చే
రలుకం జెందినయట్టికాంత లుచితవ్యాపారము ల్నేర్తురే. 121

క. కోపనపదహతిఁ గుమారా, గోపాలుఁడు గాంచి మెయి గగుర్పొడువఁగ ను
ద్దీపితమన్మథరాజ్య, ప్రాపితుఁడై పలికెఁ గూర్మి బయలుపడంగన్. 122

చ. తను భవదీయదాసుని మనంబున నెయ్యపుఁగిన్క బూనితా
చినయది నాథ సన్నునయ చెల్వగునీపదపల్లవంబు ము
త్తనుపుల కాగ్రకంటకవితానము దాఁకిన నొచ్చునంచు నే
వనిరెదు నల్క మానవుగదా యిఁక నైన సరాళకుంతలా ! 123

— సత్యభామ శ్రీకృష్ణుని దూఱుట. —

చ. అన విని మానినీతిలక మప్పుడు మే యుఱ దోఁచ నిక్కి వి
డినకచపంక్తిఁ బల్మఱు ముడిచి స్వేద దోఁపఁగ నెమొంగు గ్ర

కన్ఁజనుదోయిఁ జేర్చుచు మొగంబున లేఁజెమరంకురింపఁ జం
కెన నెఱిచూపుచూచి పలికెం జలితాధరపల్లవాగ్రయై. 124

ఉ. ఈ నయగారపుం బ్రియము లీపస లీ మొగమిచ్చమాట లే
లా నిను నమ్మియుండినఫలం బిదె తోడన కగ్గె నాకు నీ
యాన సుమీ ననుం జెనకి యాఁబడి పెట్టిన నవ్వువారలం
గాన నెఱుంగు నే పనుల కాపరి భావజమర్మకర్మముల్. 125

ఉ. ఇంకిటు నిన్ను నమ్మ నను నేమిటికిం గెరలించె దందయుం
బొంకము గానియీవలనిబొంకులు మాచవి గావు రుక్మిణీ
పంకజపత్రనేత్రకును బ్రాణపదంబులు గాని వల్లనీ
కింకర! చాలుఁ జాలు నడిఁకింపకు నింపకు లేనికూరుముల్. 126

ఉ. గట్టివచేతలుం బవలుఁ గల్లదనంబులు నీవు పుట్టఁగాఁ
బుట్టిన వెందు లేనిపలునోకలవాయలు నీకు వెన్నతోఁ
బెట్టిన వౌ టెఱింగియును బేలతనంబున నిన్ను నమ్మి నా
గుట్టును రాజము న్మగులఁ గోల్పడిపోయితి నేమి సేయుదున్. 127

చ. మునిపతి వచ్చి పూవొసఁగి మోదముతోడ భవత్ప్రియాంగన
న్వినుతి యొనర్పఁగా వినిన నీనుల మాచవి గానిమాటల
న్వినవలెనం గదా యిపుడు నీ విట వచ్చుట పారిజాతవా
సనఁ బ్రకటించి నాకు వెకసక్కెము సేయనకాదె చెప్పుమా. 128

క. మానంబె తోడవు సతులకు, మానమె ప్రాణాధికంబు మాన మఖిలస
మ్మానములకు మూలంబగు, మానరహిత మయినబ్రదుకు మానిని కేలా. 129

తే. తనదు కోడండ్రలోనఁ బెద్దయుఁగ నన్ను, దేవకీదేవి మన్నించు నీవు నాకుఁ
జనవు లిచ్చుటఁ జేసి యసాధ్వి సేవ, సేయఁ బోవంగ నాకింక సిగ్గు గాదె. 130

సీ. ఈ విద యొవ్వఁతె నోఁచి యున్నదో యీశమం, తకరత్న మిఁక నేదల ధరింప
నీగ్రకంక శైలచారుకూటవిటంక, కేలికిం కెవ్వతె పాలుపడునొ
యెవ్వతె కబ్బునో యీవసంతారామ, కర్పూరకదళికాగారవసతి
కేల నీమణిసౌధజాలకంబుల నిన్నుఁ, గూడి యెవ్వతె వార్ధిఁ జూడఁ గలదొ

తే. యకట నేఁ బెంపఁ బెంఁగిన శుకమయూర, శారికాబృంద మెవ్వతె జేరనొక్కొ
నన్ను నాతోడి సవతులు నగక యున్న, సంత మలరంగ నిన్ను మెప్పింతు గాన.

క. నను నెవ్వతెఁ గాఁ జూచితి, వనియంతర్వ్యాప్త యగుచు నవనతముఖియై
ఘనతరగద్గదికాని, స్వనమున మఱి మాటలాడ శక్యము గామిన్. 132

ఉ. ఈసునఁ బుట్టి డెందమున హెచ్చినశోకదవానలంబుచే
గాసిలి యేడ్చెఁ బ్రాణవిభుకట్టెదుట న్లలితాంగి పంకజ
శ్రీసఖమైనమోముపయిఁ జేలచెఱంగిడి బాలపల్లవ
గ్రాసకషాయకంఠకలకంఠవధూకలకాకలీధ్వనిన్. 133

ఉ. ఆరమణీలలామ మది నంటినకోపభరంబు నిల్పఁగా
నేరక యెవ్వగం బొగుల నీరజనాభుఁడు నిండుఁగౌఁగిటం
జేరిచి బుజ్జగించి నునుఁ జెక్కులఁ జాలుకొనంగ జాఱుక
న్నీరుకరంబునందుడిచి నెయ్యముఁ దియ్యము దోపనిట్లనున్. 134

ఉ. ఓలలితేంద్రనీలశకలోపమకైశిక యింత వంత నీ
కేల లతాంతమాత్రమునకేఁ గలఁగ న్వినుమీవు దేవతా
కేళివనంబు సొచ్చి యనికిం బలసూదను నొత్తి వచ్చినన్
దీలు పడంగ ద్రోలి యిటఁ దెచ్చెద నిచ్చెద పారిజాతమున్. 135

తే. వామలోచన ! నీకేళివనములోనఁ, బలుచ వెదవల్లుచెంగల్వకొలనికెలన
సరసకర్పూరకదళికాతరులనడుమఁ, బెరటిచెట్టుగ నాటింతుఁ జెంపు గనుము.

క. అని పలుకునంబుదశ్యా, మునిగర్జితమధురవాక్యముల సత్యామా
నిని నీపలతికవోలెం, గనుపట్టె సఖీమయూరికలు చెలరేఁగన్. 137

మ. దయమానాక్షివిలోక ! లోకహితకృత్ప్రాగల్భ ! రంభానుచ
ద్వయదుర్గాధిపతిద్విషత్ప్రతతిగాథావ్యక్తదోస్సార ! సాంద్రయ
శస్సాంద్రదిశాంత ! శాంతహృదయారబ్ధాన్వయాచార ! నా
రయుతోపాయవిచారచారణగణప్రస్తూయమానోదయా !

క. ప్రతివర్షవసంతోత్సవ, కుతుకాగతసుకవినికరగుంఫితకావ్య
స్తుతిరోమాంచవిశంకిత, చతురాంతఃపురవధూప్రసాదవరసికా ! 139

నర్కుటము.—

ప్రస్తుతివిలోచనాకుసుమబాణ ! దిశాలలనా, ఘుసృణపటీరలేపకృతిలోచిత శౌర్యకృతీ
విస్ఫురకీర్తిజాల ! గణవిక్షతవైరినృప, వ్యాప్తగతిపంక్తిలాసిముఖ ! తుళువవంశమణీ !

గద్యము ఇది శ్రీమదుమామహేశ్వరవరప్రసాదలబ్ధసారసారస్వతాభినంది నందిసింగయామాత్యపుత్ర కౌశికగోత్రపవిత్రసుజనవిధేయ తిమ్మననామధేయప్రణీతం బైనపారిజాతాపహరణం బనుమహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

ద్వితీయాశ్వాసము



శ్రీసదనలోచనాబ్జద, యాసారమరందపోషితార్థిభ్రమర
గ్లాసగుణ! మలయకూట, ప్రాసాదనివేశ! కృష్ణరాయమహీశా. 1

తే. అవధరింపుము జనమేజయక్షితీశ, వరున కిట్లను నమ్మౌని వల్లభుండు
పారిజాతంబు దేవి కిట్లొసఁగిన వెనుక, చంద్రసాలకు నేతెంచి చక్రధరుఁడు. 2

మ. సరసాలాపముల న్వినోదకథల న్సత్రాజితీదేవిఁ బ్రే
మరసాంభోనిధి నోలలార్చి కడు సమ్మానంబు గావించి ని
ర్భరగాఢోపగూహనవృత్తి నుండ ఘటికాపర్యాప్తిఘంటారవాం
తరనిర్ణీతములై వినంగఁబడియె న్మధ్యాహ్నశంఖధ్వనుల్. 3

తే. సమయకృత్యంబు లప్పుడు సలుపఁ దలఁచు, నలిననాభునిచిత్తంబు దెలిసి సత్య
భామకనుసన్న నుడిగంపు బద్మముఖులు, నిలిచిరంతంత, వినయంబు దొలఁక నెదుట.

క. తలిరాకుఁబోఁడి యొక్కతి, జలకమునకు వేళయనుచు శౌరికి వీణా
కలకలముల గలకల నగు, పలుకుల మెల పొలయ విన్నపము గావించెన్. 5

ఉ. ఇంచినవేడ్క నాత్మహృదయేశ్వరుఁ గన్గొని శౌరి మందహా
సాంచితనేత్రుఁడై జలక మాడఁగ లెమ్మని పైఁడి చేలకొం
గించుక జాఱ నొక్కశరకేక్షణహస్తముఁ గేల నూఁదుచుం
గంచుకిసంచయంబు సముఖా యన గద్దియ డిగ్గె డిగ్గినన్. 6

క. ప్రామినుకులపూఁబోఁడుల, సీమంతపు జెందిరంబుచే బలె నరుణ
శ్రీమించు నతనిపదముల, భామామణి యోర్తు పయిడిపావలు దొడిగెన్. 7

తే. కేళిగతి మీఱ మజ్జనశాల కరిగి. శాతమన్యవమణిమయాసనమునందుఁ
గౌస్తుభాదవిభూషణోత్కరము లెల్ల, నొయ్యనొయ్యన సడలించి యున్నయంత.

— శ్రీకృష్ణుని మాధ్యాహ్నికస్నానము. —

ఉ. కంపనలీల మైనసడుఁగా నసియాడఁ గుచద్వయంబు న
ర్తింప లలాటరేఖ చెమరింపగ హారలతాగుళుచ్ఛముల్
దుంపెనలాడఁ గంకణమృదుధ్వని తాళగతిం జెలంగఁగా
సంపెఁగనూనెయంటె నొకచంద్రనిభానన కంపుమీఱఁగన్. 9

ఉ. తామరడోయలోఁ దగిలి దాఁటెడు తేఁటులఁ గోరి బెన్నగుల్
వేమఱు చేతులం బిడిచి విప్పి విదిర్చి నఖాంకురంబులం
గోమలలీల దువ్వి తెలిగొజ్జఁగనీరఁ దడంచి జల్లి జల్లఁ గం
ధామలకంబు వెట్టె నొకయంగన కాళియనాగభేదికిన్. 10

మ. చెలువల్గొందఱు హేమకుంభములతోఁ జేసే నొసంగన్ వెని
ర్మలనీరమ్ములరుచుల్ పోలియఁ దోఁగం జైనచస్త్రోయిసం
దోలయ న్వైజలిజాతనిక్కియరమే నొయ్యారి పైపైఁ గా
జలకంబార్చెలతాంగి యోర్తుయదువంశస్వామికిన్ స్వేదుకన్.

సీ. చంద్రికపూవన్నె జిలుఁగుదువ్వలువను, దడి యొత్తె నొక్కకాంతాలలామ
కౌనగోళ్ళ నెఱులు సిక్కులు వాపి మెలపునఁ, దగ సాంబ్రాణి నొక్క పొగలు వెట్టె
చెన్నలసిగ్గులు వెదచల్లెడుమదుంగు, లందిచ్చె నొక్కపూర్ణేందువదన
నవరత్నమయభూషణవ్రజంబులు మేనఁ, గీలించె నొకరాజకీరవాణి

తే. విరులసరు లిచ్చె నొకతె యరవిందగంధ, యలఁదెఁ జందనము కదంబ మొకతె
సుదతి యొక్కతె కప్పురంపుసురటి విసరె, నిలువుటద్దంబు నొకయింతి నిలిపె నెదుట.

క. కలికినిడువాలుఁగన్నుల, కులుకులు మణిపీఠమునఁ దనరఁ బడ లక్ష్మీ
నిలయమున కిచ్చిరి కొందఱు, చెలులు తిలకము మౌక్తికమణిచిత్రిత గాజనముల్. 13

మ. జలకం బాడి మడుంగు గట్టి మణిభూషావ్యసనాంగియై
కలపం బెంతయు వింతగా నలఁది చెంగల్వ శ్వేతప్పుంచ పే
వలిఁ గీల్కొల్పి పసిండిసుందరి నళిప్రాయంచ లంటంత రాఁ
జెలు లందానుసుసత్యభామనుదెంచె న్నాగనాథుండు పొంగఁగన్.

సీ. మాత్సర్యఘనమేఘమాలి కాపగమంబు, కాశిరహితమహామహరిశి యనంగ
విరహానిశీథినీవిగమసంప్రాప్తితో, న్మీలనాహోదపద్మిని యనంగఁ
గ్రోధదంతావళత్రోటభవిభ్రమపున, స్సంజాతనైర్మల్యసరసి యనఁగ
సంతాపనైదాఘసమయనిర్గతకోర, కితనవమాలతీలతిక యనఁగఁ

తే. గాంతఁ జెన్నారవికసితస్వాంతయగుచుఁ, గలఁకదొలంగఁగ్రోధ మెడలి వెలసెఁగఁ
జేర వచ్చినప్రియభామ గారవించి, యున్నయత్తఱి మునిరాజు నిజ్జెడలి. 15

క. చనుదెంచెఁ గలహభోజన, మునిరుక్మిణి పిదుకొల్ప మున్ను ముదంబుం
బున మజ్జనాదిమాధవుఁడుం, దినకృత్యములాచరించి నిష్ఠాపరుఁడై. 16

వ. అతనికి సత్యభామయు మురాసురవైరియు నాతిథేయస
త్కృతులొనరించి యుండఁగ సతీమణు లిద్దఱు పల్లెరంబు వె
ట్టితి మని విన్నవించినఁ దటిల్లతయు జ్జలదంబు యామినీ
పతి వెనుకొన్నకైవడిఁ దపస్వియుఁ దాముసుభుక్తిశాలకున్.

మ. చని గారుత్మతరత్నపాత్రికలఁ గంసద్వేషి సాంబాదినం
దనులు న్సాత్యకిముఖ్యసోదరులు నానాబంధుసంతానముం
దనప్రేమాల న్వసియింపఁ బూనిపతిచెంతం దాను నర్హాసనం
బున నుండె న్భుజియింప వీవనల నంభోజేక్షణ ల్వీవఁగన్.

సీ. శాకపాకంబులచవులు వర్ణించు, గతిఁ గంకణంబులు గల్లుమనఁగ
నతివేగ నిడుఁడు మీ రనుమాడ్కి మేఖలా, కీలితరత్నకింకిణులు మొరయఁ
గలమాన్నరుచితోడఁ గలహించుజాడ దు, వ్వలువపింజలు ఫెళ ఫెళ యనంగ
నారగింపుఁడు మీర లనిప్రియం బాడెడు, పోలుపున మెట్టియ ల్గులుకరింప
తే. సలరుఁజోడులు వడ్డింప నచటఁ గలహ, భోజియును దాను బహుభక్ష్యభోజ్యలేహ్య
చోష్యపానీయముల మధుసూదనుండు, సారెఁ గొనియాడుచును వేడ్క నారగించె.

తే. వామనేత్రాంకరాంచలావర్జ్యమాన, కనకభృంగారకర్పూరికాముఖాగ్ర
గళితగంధోదకంబులఁ గంపసైసి, చేతులను వార్చె బాంధవశ్రేణితోడ. 20

క. అప్పుడు తాంబూలంబులు, గప్పురమును జాలవల్లికలఁ బడఁతులచే
నిప్పించె బంధుకోటికి, నప్పద్మకళాయతాక్షుఁ డంతట సతియున్. 21

తే. అంగలిపురి నున్న మునిరాజకృత్యములు దీర్చి, చంద్రశాలాస్థితుం డైనశౌరికడకు
సంతసంబున వచ్చి యాసంయమీంద్రుఁ, డడుగులకు నెఱఁగుడు నతఁ డాదరమున. 22

క. ఇట్లనియె 23

మ. సతి నీవై దివసంబునఁ గా జనము సంభావింపఁగా బంధుసం
తతి విన్నంగా నయ్యెడఁ గా సవతికాంతల్చూచి లజ్జింపఁగా
నతులప్రాభవసైభవోన్నతులప్రోన్నై యిట్లు వర్తించునీ
కిల స్త్రీజనబుద్ధిపావనలు నే నే మెచ్చెద న్మానినీ! 24

మ. అకృతైకాఱిబి నిన్నుఁ బాసి చనరో ప్రాణంబు ప్రాణంబుగా
నినుమన్నింపఁడొ నీమనోరథముల న్నైయ్యంబుతోఁ జేయఁడో
ధనువు ల్నెనరె నిన్నుఁ గనరో నీభాగ్యమింతింతయే
నిను బోలంగల దెవ్వఁ గల్గు నిం టేయింటు సాత్రాజితీ.

క. అటులైనను గాని మహా, కుటిలాలక! నీవు మఱచు గోరిన గోర్కుల్
ఘటియించుచుఁ గాక తా నెం, తటి కార్యంబైన డించి నావీనలన్. 26

క. అని పలికి శౌరిఁ గనుఁగొని, దనుజాంతక! పోయివచ్చెదను మఱి వనమాలీ
విను నావుడు గోపవధూ, జనవంచకుఁ డనియెఁ గార్యసంఘటనేర్పన్. 27

చ. అదితి మెఱుంగు కుండలము లానరకుండు హరించె వాని నేఁ
గదనములోనఁ ద్రుంచియవి గైకొని దాఁచితి నాఁటనుండియుం
బదిలము గాఁగ నన్నడుగఁ బంపిన కారణ మేమి లోఁతి నే
యిదె చనుదెంచి యిత్తునను మీ శతమన్యునితోడ సంయమీ!

చ. అని వినయంబుతోడఁ గలహాశనసంయమి వీడుకొల్పి యం
గనయును దాను నచ్చట జగత్పతి జూదపువేడ్క నున్నచో
దినకరమండలం బపరదిగ్గిరికూటముఁ జేరె యాదవీ
జనమది రారసాయణవిశాలదృగంచలవంచకచ్ఛవిన్. 29

— సాయంకాలవర్ణనము. —

ఉ. ఆయతతేజముల్ దఱిగి యంబుజబాంధవుఁ డస్తశైలముం
బోయినఁ జూచి లేచిన తమోనిభ దంప దినాంత రాగముఁ డీ
చాయఁ దదీయపత్నిఁ బిలుచం బడనీడిదికొంచు బోయెడుం
గో యనుమాడ్కి నంతటఁ గెంతగవంబు పెలంగె నెల్లెడన్. 30

చ. ఇనుడెసఁ జూడ నోడి తల లెత్తక నీటఁ దపంబొనర్చుచుం
గనిపగ జక్కవల్ మొగ మొగంబులు చూచుచు గుందిమూల్గఁ జెం
దినదెసఁ జూడలేక జలదేవత వో! యని కన్నుమోడ్చె నా
వనరుహముల్ మొదింగె సహవాసులదుఃఖము సెయ్యగోర్తురే. 31

చ. తనువున నంధకారపుముడం బల మిన్న సుభద్రదంతికి
న్నొమసనీఁ జిందరేఁగి తపనుం దనుమావుతుఁ గ్రుంకఁ బెట్టగా
య సురలవైచిన న్నిగిలి యచ్చట నెత్తుర గ్రక్కెనో యనం
గనఁగవ గోరగింపఁ బొడకట్టె సముజ్జ్వలసాంధ్యరాగముల్. 32

మ. ఒకభృంగంబు పరారిసీమదనతంత్రోన్మాది ప్రాణేశ్వరిన్
మకరందాసవమత్తనబ్జగృహసీమం బెట్టి తా బోయి సం
జకడ న్వచ్చి తదానమున్ముకుళ మేజాడం దొర క్రాక యో
మికుఁడో నాఁదిరిగెం గొలంకురమణు న్మెత్రింతమో వంతలోన్. 33

— అంధకారవర్ణనము. —

సీ. ఘనసారరాశి మాపనమూని గ్రోలంగ, నడుగున గనుపట్టునప లనంగఁ
గ్రుంకిన మిట్టపడఁ గాల్చ్ఛినసంధ్యావహ్ని, బొడమినదట్టంపుఁబొగ యనంగ
దినమణి పడిపోవ ఘనశీతిలంబున, వెనుకంగ వచ్చినసంగి యనఁగ
నలనుకు లనిగొడి నలరాజు గెలుపు ప్రాల్, వెలియ బూసినమషీ లేప మనఁగ
తే. స్పష్టనాగవిలాసినీవిసరమునకు, నపలితాంకగణౌషధం బనఁగ జార
నలినముఖులకు దృశ్యాంజనం బనంగ, నంధకారంబు జగ మెల్ల నాక్రమించె.

సీ. చిలుక తేజును నల్ల చెఱకువిల్లును గల్గ, విరితూపు నిత్తును మరుడ! నీకు
వనమాలికయు నుత్తు వంశనాళము నిత్తు, ఘను సమర్పింతును శౌరి! నీకు
గస్వగస్వజమును గస్తూరియును గాటు, కనుయు నివేదింతును శూలి! నీకు
కేడుబండ్లు వినీలనామగులు దూ, ర్వాలు నోసంగుదు మిభవక్త్ర! నీకు
తే. నిట్టిగోప కాంతికి నిగులందొరకుఁ జంద్ర సూర్యాదిదుర్గ్రహశాంతి పొదలి
నిగ్గుతి నహింప జేయుంగ నేస్తురేని, యనుచుఁ బ్రార్థించి రభిసారికాబ్జముఖులు.

చ. ముసిసినపిపి కానికరము ల్ప్రహకార్యగతాభిసారికా
వనితలయొప్పు గాడ్పుల వెపంబున గంపమునొంద నోడపం
దని తిమిరంబు తా నభ మహాస్తము లిచ్చెననంగ నానిపై
గనుఁగొనఁ బొల్చె సంభరితకజ్జలముల్ ఘనమాలికల్. 36

— నక్షత్రవర్ణనము. —

సీ. కార్గ్యాన్ని కటికిచీకటి మొగుల్మొత్తంబు, గురిసినవడగండ్లగుంపు లనఁగ
గవజక్కవలు వాయఁ గగనాళములఁజిందు, గుంపు మానుపటికంపుటుండ లనఁగ
నెల్లెడ మిన్నేటియిసుమున నచ్చుగ, గొను లిడ్డ వెన్నెలకుప్ప లనగ
దలిపి వెన్నెల వెండితీగలు నిగిడించు, చదలుకమ్మచ్చుబెజ్జము లనఁగ
తే. జగము గెల్వంగ దండెత్తుమగనిమీఁద, లీల రతి చల్లువివచ్రబా లనంగ
వేడిపఁ గెందఁ గ్రాగినవిన్ను మేన, నిక్కు చెమటబొట్లు నాఁజుక్కలమరె

— చంద్రోదయాదివర్ణనము. —

ఉ. యామవతీకళత్రుఁ డుదయాచలసంబున కంటెఁ బాండిమ
శ్రీ మురవోఁచె దూర్పు దెసనిద్ధమృగాక్షుడు పారిజాతముఁ
భామినికై హరించునని పాయనివెవ్వగ నింద్రరాజ్యలు
క్ష్మీముఖముంరదలంబున వసించిన వెల్లఁదనంబుకై వడిన్. 38

సీ. కరలి చీకటిమ్రాను గడపంగ నిక్కిన, సమయాగజంబు దంతము లనంగ
జదలు గేదఁగితూర్పుతుదకొమ్మ విరవిరి, రైయాకాశపింఛప్రారేకు లనఁగ
బోడుపుగుబ్బలి నేలపురిటింటియిండుపునఁ, జఱచినగంధంపుఁబొట్టు లనఁగ
మరునిముందఱ బరాబరి సేయుకంచుకి, కేలనుచేతుల పెండిగుదె లనంగఁ

తే. గిరివములకు వెన్నెలసిరుకురువ, బూనిచేర్చినపటికంపుఁబ్రోవు లనఁగ
గ్రమముతో శీతకరమయూఖములు గగన, భాగమున గొన్ని యల్లన బ్రకాశించె.

తే. అమరు లమృతాంబునిధిలోని యమృతరసము, పంచిచేసులఁ బటికంపుఁ బాత్ర కట్టి
చేతికోసరియొదరొ నాఁగ శీతగోచి, మెఱుగు కాయితో నల్లన విస్తరించె.

క. అమరులకోసఁ బుట్టిక సహస్రమయూఖునిజోడుకోడె సం
తమసము వేరువిత్తు కుముదంబులచక్కిలిగింత పుంశ్చలీ
సమితికి జుక్కవాలు నవసారసలక్ష్మికిఁ దోలుంగుబావ కో
కములకుఁగుండెతల్లడము కైరవమిత్రుఁ డుదోచె ముంగ్ప్రవన్. 41

ఉ. పొందుగఁబశ్చిమాద్రితటభూస్థలి నంశుమదంశుశుత్సలా
కంపము వాసరాంతహాలికప్రవరుం డిడ సాంధ్యరాగభూ
త్కండళముల్దమోదళయుతంబులు పైఁ గొలసండ్రవాలెఁ బూ
ర్ణేందుని సేరఁ బ్రాచి నది పోతువు వెన్నెలకల్మికల్మికిన్. 42

చ. సమయవిలాసి శోణమణిసంగతమౌక్తికచారుహారముం
గ్రమమునఁగ్రుచ్చుచో నరుణరత్నము దామును సాంధ్యరాగలక్ష్మి నూ
త్రమునఁబొసంగ గ్రుచ్చియొద తప్పనఁద్రోచి పిఱుందఁ జేర్చు మౌ
క్తికముక్రియం దోఁచెనయ్య మృతదీధితిలాంఛనరంధ్రసంగతిన్. 43

ఉ. దినపరిణామలక్ష్మికిఁ బ్రతీచి తగం గయిసేయు వేడుకన్
న్నవరుమామిత్రబింబ మనుదర్పణలక్ష్మి సటికం బయో
ధీసదుమం ద్రోఁచి సాంధ్యనదీమిషంబు పూరించి పాఱవై
చినపెలిదూదియో యనఁగ శీతకరుం డుదయించె నత్తఱిన్. 44

మ. కడఁక ప్రాచలిగట్టుపట్టిఁ దను కేడ్కం గూర్చి కేళించి పై
బడిగాఁ జుక్కలతూఁపు లేయఁ గిమ్మిక్ జాబిల్లిమాకుంటిదాఁ
బోదుపుంగెం పసఁ బేఁడికంటి నిరులన్నాఁవిల్లు కేసేర్చి చా
పృదదభ్రాకియలందనాపుడు బింబంబొప్పెఁ బాండుద్యుతిన్. 45

చ. తొలుమలతాతితో నొరయుతూరుపుఁగొయ్యలిమెత్తియుం
బ్రొ గుంపుడలమునమానికంబు పడినం గనుపట్టుచుంలక్కడా

సాఁ, జలువల సోనియప్పుడు పుఁజాయఁ దొలంగినకందు దోఁచె
రే, చెలువ కనుంగవం గిమియఁ జెందినకాటుకకప్పు కైవడిన్. 46

మ. అమృతంబాసవముంగ రాగ యమదగర్వాద్యత్కాంతి చేలంబు వి
ప్పా మనుం గాశశిరేవతీరమణుఁ డున్మాదంబు మీఱం దమో
యమున న్భంగము నొంది పాఱఁ గిరిసీరాలోడితం జేయ వ
చ్చె మరుద్వ్యాహి నిదానిఁ జేర్పనవమించెం జంద్రికాపూరముల్.

తే. తారకాశీకరోత్కరదంబకంబు, చిలికెఁ బలుచని వలిపంపుజిలుఁగు ముంచుఁ
గైరవశ్రీవధూకరగ్రహణవేళ, వెలికిఁ గ్రమ్మినసాత్త్వికస్వేద మనఁగ. 48

సీ. విరహులపై సోఁకి వేఁడియౌ వెన్నెలఁ, బచ్చివెన్నెల నులివెచ్చఁ జేసి
కలువపుప్పొళ్లచేఁ గసటైనవెన్నెల, వలిపవెన్నెలలోన వడిచి తేర్చి
చంద్రకాంతపునీట జాలైనవెన్నెల, మదురువెన్నెల బొట్టఁ బదను చేసి
చపతుల మైపూఁతం బిసాళించు వెన్నెలఁ, దనుపువెన్నెలరసాయనము గూర్చి

తే. చిగురువిలుకాని జాతరసేయఁ బూని, కొలముసాముల నందఱఁ గూడఁ బెట్టి
వంతు గైకొనంగ బువ్వంపుబంతివిందు. పెట్టి కెలమిఁ జకోరపుం బేరటాండ్రు. 49

సీ. కామినీమానమేఘశ్రేణి విరియంగఁ, దొగకొల్లుగుంపులు దొంగిలింప
సాంధ్యరాగవిలచంద్రకాంబులు జేఱ, నిరులు ముత్తపుటస లివురఁ బాఱ
యువజనరాగపయోరాశు లుప్పొంగ, వెలిదమ్మిజాజిపువ్వులు ముడుంగ
మదచకోరములరాశి మండలి చెలరేఁగఁ, బఱచు చేలియ లను మెఱుపు లడఁగ

తే. నభినవశరత్సమాగమం బనఁగ మించు, నట్టిరాకానిశావేళ నలరువింట
గొవయ మెక్కించి వలరాజు కినుక మీఱ, విరహిజనములపై దండువెడలె నపుడు.

ఉ. అవలిగాయితోష్ణుఁడి ఘోరమునం దభిసారికాజిఘాం
సానిగళప్రసూనశరచాపగుణధ్వను లంగ యనంగ ఘం
టానినదంబు లద్భుత వినంబడిరొం గుపితాబ్జలోచనా
మానసములు గలింప ప్రథమప్రహరోపగమప్రశంసనై.

— చంద్రికావిహారములు —

చ. కలిపము గట్టి హారములు గైదిపటీరము పై నలంది జా
దులు నెఱిగొప్పు సందులఁ దుఱిమి తొడ్డనరోయితి మేని దాఁకియుం
డలఁ జెఱువారలే రవి మనంబుకలంకలు దేర్చి జారకాం
తల సముచ్చలంబులకుఁ దార్చిరి దూతిక లట్టివెన్నెలన్. 52

వ. వెండియుఁ దుహినకరమండలంబునం గురియుచున్నవెన్నెలలు సాయంతననటన చటులమహానట వికటాట్టహాసభాసంబుల ననుప్రాసంబులై, పూర్వగీర్వాణస్ఖ లితతలవిహారమాణై రావణకరపుష్పకధూతకైలాసకాంతికి ననుప్రకాశ దేశంబులై, యంధకారబలీంద్రదనిగ్రహఘనసంఘాతసముద్యత్సమస్తజలధిపూరంబుల కనుబింబంబులై, చంద్రకాంతమణిపరిస్ఫురితహిమవన్మహీధరశృంగపతితంబు లగుచుం బెనుచిల్లులు గట్టి, యతివిస్మయమాన ప్రతీకంబు లరయం గ్రోయుచు, వియోగవేదనాధిక్యాక్రాంతచక్రవాకాంగనా ముఖాంబుజంబుల ముంపుకొని మెరయుచు, నగవిరిచెందొగ మొగడలం బట్టి యుంచుఁ, దమకరపల్లవ గదలు విరులం దొరుగుపుష్పాదిఖచ్చరింబు బాగలి పెట్టున గొంచుఁ, గనకడోలావిహారలీలాయత్తమత్తకాశికేకపాళఘాళకళ్యాణంబుల వెలుగం గడలుకొని యుప్పొంగుచుఁ, గటికచీకటిచిత్తరుల దరలఁజేయుచు, సకలభువనభరిత ప్లావనంబు గావించి, యజాండకరండంబు వెండిజలపూరితగాఁ జిందిన తెఱంగున నంగీక రించెనప్పుడు దమయందు నెప్పుడెప్పుడు నింపుగో యనుచు నువ్విళ్లూరుచున్నచంద్రికాకిరణకందళికలం గగంగుగావునంగు రాచిప్పలం గప్పుగొంపుఁ గుప్పలు గొప్పరించిన సరసమధురసంబులు నించి యుంచిన వేశ్యల నోరూరియున్న కంజగు రామమోవినంజలం జవిగొనుచుఁ గ్రోలి సొలి ప్రాంజలికలఁ బొంపిరిపోవు గాముకులును, వలనాచ కేలి సలుపు నెతల సంగంబులు చవిచూపు వెలిదోఁగరుండ వెండాన లేపంబులు సేయుచోఁ బ్వ్వనఁ గర్పూరకస్తూరికాసంకుమదమిళితచందనపంకంబు లొల్లొకళ్ల మేనులం గలయ నలందుకొని చలువచప్పరంబులఁ దీర్చిన పుష్పవేదికల నిల్లు విశ్రమించు సతీపతులును, బ్రోడలగు నెచ్చెలులం జేరి మొసగ్గు నడిగిలంబడి నెట్ట కేలకుఁ గ్రొవ్వు ద్రొక్కి పాడుచుం దొప్పి కొప్పు మగలు బలుయు మరుండఁ జాగుఁగల కొత్తలకుం గవుంగిట నుకప్పు నుంగలి పోఁడాము నిగిడించు కొన్నాఁడి కూరుపుల కూర్పున నోండొరువులమఱుఁ బెట్టి మాముసెలగోలు మూర్పుల నితరేతరభ్రాంతంబులం గంటివద నొంటి బచ్చెనయోరవరుల వసియించు వధూవరులును, శేఖరామృకోరకలు దారుకొన డాయునెనం బొంగినయుంగంబులంబికస్పగబాహుపాశంబుల బిగియారం గౌఁగి లించుకొని కరంగినడెందంబుల రేంటికొక్కటిగ నత్తించుపాలిక వత్తమిగ్గి పగలు తమహాసిన యొడలం బోడముమునోఁ జలికారరుచుల నవిరళతరకపోలంబు గాఁ జెప్పి కొనుచు హంసతూలికాతల్పంబుల నశ్వేతరానందంబులం బొరలుతరుణీతరుణులును, దోలుతటిపాల యుంకరయొత్తం జనించినవిరహాగ్ని నిండారు రేయిందపేఁడిమి నగ్గలించి నం దాలిమిడెపులం దమక తాను తమకించి కలసికొని నెచ్చెలులకు జేలు పెట్టితొట్టిన వేశ్యలం బొదరిండ్లకందువలం బొదలుర మణీగణంబులును, మరియు నయము

గుబ్బల నిబ్బరంబుగ నివుడు తివుటలం బెచ్చుపెరుఁగుచుచ్చరంబుల నొకరొకరి మెచ్చఁ బచ్చవిలుతుండు విచ్చలవిడిందనకైదువులు ముప్పదిరెంటం దోడుసూపెనని బహువిధకరణాసన భేదంబులం బెనఁగుచు మణిసౌధంబులం గ్రీడించుయువతీ యువజనంబులును, గ్రిక్కిఱిసిన మక్కువల నిక్కువల గమియం జొక్కుల చెయ్వుల గ్రొక్కుడు వడిగతిశ్రాంతగహాస్య తత్త్వానుభవంబున వెలి మఱచినవలరాచతపసుల పోలికం దలిరాకుట్టుసెలవులం బవ్వళించి యున్న నాయికానాయకులును, నెడపడవి నేడుకపనుల గలసి జడిసిమునవయవంబులపై సొలయు నెమ్మనంబులతో నొయ్యనొయ్యనం గదలు తూగుటుయ్యెలలం గన్ను మొగిచియున్న విలాసినీ విలాసులును గలిగి యన్నగరంబు శంబరాంతకసామ్రాజ్యంబు ననుకరించె; నయ్యెడ నయ్యాదవల్లభుండు సత్యాయుందానునవ్యమణి దీపితంబును విమలదుకూలవితాన సంతానితంబును బ్రాలంబ ముక్తాగుళుచ్ఛచ్ఛవిచ్ఛాదిత వలభివిలసితంబును వివిధ విచిత్రసటఘటిత స్ఫటికభిత్తిభాగ భాసురంబును మృదులహంసతూలికా కల్పితతల్ప సంఛన్నమణిమంచ కాంచితంబును ధవళఘనశిలాదళక్రముకఖండ మండితమరకతమణి భాజనవిభ్రాజితంబును మృగమదమిళితపటీరపంకాంకితనూత్నకనకశుక్తిపరికల్పితంబును నాగవీటదళతాంతతాలవృంత కాంతంబును గోమలబిసతంతుసంతాన నిబద్ధకుసుమదామ రమణీయంబును సురభికృష్ణాగరుధూపధూపితంబును పరిమళమిళితశిశిరసలిలపూర్ణ కనకగళంతికా సమంచితంబును మంజుగుంజత్పారావతపతంగకలరవ భరితంబును మాణిక్యసమున్నతావర్ణనీయంబును నగు శయనాగారంబున వినోదకేళిం దేలి నిద్రా ముద్రితనేత్రుండై శయనించె నయ్యవసరంబున. 53

మ. నలినాప్తుండు మదీయబంధు లనితన్నక్షత్రసంఘంబులం
గలఁప న్వచ్చుచు నున్నవాఁ డనుచు మున్గ్గంగ నాత్మీయశి
ష్యులమందేహులఁబోరొనర్పఁ జముదంచాంబుంపనేతెంచెనాఁ
బొడమె న్వేగురుఁజుక్క కాలఫణభృదోర్భగోల్లసద్రత్నమై 54

— శ్రీకృష్ణుని మేల్కొలుపుట. —

క. వైతాళికు లప్పుడు మృదు, గీతామృతవచనరచన గేలుకొన యశో
దాతనయు మేల్కొలుపఁ బ్రా, భాతికరమణీయ రాగభణితులం బిలిగెన్. 55

మ. జయ గోవింద! ముకుంద! చక్రధర! కంసద్వేషి! సాత్రాజితీ
ప్రియ! నారాయణ! కౌస్తుభాభరణ! కుంభిత్రాణపారీణ! కా
ళియమర్దన! పతంగవాహ! వనమాలీ! కృష్ణ! వైకుంఠశౌ
రి! యశోదాత్మజ! భక్తవత్సల! మురారీ! గోపికావల్లభా!

మ. శరధిక్రోడనివేశ ! శార్ఙ్గధర ! శిష్టధ్యేయ శీతాంశుభా
స్కరనేత్రద్వయ ! శుభ్రపంకరుహభాస్వన్నాభ శూరగణ్యా
భరణా ! శేషశయాన ! శైలధర ! శోభారమ్యసర్వాంగ ! శౌ
ర్యరసోదంచిత ! శంఖచక్రధర ! శర్వాణీసహాయప్రియా !

క. వేల్కనుము దేవ ! యిదెరా, చిల్కలు కను మొగిచిగురున్న పలుకులఁ బమసి
బల్కులు నేర్పఁగ ముద్దులు, గుల్కెడు పల్కులను వేలికొలి పెదు గ్రస్తా.

సీ. చరమాద్రిదావాగ్ని సంప్లుష్టసురసౌగ, శ్రేయాకినీ స్నైకపింఛమునాఁగ
బహుచకోరకదంశపరిపీత చంద్రికా, క్షీరదసిరిపమున్నచ్ఛత్తి మనఁగ
ప్రత్యుజ్జ్వలద్భోచ్చల ధ్వాంత్రి వర్షీయసీ. పలితపాండురకేశబంధ మనఁగ
గగనసౌధాలేపకరకాలశిల్పిని, ద్యుక్తసుధా వస్త్రముష్టి యనఁగ

తే. సుమహితజ్యోత్స్నికాలతాసుమగుళుచ్ఛ, మనగ నతిధూసరచ్ఛాయ నలరు
చెలువు వోకాడి బింబావళిష్టుఁ దగుచు, నల్లనల్లన వ్రాలెదు నంబుజాక్ష !

ఉ. జలరుహమిత్రుఁ డాత్మరుచిసంపదఁ జీకటిబంధి కానికిం
గలఁగుచు వీనిలోన నిడి కైకొను నమ్మిక కాపు లంచు జా
క్కలదొరయొండదాడవిని గ్రక్కునఁదానుసుగాంతి వీనిలోఁ
పల నెలకొల్పె నాఁ బలుకఁబొల్చె నిశాంతనిశాంతదీపముల్.

మ. దరమీలన్నయనంబులై గృహబహిర్ద్వారంబుల న్యామికుం
జరము ల్గండమదభ్రమద్భ్రమరికాఘుం కారసంగీతవి
స్ఫురణ ల్స్వప్నముచుఁ గర్ణతాళనినదంబుల్మించ నీమాఁగధో
త్కరముం బోలుచు జాడనొప్పె వెహస్తన్యాసముల్మీఱఁ

మ. సమయాభీరకుమారుఁ డేపువదమిస్రారూపనక్తంచరిం [గళ
గమలారిస్తనమండలాంకవిషసంక్రాంతప్రభాదుగ్ధపూ
రముతో రూపలు జేయుచో శిలుచు దారల్నాలనిట్టూర్పుసాం
ద్రముగా నూర్పుకపంగ జెల్లెను గఁద్రాతః కాలవాతాలముల్.

క. మంచూరఁ దోఁగినపల్లవ, సంచయము భవద్వియోగసంతాపదుర
చ్ఛంచలనయనాబాష్పక, ణాంచితబింబోష్ఠలీల నలరె నుపేంద్రా

తే. కమ్మకస్తూరిగుళికలం దమ్మిలేమ, నదురుమంపునఁ బుక్కిటనించి కేలు
దాంచి తెకువ సుమిసె నాఁగ మలముకుళ, కోటరంబుల నెలకొలిపెడి వెగడు.

మ. వినఁదయ్యెం గృకవాకుకూజితము లుద్వేలంబులై సూరసూ
తనవోద్యత్కరకుంచికావిఘటితధ్వాంతాగరక్రక్రియా
స్వనము ల్కైరవిణీప్రసూనపృథుకస్వాసక్రియాడోలిక
స్వనకృన్మార్గణి వారణత్వంతమం దేహోగ్రసింహధ్వనుల్

తే. రాజవీడెత్తిచనిన దారకభటాలి యంబరాభోగనిజ శిబిరాంగణమునఁ
గాలుకొల్పినపావకజ్వాల లనఁగ, బ్రాచిఁ గనుపట్టె నవసాంధ్యరాగరుచులు.

తే. కమలినీజృంభికలకు దిక్కాంత లెల్ల. హస్తతాళంబు లొనరించి రనఁగ జెలఁగె
లలితకాసారకూలకులాయచలిత, శకునపక్షజపటపటస్వనము లధిప. 67

సీ. యామినీసమయంబు నాశాతటప్రదే, శంబు ప్రసన్నభావంబు నొంద
బ్రియచుంబితాంగనాబింబాధరంబులు, సుదురాజునపరాగయుక్తిఁ దోఁచె
నఖిలవస్తువులఁ బ్రాగచలకూటవిటంక, తలములం నతిరోహితంబు లయ్యె
నుత్తుంగపురగోపురోపరిస్థలులుసా, రసములం నాత్తసౌరభము లయ్యె

తే. దరుణగోత్తర్ణకంబులు సురపథాంత, రంబులను విచ్యుతప్రగ్రహంబు లయ్యె
నియమపరతంత్రభూదేవచయముఁ గౌశి, కవ్రజంబు సమాధియోగమున బరగె

మ. కమలాప్తోన్నమదంశుజాలములు దిగ్భాగంబులం గ్రమ్మినం
గుముదాంతస్స్థితిలక్ష్మి యొండవడసోఁకు ల్సైపఁగా లేక ప
త్త్రిముల న్మాటుగ జేసి కప్పుకొనియెం దత్కాలసంకోచన
క్రమదంభంబున రాజవల్లభ యసూర్యంపశ్య లౌదుర్గదా. 69

చ. కొలకొల మంచు వేఁతలకు గూడులు వెల్వడు పక్షిరావము
ల్కలమృదువాక్యవైఖరులుగా నలశేషవపూవుఁ బోడి వే
డ్కలు దళుకొత్తనోవాదమిడం దొలు గుబ్బలి గొండగోఁగుపూ
గొలయులరించెనా బోడిచె గోశన దాప్తుడుపాటలద్యుతిన్. 70

— శ్రీకృష్ణుని ప్రయాణసన్నాహము. —

వ. అని యివ్విధంబునం బలుకుమాగధులమధురవాక్యంబు లాకర్ణించుచు మేలుకాంచి యాప్పంచశరగురుం డహర్ముఖోచితకృత్యంబులు నిర్వర్తించి పురోహితవృద్ధామాత్యసహితంబుగా నాస్థానమంటపంబున కరిగి యుగ్రసేనవసుదేవబలభద్రాది గురుజనంబులకు నమస్కరించి సాత్యకిసారణప్రభృతి సోదరుల నాదరించి ప్రద్యుమ్న సాంబానిరుద్ధాదికుమారవర్గంబు మ్రొక్కులుగైకొని యదువృష్ణికురుభోజాంధక

ప్రముఖు లగు బంధుసందోహంబుల సంభావించి సింహాసనాసీనుం డై యగువారి
నుచితాసనంబుల నుండ నియమించి పేరోలగంబుండి కార్య[illegible]
హాలితాంతరంగుండై పతంగపుంగవుం దలంచుటయును. 71

సీ. వజ్రంబునకు నీక వైచినబలశాలి, గజకచ్ఛపాశనఘనుఁ డతఁడు
జననిదాస్యంబు నీఁగినకులశ్రేష్ఠుఁ డతఁడు, మగ్నభామృతపక్షతోమహుఁ డతఁడు
కమలాప్తసారథి గారాబుఁదమ్ముఁ డతఁడు, కశ్యపప్రకృతిపుణ్యకర్మఫలము
సకలశకుంతౌఘసామ్రాజ్యధౌరేయుఁ, డహిమృగయావ్యసనాసక్తుఁ డతఁడు

తే. మింటిపాలెంబు లేర్చుమిక్కుటిపుటూపు, గతి నిపాతితగోత్రాహిమరుత్పతనిల
మానసాతీతవేగసంపద్ఘనుండు, తార్క్ష్యుఁ డేతెంచె దానవధ్వంసకునకు

క. మిన్ననుండి ధరంబునఁ, బన్నగపతితలలు చెవియబడ దాఁగి నిమోఁ
దన్నిలిచి వైనతేయుఁడు, వెన్నునిపదములకు వినయవినతి యొనర్చెన్.

చ. మునిపతిరాకయుం గుసుమముం దన కిచ్చినలాగు రుక్మిణీ
వనితకుఁ దా నొసంగుటయు వంచనఁ బొంచినబోటి సత్యకున్
మన మెరియంగఁ జెప్పుటయు మానినికోపము వేడుకొంటయుం
దనదుప్రతిజ్ఞ యందలి పెఁ దార్క్ష్యున కెంతయు నాదరంబునన్. 74

ఉ. సంతసమంది జాముల ప్రసాదము నయ్యెవటంచు బొంగి నా
గాంతకుఁ డంబుజోదర! బలాసురవైరి! మదీయపక్షముం
బంతముగొన్నవాఁ డశనిపాతమున న్మను నాఁటనుండియు
స్వాంత మనంబులోఁ జనదుఁ నాపగ నీఁగద నేను సిక్రపన్. 75

చ. అనుటయు నంతవాఁడవె కదా యని మిక్కిలి గారవించి యా
వ్వనరుహలోచనుండు దగువారి సమజ్ఞబంధుకోటి రాఁ
బనిచి నిజప్రయాణమును బట్టణరక్షయుఁ జెప్పి వారిచే
ననుమతి గాంచి యెక్కె విహగాధిపుఁ దానును సత్యభామయున్. 76

ఉ. ఆవిహగావతంసము నిజాంసము పైఁ బ్రియభామతోడ నిం
ద్రావరజుండు నిల్చుటయు నారెటపక్షము వాయిలంబులం
భోవహపంక్తిఁ దూలముల పోలికఁ దూల్చఁగఁ దద్దిశాముఖుం
డై వినువీధికి న్నెగసె నద్భుతకారి మనోజవంబునన్. 77

క. ఇరుగేవల నందకశా, ర్ఙ్గరథాంగగదాయుధములు రాఁదోడఁగ ఖగే
శ్వరపక్షజనితవాతాం, బరపూర్తిని శంఖ మపుడు భుమభుమ మ్రోసెన్.

తే. అంబుదజాలము ల్కంబు లయినజలక, ణములు సాత్రాజితీకైశికమున బొలిచె
గగనతిలలక్ష్మి పోఁగచి గాఁగ నిడినఁ, జాల నొప్పారు మౌక్తికస్తబక మనఁగ.

క. తళతళని మెఱుఁగుఁ దీఁగలు, గలుగుఘనాఘనచయంబు గనుఁగొనఁగా నిం
పొలయించెఁ బసిడికామల, నలరెడునీలములగొడుగు లనఁగా హరికిన్. 80

క. కమలదళాక్షునిదేహో, ద్యమదతిసాంద్రచ్ఛవిప్రవాహము వోలెం
దమతింద్రీ భామఁ గనుఁగొనఁ, యమునానది గగనవీధి కరిగెడు ననఁగన్. 81

చ. ఖగకులనాథుపక్షముల గాడ్పు సహింపఁగ లేక దజ్జప
న్నగములు దేవ క్రీడికిఁ జన న్సరసీరుహమిత్రుగాధ్యముల్
నొగలఁ బొలింగి నిల్వ వరుణుండు దయంబున జక్కఁ గట్టుచున్
గగనపథంబునం జలిమె, గాలవిలంబన మందమందగన్. 82

క. నతి సేసి వైనతేయుఁడు, గతిభేదము గోవ నన్నఁ గనుగొని యతఁడున్
గతిలాఘవ దీవించినఁ, జతురతను స్మెచ్చి రపుడు సత్యాహరియున్. 83

క. మురమర్దనుఁ డివ్విధమున, గరుడునిపై గగనపథము గడచి యరుగుచుం
దరళాయతాక్షి కిట్లను, సరసస్మితవచనరచనచాతురి మెఱయన్. 84

— కృష్ణుఁడు సత్యభామకు మేరువును వర్ణించి చెప్పుట. —

చ. కువలయపత్రనేత్ర ! కనుఁగొంటివె కన్నులపండువయ్యె రెం
డవవిధాతతనూభవుని యందము నం గమనీయకాంచన
చ్ఛవికవశీకృతంబు కులిశక్షతిపక్షము నైనరత్న సా
నువు నిజయామికీకృతవినోదపరాయణచంద్రభానువున్. 85

సీ. జీర్ణపర్ణద్రుసంకీర్ణాహిమణివిభా, మాయాకిసలపంచ్యమానపికము
శశికాంతరుచిమృషాసలిలసంస్నాపల, శ్లథవిషాణోద్విగ్న సైరిభంబు
గోమేధక ప్రభాంకూరమిశ్యామధు, ద్రవలిబిత్తామిశదభ్లుకంబు
నీలగండప్రస్తరాళీకగజ భేద, శీర్యన్న ఋశ్యబధ్వసింహకులము

తే. గారుడాశ్మచ్ఛవిచ్ఛటాకపటయవస, పూరికాచర్వణవ్యగ్రబాలమృగవి
లంఘ్యమానాజ్జరాగశిలావితాన, హాటకాద్రి యామకుకుత్కధర యబల ! 86

ఉ. వంచనఁ బొంచి చేరువకు వచ్చినచంద్రుని జింక సేసి హ
ర్షించియుఁ దత్సుధాకవనిషేచనచే నది చావకున్కి వీ
క్షించియు నేటు దప్పె నని చేరిబి నమ్ములు బాఱవైచి ల
జ్జించి చరించుచుండుదురు చెంచెత లగ్గిరిసానుభూములన్. 87

వ. వెండియు నప్పసిండికొండ గండశిలామండలంబుల నుద్దండవేదండంబు లొండొండ గండతలంబు లొరసికొన నిండిన మదజలాంజనపంకిం గాని [illegible] తాటంకతాళీదళంబులం బ్రియసందేశంబులు లిఖియించు నగకన్యల [illegible] వలన, నత్యంతనిర్మలస్ఫటికాసత్యకిలం గాననచ్చు పాతాళ[illegible]బులం గని మును కలిచిన యురగంబులం బాలు విడిచి వానిం దమ[illegible]బులం బొడిచియు గరుడంచలంబుల నడిచియుఁ బదంబులం దాచియు [illegible]ంబున విఫలప్రయత్నంబు లగు[illegible]శిఖాపలంబులం గని తిమ[illegible] [illegible] చూచుచు గరుడ తరుణీనివహంబులవలన సెలయేటిచిలువ [illegible] పగలు [illegible] ఘగనికిరణముల మిగుల సెగ లెగయు [illegible] కాంత శిలాతలంబుల [illegible] అందు కొత్తి [illegible] గరంగిన [illegible] కోలంకులం బడి [illegible] వలుగట్టి చపలకపికులచలిత[illegible] [illegible] పరిమళ [illegible]ంబై ఘుమఘుమం బిసాళింప నలందుకొని గతిశ్రమంబు లపనయించు [illegible]త్తుల వలనఁ, గేసరికిశోరనఖముఖవిదారితకుంభం [illegible] యాతనాభ్రాంతవరాహంబును వరాహదంష్ట్రాటంకఖండిత [illegible] [illegible] శిఖాజర్జరిత [illegible] [illegible] [illegible] యొదవ పటఁ ద త్తదుత్పన్నంబు లగు [illegible] వేళ వేళ [illegible] సాధ్యమిథ్యామధ్యలవలనను, నభిరామం బై [illegible] తఱచు మెఱుఁగు లదరు [illegible] గాని [illegible] యొడల నెలలకు నిడిన జలగలఘాలు [illegible] జటుల [illegible] కరంబులును, ఖచరగణ గోష్ఠిస్థానంబులం బలిచినగత్న [illegible] విశాల శిలాతలంబుల విశ్రమించు శార్దూలంబులును, మృగాంక మండలంబు [illegible] రాహుగ్రహభూమికలచందంబున నడదంప [illegible] [illegible] గలిగి; సుధర్మాప్రదేశంబునుంబోలె [illegible] ధాగుద వాతపోతమేదురంబును, జలనిధియునుంబోలె [illegible] సహితంబును, వల్లకియునుంబోలె లలిత ప్రవాళ[illegible]ంబును భాగవతంబునుంబోలె [illegible]పర్వచమత్కృతంబును, సముద్రతలంబునుంబోలెఁ గలితా[illegible]టనంబును, శబ్దశాస్త్రంబునుంబోలె ధాతుగణవిస్ఫురితంబును, సంగీతంబునుంబోలె నిషాద [illegible]బునయి, గ్రావనిబద్ధఘనాఘంబయ్యును నగ్రావనిబద్ధఘనాఘంబై, గవయ [illegible] బయ్యును నగవయస్థానంబై [illegible]ంబై, మెఱయు నది [illegible]. 88

ఉ. కిన్నరకంఠి ! చూచితివె కిన్నరులం గలధౌత భూధరా
భ్యున్నత శృంగభాగముల నుత్పలగంధులఁ దాము గల్పకో
త్పన్న మధుప్రసంగతులఁ బాడెద రంద్రునిమీఁదిగీతముల్
కిన్నర లొయ్యనొయ్యఁ దలికించుచుఁ దారతరస్వనంబులన్. 89

ఉ. ఆయతభూజషండ్రముల నామరధేనుదుగ్ధపరియుక్తసా
ఖేయము లారగించి వడ దేఱగ శీతలకల్పకద్రుమ
చ్ఛాయల నిల్చినిల్చి సరసంబులు వల్కుచు వెండికొండకుం
బాయక కూడియుందురు భామిని ! చూడుము సిద్ధపాంథులన్. 90

శా. ఏణీబాలవిలోలనేత్ర ! కనఁగొంటే వీరు విద్యాధరు
ల్మాణిక్యోజ్జ్వలరత్నకుండలులు సంబద్ధాసిధేనుచ్ఛట
ద్వీణాపాణులు చంద్రకామలశిరోవేష్ట శ్రీపుండ్రాంకితు
ల్మానీయస్తనభారహారులు శిఖాధ్యానైకనిష్ఠాపరుల్. 91

మ. కనుఁగొంటే సకలేందుబింబముఖి ! యీగంధర్వులం బంకజా
సనగేహన్యసదిష్టగీతరచనాసర్వంకషప్రజ్ఞులం
గనదుత్తుంగవిమానచారులఁ దురంగగ్రీవుల న్నిర్ఝరీ
జనతానృత్తసహాయలోలనుల యక్షగ్రామవాస్తవ్యులన్.

సీ. యక్షులం వీర లోయతివ ! మేళము గూడి, పాడుచుండుదురు దిక్పాలసభల
గుహ్యకు ల్వీర లో కొమ్మ ! హాస్యరసాధి, నాయకు ల్భృంగిశనర్మసఖులు
గరుడులు వీర లోగుణి ! విష్ణుకేతన, పరిచితు లాగారిపరమహితులు
నాగులు వీర లోసతి ! విచిత్రఫణితి, హసిష్ణు లఖిలలోకాధ్వనీను

తే. లమరపతిఁ గొల్వఁ జనువార లతివ ! యెపుడు, నుపునుపుత్తురవివిధోపయోగ్యకళల
మూలఁ జూచెద రాశ్చర్యగన్న లగుచు, వీరి గనుఁగొంటె గంభీరవేదిగమన !

లయగ్రాహి.——

అంగన ! కనుఁగొను మనంగహర శైలితట, రంగదటి జహ్నుమునిపుంగవవిశాలో
త్సంగశిశువుం గపిల సింగిణుపుఁ జూపు సెక, లంగలయు నాసగరువంగడము మోక్షో
త్తుంగమణిసౌధమునకుం గడపుఁ దాప గగ, నాంగణమహీతలభుజంగనిలయంబుల్
జంగగొను శ్రీపరి బతంగజయనుంగు చెలి, యుంగనఖిలాచలయుగంగ సురగంగన్.

చ. అదె దివ్యక్షణి కేతనంబు లవమాయాదుంధతీకర్ణపూ
రవివృద్ధార్భకకృష్ణసాంగతిసంరంభంబు లింద్రద్రుమా

ద్భవ నానావిధవల్లికాలాంఛితబహిర్ద్వారాగ్రప్రదేశంబు లా
హ్వానసీయానమహులతాశయసూనపటలశ్యామీభవత్ప్రాంతముల్. 95

ఉ. అచ్చరపువ్వుఁబోండ్లు సరసామృతసారముఁ గల్పనాత్రిరుణ
లచ్చియుఁ జందమామయుఁ దలంపులమానికముం దలంపఁగ
పెచ్చులు సేసికి సెన్నను వెట్టుచు నందనియుజ్జ్వ నాకపుం
బచ్చికఁ దెండి యున్నయది భామిని! వేలుపుటూరు చూచితే.

చ. కనకమహీధరేంద్రమున లిక స్థితపర్వతరాజపట్టబం
ధనమును బోనికోటయును ఘనంబగుతన్మకుటంబుకై పడిం
దన రెడు వైజయంతమును దప్పులఁ గానగవచ్చె చూచితే
యనిమిషరాజధాని యిది హారతహూత్రి కురంగలోచనా! 97

ఉ. శ్రీలఁ జెలంగు నీసురపురిం గమనీయమహానుభావతం
బోలఁగ లేక గౌతములఁ బొంది భజింపఁగ వచ్చినట్టు లు
త్తాలమహాలకల్పితపతాకలతోఁ గడు నొప్పుచున్నది
క్ష్మాలపురంబులో యనఁగఁ బార్శ్వములం దివిషద్విమానముల్. 98

చ. మరలక జన్మభూమి నణుమాత్రభయంబును జేసినీరు ల
ధ్వరము లనేకము ల్విధియుతంబుగఁ జేసి వభూసురేంద్రులుం
ద్ధురభవపాశబంధములఁ ద్రుంచినయోగిజనావళిన్ నీ
సురపుర కామినీవదనచుంబనమాత్రకృతార్థమానసుల్. 99

శా. సారంగాక్షులమాపుఁజోట్లగముఁ జన్నాండ్లనోర్తు నాదూ
ర్వారావర్తముల న్మునింగి దరిఁ జేరన్ నాక యుష్మాంగసం
సారాంభోనిధి సత్క్రియాతరణి నిశ్శంక న్సమున్మగ్నుఁడై
చేరు స్సజ్జననాయకుండు మదిరాక్షీ! యీపురద్వీపముల్. 100

క. అని నాకపురమహత్త్వము, వనితకు దెలుపుచును సాత్త్వవశమానసుఁడై
దనుజకులవైరి చనియె, య్యనఁ గాంచనమేదినీధరాగ్రశ్రోణికిన్. 101

చ. ఖగపతివిభుండు మింటిపయి భంజలికాముర ఫీనుడాల వ
ల్గితముల రా నెదుర్పడిన ఖేచరవర్గము లోసరించి య
ద్భుతముగ మ్రొక్కు లేనగవుతోఁ గనుఁగొంచు వదాన్యచిత్తుఁడై
ఖరఖురటంకచంద్రకితసిద్ధసరిత్తటమార్గసీమలన్. 102

క. సరసనిసనిపగములు రా, హరణోద్ధురహంససంసదారవనిర్ఝ
రిణీచణాగంధవహములం, శరీరముల సేద దేర్పఁ జనుదెంచె రహిన్. 103


శా. సమ్మృగ్ధక్షముక్షీరిబంధనవిధాసంక్రందనాచార్య ! భూ
రమ్మన్యాచలవజ్రపాత ! జగతీరక్షాంబుజాక్షా ! శర
ధ్యమ్మ్రస్థదశాస్యరాజ్యసమసహ్యప్రోద్యన్నాతీరభా
గుమ్మత్తూత్రి శివంసముద్రపురవప్రోన్మూలనాడంబరా ! 104

క. తిరుమలదేవీవల్లభ ! , కరుణామయహృదయ ! రాజకంఠీరవ ! యీ
శ్వరవరసభాపురందర, వరనందన ! బాసదప్పరగండాంకా ! 105

స్రగ్విణి.—

నాగమాంబానిభూ నారసింహాత్మజా !, భోగలీలాపరాభూతసంక్రందనా !
త్యాగవిద్యానిషద్యాయిత్రప్రాభవా !, సాగరాంతక్షమాసంపదేకాస్పదా !

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వరవరప్రసాదలబ్ధసారసార స్వతాభినంది నందిసింగయామాత్యపుత్త్రి కౌశికగోత్రపవిత్ర సుజనవిధేయ తిమ్మయనామధేయ ప్రణీతంబైన పారిజాతాపహరణంబను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.



తృతీయాశ్వాసము



శ్రీమహితగేహ ! యుత్కలభూమీధవగర్వహరణభుజసార ! సుధా
ధామకులజలధికౌస్తుభ ! , రామాపాంచాల ! కృష్ణరాయనృపాలా !

తే. అవధరింపుము జనమేజయక్షితీశ, పలుక నిట్లను నవ్యాసశిష్యుఁ డుచిత
గగనగంగాప్రతీరోపకంఠభూమి, నల్లనల్లన చేరెంచు నవని మునుల.

ఉ. అంతక మున్న నారదమహాముని చే ముకుందుఁడు కంసుఁడ
త్యంతకరాక దానవుని యబ్ధిమువల్లభు నెక్కి సంభ్రమా
క్రాంతమనస్కుఁడై యెదురు గాజను దెంచె జయంతుఁ డుండి తా
కాంతులు మేనకాదిగణికానివహంబులు వెంటఁ గొల్వఁగన్. ౩

— స్వర్గమున శ్రీకృష్ణు నింద్రాదులు సేవించుట. —

ఉ. అమరవిభుండు దూరమున నంబుజనాభునిఁ గాంచి సంభ్రమా
ద్గమమునఁ జేతియంకుశముఖంబునఁ గుంభముఁ లూఁది కుంచి తా
గ్రిమచరణంబున న్మదకరిన్ డిగి యంసవిలంబికన్యచే
లము నడుమ న్బిగించుచు నిలానిహితాత్మశిరఃకిరీటుఁడై ౪

చ. జడిగొని సమ్మదాశ్రుకణజాలము లొల్కఁగ రోమహర్షముల్
బడిబడి మేనఁ బాదుకొన భక్తిని వేళతిరంగి తాల్మిఁ దా
యడుగులమీఁద వ్రాలె బవిజాగ్రణి తత్కరణంబు నివ్వెఱతో
నడిగెడుకీర్తి మాళిసనుమాగతషట్పదపంక్తి మ్రోయఁగన్. ౫

ఉ. ఆదనుజాపహర్తయు భుజాగ్గళము ల్వెసఁ జాఁచి యంచి తా
మోదవికాసవన్నయనముగ్ధపరోరుహపంక్తిఁ బూజల
త్యాదరలీల జేయ నమరాధిపుఁ గౌఁగిటఁ జేర్చి నూతనాం
భోదము సానుమచ్ఛిఖరముద్రభసంబున గప్పునట్లు వడిన్. ౬

మ. అనలుం డంజలి సేసె నంతకుఁడు సాష్టాంగంబు గావించె క్రవ్యాం
కనిశాచారి ప్రచేతసుండు దిలచెం గేల్మోడ్చె సారంగవా
హనుఁ డర్థేశుఁడు వందనం బిడిరి యీశానాంశుకోటీరుఁడు
న్వినతుండయ్యె యదుప్రవీరు నసురద్వేషప్రమోదంబునన్. 7

శా. వారిం జూచి రథాంగపాణి సరసవ్యాహారలీల స్ఫుర
త్స్మేరాపాంగవిలోకనక్రియల సంప్రీతాత్ములం జేసి గో
త్రారీ! రమ్ము గజమ్ము నెక్కుమణి నాగారాత్రపై నెక్కఁదా
రారంభాకగనామరానిలము మార్గశ్రాంతి దూలింపఁగన్. 8

క. నెక్కినదిశాధినాథులు, నెక్కిరి నిజవాహనముల నెసఁగ హుడుక్కా
ఢక్కాపటహధ్వానము, లక్కజముగఁ బొంగి నింగి యంటినభంగిన్. 9

ఉ. ఆయెడ సిద్ధకింపురుషయక్షవసుప్రముఖామరావళిం
బాయుతొలంగుమంచు శతమన్యుఁడు సందడివోఁబ రాబరు
ల్వాయఁగ నల్లనల్లన నతసీకుసుమానితదేహుఁ డేఁగెపై
హాయనపక్షి నారదముఖామరసంయమికీర్తనీయుఁడై. 10

ఉ. అప్పుడు శౌరిఁ జూచు ప్రమదాతిశయంబు హృదంతరంబులం
జెప్పల సంభ్రమించి కయిసేయుతెఱంగయథాతథంబు గాఁ
గుప్పనఁ గూడి యొండొరులఁ గూడఁగ నీక కడంగి వేలుపుం
గొప్పరగంబు లెక్కితి జగద్గగితోన్నతహర్మ్యశేఖలన్. 11

చ. అలదినపందనంబు వృథ యౌఁ జెమరింపఁగ సమ్మదాశ్రులన్
దొలఁచినయట్లు నోయెడుఁ గనుంగవకాటుక చేటు తెప్పుడై
పిక్కల మకరీవిలాసము గసుర్వోదువ స్వామిఁ జూచు వేళనో
[illegible] యొకమ్మ యని చేడియయొక్కతె పిల్చె నిచ్చెలిన్. 12

చ. [illegible] యుని ట్లు మునొకని గవాక్షతలంబున నింతులుండుటం
గనుఁగొనఁ [illegible]టు లేమి నొక కార్యము చేకొని బాలసూర్త్రవం
చెఁ [illegible]లగంగఁ [illegible]థసంబునఁ దత్సతిబాలకింబు జే
[illegible] కిసలుంగొట్టుచు బోటులు దాని నవ్వఁగన్.

ఉ. కాళియు [illegible]డిఁ జూచు[illegible]మకంబున మజ్జన మాడి యాడి నీ
[illegible]లక [illegible] గంధసలి[illegible]చంబులు చన్నుదోయిపై
ప్రా[illegible]న [illegible]టుం బొదవి రాజపథంబున కేగుదెంచె నో
పాలక[illegible] గాన [illegible]లబ్ధము కానుక దెచ్చెనో యనన్.

ఉ. ఉన్నతసౌధ మెక్కి యన్యతోదరియొక్కతె పద్మనాభుఁ జూ
దన్నజదేహవల్లికఁ గదల్కను సాత్త్వికలీల జూచునా

సన్న సఖీజనంబు గని సౌధశిఖాగమనక్రమంబునం
గన్నియలార! మేన్బడలె గంటిరె నాకని బొంకె నేర్పునన్.

ఉ. వేడుక నీకె కాని మఱి వేఱొకయింతికినైన లేదె త్రో
పాడెద కేలి మచ్చర మొకప్పుడు మానక పోయి తీవు పెం
బ్రోడవు గాననిన్నె కనుఁబో యతఁ డెవ్వరిఁ జూడఁ డంచు నో
నాడెసపత్ని యొక్కతె మురారి గనుంగొను నీసునన్.

చ. అలికులవేణి యొక్కతె మురారిఁ గనుంగొని ప్రేమపాటుపై
నెలకొన నున్నచో సడలు నీవిక లేదె మఱంతి నిల్పనం
జలిపరిపూర్ణ లాజలను సాధ్వసకంపము దాన చల్లెన
చ్చెలువకు సాత్త్వికోదయము చేసిన మేలిక నేమి చెప్పుదున్.

క. మనవతి యొకతె పరాకునఁ, బదాంగదము కంకణముగఁ బాణి దొడిగెన
య్యదువల్లభుఁ గనుగొనుచుం, దుది నదియును మేను వొంగి తుత్తుము రయ్యెన్.

చ. దనుజవిరోధిమీఁద నొకతన్వి కరంబున లాజ లెత్తి చ
ల్లిన నెఱివేణి యీసున బలె న్వైరిపూవులఁ జల్లెఁ జల్లె లో
చనములు నమ్రదాశ్రువులఁ జల్లె లలాటము ఘర్మబిందులన్
జనుఁగవ సల్లె సంభ్రమవశత్రుటితావలమౌక్తికాదులన్. 19

చ. జలరుహనేత్రుఁ గాంచి సరసత్వము మీఱఁగ నొక్క వేలుపుం
జిలుకలకొల్కి రాచిలుక చే బిలిపించిన సత్యభామ కా
కలికితెఱంగు శౌరి కడగన్నులసన్నల జూపెఁ గోపకం
దళకలుషాయితాక్షిపలనంబుల నాసతి దన్నదల్పఁగన్. 20

క. అనిమిషపురజాలకములు, వనితాజనతామయములు వనితలహృదయం
బనురాగరసమయం బ, య్యనురాగము శౌరిమయము నయ్యెడ నయ్యెన్. 21

చ. కనుఁగొన వేడ్కలం బొడము కాయ్వుల నచ్చరలీసడించుట
ల్వినుచు దరస్మితం బొలయ వెన్నుడు రాజపథంబు దాఁటి యా
య్యనిమిషనాథు గేహబహిరంగణభూస్థలి డిగ్గె వైనతే
యుని మఱి చిత్రవేత్రకరహుంకృతిదిక్కులు పిక్కటిల్లఁగన్. 22

క. అవసరమున శతమన్యుఁడు, కైదండ యొసంగ యామకరిదానఝరీ
మేదురకస్తూరికమును, నాదనుజవిరోధి గదిసి యటఁ జని యెదుటన్.

— శ్రీకృష్ణుఁ డదితినిఁ జూచుట. —

సీ. తోడలపైఁ జాఁచిన యడుగుఁ గెందమ్ముల, నొయ్యనఁ బౌలోమి యొత్తుచుండ
భార్గవిభాగంబునఁ బంకేరుహాసను, కామినీరత్నంబు కతలు సెప్పఁ
బనిఁ బూని యంతంత వినయావనతవృత్తి, సప్తర్షికాంతలు సంచరింప
వీజనచామరవీచీకరండాది, కములు దిక్పతిసతీగణము దాల్ప
తే. విమలచింతామణీమయవేదిమీఁద, గల్పకలతాంతకల్పితతల్పసీమ
నధివసించిననిఖిలలోకైకవంద్య, నమరమాతృకశక్తి నయ్యదితిఁ గనియె. 24

మ. కని సత్కారమణీయుతంబుగ నమస్కారంబు గావించి భా
మినిశాటీహృతికుండలద్వయము నాత్మస్వర్ణచేలాగ్రబం
ధనమున్విడ్చి యొసంగ నందుకొని మోదంబంది యానందనం
దను దీవించుచుఁ జెంగట న్నిలిపెఁ జింతారత్నపీఠంబునన్.

— అదితి శౌరియవతారముల వర్ణించుట. —

క. నీ కుదిరి శిరసు మ్రొక్కని, దానవపరిపంథి! యెంత ధన్యనో నియత
ధ్యానపరు లయినమునులుం, గాననినినుఁ గంటి నుంటి గతకల్మష నై. 26

ఉ. సర్గ మొనర్చు బ్రహ్మయన సత్కృపఁ బెంచు జనార్దనుండు నా
భర్గుఁడనంగఁ గ్రమ్మఱఁగ బారణ సేయుదు విజ్జగంబు నై
స్వర్గకటీల నొక్కమతి సౌఖ్యము నొందుదు కేవలంబు దో
ర్గర్గళభూషణీకృతరథాంగ! నినుం గొనియాడ నేర్తునే.

ఉ. వాలము తోఁకున న్గిరులు వజ్రనిపాతము సంస్మరింపఁ బెజ్జా
వాలుగవై సుహార్ణవమునం దోలుఁబల్కులదొంగరక్కసున్
నాలికవంకవాఁడిగతి వ్రచ్చి వెస న్నిగమాళిఁ దమ్మిపూ
చూలికిఁ దెచ్చియీవె త్రిదశుల్గొనియాడము రానురాంతకా!

చ. సురనికరంబు రక్కసులుఁ జుట్టములై యమృతాభిలాషమం
దరగిరిఁ జిల్వరాచతర్రి త్రాట బిగించి పయఃపయోధి ని
ర్భరగతిఁ ద్రచ్చుచో నడుగువట్టినతద్గిరి యెత్తవే ధులీ
పరివృఢమూర్తివై కపటపద్మముఖీత్వవిమోహితాసురా!

క. విల గోరాల్పుణజలనిధిప, ల్వలమున నిల మునుఁగ సేకలము వై దంష్ట్రాం
చలమునఁ దాల్పవె నీ వా, బలిసద్మము దూఱి భుజగపర్యంకశయా

ఉ. పికిలీ యజాండకర్పరము కీటలు వాఱగ మేను పెంచియా
మకరనికేతనోదరనిమగ్న మహీమహిళాలలామ కే
తకముకుళాగ్రసంగతిమదభ్రమకీసముగీతి గాఁగఁ గొ
మ్ముకొనఁ దగిల్చిరయ్యెత్తఁ గిటిమూర్తిని దాల్చితిగా జనార్దనా!

చ. సటలిట మానవారి! హరిసర్వమయుండటంచుఁ బట్టితోఁ
జిటచిట లాడి యిందుఁ గనఁజేయుము నీవని దైత్యుఁ డాడినం
బటపట పాతికంబ మిరువ్రాయలుగా నరసింహమూర్తివై
కుటిలనఖాగ్రకుంచికల గ్రువ్వవె వానియురఃకవాటమున్.

మ. ఘను నాకశ్యపకామినీమణులలోన న్ధన్యఁ గాఁ జేయ ము
త్తనయవ్యాజమి దాల్చి వామనుని చందాన న్బలి న్మెట్టవే
ఘనమార్గోన్నమితాంఘ్రిపద్మమునకుం గంజాప్తుఁడంశువ్రజం
బనుకింజల్కపరంపర ల్మెఱయ నుద్యత్కర్ణికం బోలఁగన్. ౩౩

మ. ఘనదోర్దండపటుత్కుఠారమున వీఁక న్రాజహంసాళిఁ దు
త్తునియల్సేసి యుఁగ్రౌంచరంధ్రమునఁ దోడ్తో రాజహంసాలి మే
దినికిం దెచ్చితి కార్తవీర్యభుజశక్తిం జక్కఁ గావించి తం
బునిధిం గ్రొత్తగ నాశ్రమంబునకు నిమ్ముం గొంటి వీవమ్మునన్. ౩౪

మ. అరవిందాననఁ గోలుపోయిన యవజ్ఞావాప్తిచే వీరవా
నరసైన్యప్రకరంబు నేలి జలధి న్బంధించి లంకాపురీ
శ్వరకంఠాటవి నేర్చి రౌప్యగిరిలజ్జాపంకముం గీర్తిని
ర్ఝరపూరంబులచేఁ దొలంచితిగదా రామాభిధానంబునన్. ౩౫

ఉ. అలుకఁ బ్రలంబదానవుని ప్రాణము గొంటి కళిందనందనీ
సలిలధరప్రవాహరభసంబు మరల్చితి పట్టి ప్రోవ నాఁ
గలి వెలిన హాస్తినాపురి పెకల్చితి కౌరవవీరులెల్ల బె
గ్గిల నల రేవతీరమణికిం బతివై యదువంశమౌక్తికా! ౩౬

మ. త్రిపురస్త్రీలఁ బతివ్రతాగుణముల న్సారెం బుంశ్చలీవర్తనం
బుపదేశం బొనరించి చెల్వటిచి వధ్యగ్లానితద్భర్తలన్
ద్విపచర్మాంబరుచాపుటింగలమున న్వే ద్రోచి పాటింపవే
కపటశ్రీజనరూపము న్భువనరక్షాజాగరూకేక్షణా! ౩౭

దండకము.

యాదవతిలక ! జగత్త్రయీసర్గస్థితిప్రక్రియాకర్మఠేందిందిరోద్భాసి నాభిసరఃపద్మ ! పద్మాసతీపాదలాక్షాకృతి ప్రస్ఫురత్కౌస్తుభాంకూరతాళీకబాలాతపద్యోత ! పద్మోత్తరంగిణ్యుదగ్రాళికైణాంక భృత్పాంసులక్లిష్ట వేల్లజ్జటాజాలజాలంధరోద్యాన మాలాఖ్య బంధత్రయీ బంధసంధుక్షితస్పృగ్వ్యసస్పర్శనిర్గ్రంధితగ్రంథి షట్కాంతరోన్నిద్రకప్రసూనత శ్రీముఖజ్వాలవల్లీ పరిస్రంస మానేందు నిష్యంద సర్వాంగనిష్పంద యోగీంద్ర హృద్వేదికావాస ! యీవాసవాదుల్ సరోజాసనున్ ముందుగా జేసి సర్వంసహాక్షీణభారంబుఁ బోఁద్రోయవే యంచు బ్రార్థించిన న్దేవకీదేవిగర్భంబునం దుద్భవంబంది బాహుద్వయవ్యక్తదుర్వ్యాప్తనందకస్యందనాంగాబ్జకౌమోదకీ శార్ఙ్గముఖ్యాయుధవ్రాతముం బీతకౌశేయముం వక్షోభాగంబున న్మించుశ్రీవత్సముం జూపినం దల్లి భీతిల్లుచుం గావుకాఁ గంగదే యన్న నీవంతలోఁ గావు కావంచు నేడ్పుల్లలిర్పం గనుంగందు వైశేంద్రియత్నంబున న్నందగోష్ఠంబునం దున్న చోఁ బ్రేతయై చేఁతి పాల్గోల్ప నేతెంచు నాపూతనాభూతనాడీచయం బగ్రహస్తంబునం బట్టి తత్ప్రాణనిర్యాణశంఖంబు పూరించుచందంబునం ద్రుక్కులన్నొక్కి మిక్కించియు న్బండి రాకాసి గీలూడ గాదన్నియు న్వెన్న వేమారు గొల్లాడగా గొల్లయిల్లాండ్రు నందారవిందాస్యతో బట్టుగావించిన న్వికృష్ణుం బట్టి వేయంచు నిన్బట్టి చట్రోలితో గట్టిన దట్టవై కిట్టి పెన్మద్ది మద్దుల్వడం ద్రోచియు న్వైభవంబు న్విడంబింపవే లేగలం గ్రోస బృందంబుబృందావనారణ్య వాటిన్నటింపం జలత్కాకపక్షంబుతో బర్హిబర్హావతంసంబుతో మంజుగుంజాఘనోద్దామదామంబుతోఁ దానమానక్రియా శంసివంశంబుతో నేపురేపించు నీగ్రోపవ్రజేపాపలంగ్రేపుల న్వైపరీత్యంబు గాఁ బాపి యాపద్మజుం డౌకృష్ణుఁ డాచిన న్వానిరూపంబు లీ వైపునస్సృష్టి నా ప్రస్తుగర్వంబుఖర్వంబుగా జేయవే, తోను వేగోచ్ఛలద్వీచికాసమ్మర్దళధ్వాన మాగుబ్బగా హుబ్బునం గేళి గాళిందిలోఁ గాళియాహిస్ఫుటాభంగ మధ్యంబునం దాండవం బాడవే తోడిగోపాలకశ్రేణికిన్నీకు జన్నంబుల న్మోదుగానున్న యన్నంబులన్వంచితాత్మేశలై పంచలం జల్దులందీ ముని స్త్రీలకు న్నీలఁ గైవల్యముం గొల్ల యీవే, పెనుంజిల్వయై బల్విడిం జంగిలిన్మ్రింగు నైతేయునాతిన్వడిం జొచ్చి మై పెంచి తత్కాయముం గ్రందు వాయల్వడం జించి గోపంక్తిం బోషింపవే, గుంపులై యుంపులం గూడి యాభీరులా దేవతానేతకుం జాతర ల్సేయ వారించి తత్పూజన ల్నీవు గైకొన్న పేకొన్న పేగల్కతోఁ బుష్కలావర్తకాబ్దంబులం బంపఁగా నంపజాలంబుగాఁ గొండ లుర్లంగ వర్షించినం గాందిశీకత్వముం బొందు నామందలం బ్రోవ గోవర్ధనం బెత్తవే, మత్తవేదండముద్వృత్తి

నెత్తమ్మిపూవెత్తునేతి న్నెలింపారి శారిష్టదార్పషమాయాబలీవర్ధముం బట్టి పడ్డించి తంచున్యాడిన్యా కేశాశ్వాకృతిం డాసినం గేశికవానిలంబులుప్పి డాదండశూకంబునం గ్రోలి నీ యౌవనసౌంద్యదుర్భాగ్యయుం జూపవే శరదభినవసాంద్రచంద్రప్రభా గాత్రభాస్వత్కళింద్రాత్మజాసైకతోత్సంగవీథిం ద్రిభంగాకృతిన్నిల్చి యాకుంచిత భ్రూవిలాసంబుతో మోము వామాంసముం జేర్చఁగా శోణదంతచ్ఛదాంతంబుల న్వేణునాళంబు సంఘించి రంధ్రాంతకన్యస్త హస్తాంగుళీ పల్లవాగ్రంబులల్లాడ ద్రోయుంచిన స్మృత్తస్వనోషంధనిస్పందగోబృందము న్వ్యక్తగోపన్నగ్రావనిస్పం దమున్మందమందాంశుమన్నందనా వేగయుం గండశిల్పిర సాంబ్యాదిజ్ఞాగముం గాఁ గదంబించుకాత్పంచమూరావమున్వ్యించు నయ్యెంమువిల్కానికిం జిక్కి రాధాదిగోపా వరోధాంగన ల్రాసివన్నాసంక్రీడమాయాసముల్లాసివై సౌఖ్యవారాశి నోలాడ్పవే దర్పితాశేషగోపాదరాధీశనుస్నాసన్నమై యున్న నీవిక్రమక్రీడ వీక్షింప నక్రూరుచే నామ పిల్పించినం బోవునో ద్రోవ భావానిగం బైననీదివ్యరూపంబుఁ జూపంబడి భ్రాంతుఁడై యున్న మన్నింపవే వాని నీవానిఁగా, భోజభూజాని యున్నోజనం బ్రవేశించి యేతెంచుచో ముందటం జందనాలేపయున్దాతనం బిచ్చిన న్గుజ్జుప్రోయా లికి న్నజ్జకం బైనమందంబు రొంపంపవే, యాగమ్రాజార్చితం బైనకోదండము స్తండ ఖండంబు గాఁ జేయుచుం దద్ధనుర్దండరక్షాభటస్తోమము స్తంబులం బెల్లుగా డొల్లఁగా ద్రేయుచు న్మల్లగర్జాఘజాస్ఫాలనాభీలమై యుల్లసడ్డిండిమారావవాచాలమై నిగ్రహా యాతరక్షోభటోదగ్రమై యున్నయయ్యుగ్రసేనాత్మజాస్థానిఁ జొత్తేగఁ దత్తోరణ క్షోణినాథోగణుం దుర్దతిం బైపయిం గొల్చినం బట్టపేనుంగుఁ జెండాడి గండ ప్రసద్దానపంకంబునం బుండ్రముంగుంభనిర్ముక్తముక్తావళిం గర్ణదామంబునుం గట్టి రక్తంబునం బట్టె నైప్రాంతయుం బ్రాంతిగాఁ బూసి తద్దంతకాండంబు కేల న్గదా దండమై యుండఁగా జెట్టివై గిట్టి చాణూరుశానూ రవుల్కాయు మాఱు ల్వాడిం గిప్ప నీవప్పళింప న్భయిభ్రాంతుండై పాఱ నంకింపనకిలించుఁ గంసుండ్రిలోకిన్నశంసు న్నియుద్ధక్రియాపద్ధతిం గిక్కస న్గొంతుక్రోల్నొక్కి మక్కించి సద్దిక్కులన్ దేవతాహుంగుభిన్నాతె ధింధింధిమిధ్వానగానస్వనూత్కర్ష హర్షంబులం బెల్లుగా నెల్లలోకంబు లుల్లాసముం బొందఁగా వాని రాజ్యంబునం బూజ్యుఁగానుగ్రసేనుం బ్రతిష్ఠాపితుం జేయవే, దుష్టసప్తాదశాక్షౌహిణీవాహినీదుర్మదాంధు న్జరాసంధు భీమాపదేశంబునం జేసి శాసించి కౌంతేయుచే రాజసూయంబు సేయించుచో జాత్య నాశేషు న్భాషు జేది చేసెక్షమావల్లభుం డౌతయుక్ ద్రుమ్బనంబ్రల్లదంబాడినం బక్కెరం జెత్తి ఛిత్రంబు గాఁ దచ్ఛిరఃకర్తనప్రౌఢి వర్తించి ధాత్రిన్నభోభావాసు దేవప్రభావంబ శౌండీర్యవత్పాండ్రుఁ జక్రాహతిం జిక్కగాఁ జేసి యాశాసుఁ బో

గన్మథసేనా నాగానసప్త్యాహాసన్నాహముల్వీడ వెన్నాడి బాణాసురస్ఫారబాహా
సహస్రచ్ఛిదాకేళిమై వాలిలోకంబుఁ బాలింపవే, ఘోరంభామానుగ్రగామణీశిక్షకా
కౌరవాకర్షితద్రౌపదీమానసంరక్షకా! ఖేదసందగ్ధసాందీపనూనుప్రదా! వేదశాఖా
శిఖాంచత్ప్రవాళత్పదా! మాధవా! సత్యభామాధవా! 38

— కృష్ణుఁడు వైజయంతమున విడియుట. —

చ. అలి కొనియాడి విశ్వభువనైకధురంధర! నేఁడు రేపు నీ
వనితయు నీవు నిచ్చట నవశ్యము మజ్జనభోజనాదిపూ
జనములు గైకొనవ్వలయు సమ్మతిమై నని పల్కి దేవతా
జననికి మ్రొక్కి యియ్యకొని జంభవిరోధ మొగంబుఁ జూచినన్.

చ. అమరవిభుండు నేరి వినయానతుఁడై విడిపట్టు వైజయం
తమునను జత్తగింపు మన నవ్వుచుఁ దద్బలదైత్యవైరిహ
స్తము గయిదండ గొంచు గిరిశప్రముఖాఖిలలోకపాలకుల్
క్రమమునఁ జేరఁ గొల్వఁ జని కాంచెఁ దదున్నతసౌధరాజమున్.

— వైజయంత వర్ణనము. —

వ అనియమరనామగసరినుపహృత హేమతామరసస్తోమతోరణదామరామణీయసూచిత
సౌదామనీవిలసితంబును గనత్కనకకింకిణీకులక్వాణముగ్ధమధురాలాపనృత్యన్నిజాప
త్యమూర్త్యావహ పాంసల్యప్రవర్తమాన విమాన సంతానంబును, వర్ధిజనాభిమతదానార్థ
సంగ్రహసంశయాపాది సమస్తవస్తుప్రతిబింబసంభావితశేఖరీకృతచింతారత్నంబును,
సక్షీణసహస్రాక్షమణిగవాక్షావళీసాక్షాత్కృతనాకలక్ష్మీకటాక్షవీక్షావిశేషంబును,
ననర్ఘమణిస్తంభప్రతిబింబితనృత్యదప్సరస్సహస్రప్రపద్యమానవలాస్యావలోకనసార
స్యాగతగృహదేవతాశతసన్నిధానంబును, ప్రలోమనముచిజంభపాకవృత్రబలప్రముఖ
దైత్యవిధ్వంసనసన్నద్ధశతమన్యుజన్యసన్నాహానుకారిచిత్రకర్మవిచిత్రితభిత్తిభాగంబును
వళితరుచిరుచిరనిరంతరస్ఫాటికకూటాంతర విశ్రాంతైరావతోచ్చైశ్శ్రవస్సాచ్ఛ్య
మానక్షీరసాగరస్నానక్రమంబును దరంగితమణిభృంగారికవీటికాకరండతాలవృంత
చామరదర్పణకళాచికాపాదుకాదిపరికరప్రపంచసంచితకరాంచల విశ్వకర్మనిర్మిత
యంత్రపాంచాలికాసంచయసంచితపరమార్థపరిచారికాసార్థంబును నిరంతరసంతా
నాశోకహమసూలము ఫతాకాశతాకాంతాకాశగంగాచటులతరతరంగావర్ణ
ణంబును సౌమంతకాస్తంతర్య మానకోటుకర్ణాంతికనిర్ముక్తమందార విటపిమకరంద
గంధసలిలసేకాతిరేకశీతలమణి వేదికాప్రదేశంబును బహిర్ద్వారవితర్ది కాప్రకోష్ఠ

ప్రతిష్ఠాపితాష్టాపద ఖట్వాస్తీర్ణహరిచందన పాలబాలపల్లవోల్లసితసంధ్యారాగసంధా
నంబును నవిరళకల్పప్రసవరజః పటల పటవాస పాంసువాసిత కౌశేయ వితానపటీ
ప్రకటీకృత చంద్రాతపపరిపాటికంబు నగుచుఁ, జతురతర శచీకరవిరచితంబులై మణి
కుట్టిమతలప్రతిబింబితతారకానికురుంబంబుల విడంబించు పారిజాతకుసుమోపహారంబుల
వలన, స్వాహాస్వాహాంచలా వాహితంబులై మహారజతపాత్రంబుల జిత్రంబులుగా
వెలుంగు నారాత్రికాదీపకళికలవలన, యమకామినీధూమోద్గీర్ణవితీర్ణంబులై విస్తీ
ర్ణంబుగా నెగయు మలయజకాలాగురుధూపధోరణులవలన, యాతుధానావరోధవ
ధూవిధేయమానంబులై విలసిల్లుఁగృహప్రవేశసమయ సముచిత బలివిధానంబులవలన
నాశరదమత్తకాశినీసూత్రితంబులై విలోకనపాత్రంబులగు లలితప్రవాళలతావందన
మాలికలవలనఁ, బవమానమాన వతీనియుక్తంబులై బాలికాజనంబులకరతలంబులం
బరిభ్రమించు కర్పూరతాలవృంతంబులవలన నరధర్మసధర్మిణీనిర్మితంబు లగునిధాన
కల్పిత శంఖపద్మమకరాకార రంగవల్లీమతల్లికలవలనఁ, నయనోత్సవంబావహిలం
బ్రవేశించి వాసవవహ్నివైవస్వతయాతుధాన వరుణ వాయు వసువల్లభవాము
దేవుల వరుస వీడ్కొల్పి సత్యభామాసహితుండై యథోచితకృత్యంబు లాచరించి
యనంతరంబ. 41

శా. ఆరామప్రియసోదరుం డపుడు దివ్యారామ మంభోరుహా
క్షీరమ్యం బదె చూతమే యన ఘృతాచీమేనకామంజుఘో
షా రంభా హరిణీముఖత్రిదివయోషారత్నము ల్గొల్వ రా
నారూఢోత్సవచిత్తుఁడై గగనకుల్యాతీర దేశంబునన్ 42

క. చందన హరిచందన మట, రందసరిద్బిందుశీకర ప్రమద వసేం
దిందిర పక్ష్మస్పందః, కందళితమరుత్కిశోరకంబులు వోలయ, 43

సీ. రంభామహారోజకుంభ పరీరంభ, కుసుమిత ప్రత్యగ్రకురవకంబు
మంజుఘోషావక్త్రశింజాతచషక, స్తబకితచంపకతమ్మారుహంబు
హరిణీముఖప్రసూనాసవాగ్రణకోర, కితలతావేల్లితకేసరంబు
సుర్వశీనవయావనకోజ్జ్వలాంఘ్రినివేశ, పుష్పితకంకేళిభూరుహంబు
తే. మేనకామోదనిశ్వాసమృదుసమీర, కుట్మలితసింధువారంబు కుధరధరుడు
ప్రేయసియుఁ దాను నల్లనఁ జొచ్చెఁ జనియొ, దైవతాధీశనందనోద్యానసీమ.

మ. మహిభృచ్ఛిదివనాంతసీమమునఁ బద్మాజాని సత్యావధూ
సహితుండై యనిమేషవారవనితాసందోహము ల్గొల్వఁగా
విహరింపం జనుదెంచినాఁ డనుచు సేవింపంగ వర్షాశర
ద్ధిమకాసీతవసంతఘర్మఋతువు ల్నిండెం దదుద్యానమున్ 45

సీ. కనుపట్టె నొకచోట ఘనఘనాఘనరంగ, విద్యున్నటీనాట్యవిలసనములు
చూపట్టె నొకచాయ పాపికాజలజాత, జాలపాచాలహంసవ్రజంబు
తలచూపె నొకవంక దరదళత్స్రవంతి, కాగంధినీహారకణభరములు
పొడచూపె నొకచక్కిఁ బుష్పితఫలినీల, వంగవాసితశైత్యవైభవములు

తే. నెఱసె నొకయెడఁ దామ్రపర్ణీజలార్ద్ర, చందనాచలపవమానకందళములు
మొనసె నొకకడ సోమిసంఫుల్లమల్లి, పాటలీచంపకోత్పలప్రౌఢిమములు. ౪౭

క. మలయానిలసంగతిఁజూ, తలతిక లంకూరజాలపౌహ్వాదవతులై
యలయిక సడలించినసో, మ్ములకై వడిఁ బాండుపత్త్రములు వెస జారెన్.

క. గురివెంద జైత్రు డొందఁగఁ, గర ములుక న్మావి యపుడు కెలచిన నునుపా
తెరమీద గానగుపలు, వరుస యను న్నవలు పల్లవముపై మొనసెన్. ౪౮

క. తలిరాకుగుత్తి దమిఁ గో, యిల చంచువఁ జించి క్రోలె నీరీతి వియో
గులగుండియ లవియింపుదు, బలువిడి నని మరునియెదుటఁ బచరించె ననన్.

చ. మలయసమీరణచ్యుతసమంచితపాండుపలాశలైనపా
దుల నునుసోగతీఁగలు యదుప్రభునిం దలపించె బాలచా
పలహృతతీరవస్త్రలయి పంకరుహాకరమధ్యసీమలన్
నిలిచినముగ్ధగోపరమణీరమణీయవిలాసరేఖలన్. ౫౦

సీ. పరువంబుగాగ జొప్పడనిమామిడి తేనె, లాన నాసాన నజ్ఞాతునవియుఁ
దమకించి చిగురాకు గమిచి నో రొగరైనఁ, గడగి గొజ్జఁగనీట గడుగునవియు
సంపంగె పొదరింటిచక్కి గోరటఁ గాంచి యుసురంచు మగిడి నోరూరునవియు
గలిగొట్టుపసరు మొగ్గలఁ గోర్కి పొలినోయి, మునుపటిమొల్లల మూఁగునవియు

ఆ. నగుచుఁ దేఁటికదుపు లామని దలనూపె, జాపుదనుక సెల్లచోటఁదోఁట
యందుఁ దామ యగుచు నమ్మరునెలగోలు, పౌజు లనఁగఁ జూడ్కిపండు వగుచు.

క. నందప్రియనందనుఁడా, నందన మఖిలర్తునందనం బయి నయనా
నంద మొనరింప నమర్, బృందంబులు గొలువఁ జనుచు బ్రియసతి కనియెన్.

చ. సరసిజనేత్ర ! జూచితె వసంతుడు నీవనవాటికారమా
తరుణియు బాణిపీడనవిధానసమయంబునఁ గేలుదోయి నొం
డొరుపయి సమ్మదంబు లిగురొత్తగ మాటికిఁ జల్లు సేసఁ బ్రా
క్కొరపె వసంగ వ్రాలెఁ గుసుమాళివిగళన్నవకోరకావళుల్. ౫౩

చ. చిలుకలు వాఁడిచంచువులఁ జించిన చో లవలీదళంబులన్
ఫలలిపిరేఖ లంటి కనుపట్టెడుఁ జూడుము చైత్రుఁ డీలతా
లలనలగండదర్పణతలంబులఁ గుంకుమపత్త్రభంగముల్
చెలువుగ వ్రాసెనో యన నళిప్రకరాద్వయవారికైశికా! 54

ఉ. పాదపసూతనాంబుధరపంక్తి విముక్తమరందవర్షసం
పాదితశక్రగోపముల భావము నందుచు నొయ్యదృష్టసిం
హోదరసన్నివేశ! కనుఁగొమ్మెడు దాడిమబీజముల్ మనో
హ్లాదిత రాజకీరవదనత్రుటితోగ్రఫలచ్యుతంబులై. 55

క. తలిరాకు మెఱుఁగు వాతెఱ, కలకంఠవిటుండు గమియగా జాతలతా
లలన విదిర్చెను గంటివె, యలికంకణముఖరవిటపహస్తముల సతీ. 56

చ. తనుఁగనుఁ బ్రామియొండొకలతం బతి వేఁటొక తేఁటిబోటిపా
త్తున విరిదేనె గ్రోలఁగ నెదుర్పడి సంపఁగతావి వెల్లిగాఁ
గనలునఁ గూలఁబోవునళికామిని సాహస మేమి చెప్ప న
య్యనఁగుఁ బ్రియుండు నెచ్చెలులు నాగినమానద రాళకుంతలా! 57

చ. అనుచుఁ బ్రియాంసపతి నిజహస్తతలంబున నూఁది కల్పకా
వనిజదుకూలమార్జనల వంజులపుష్పమరందసేచనన్
దనదువిహారవైఖరికి నందనదేవత యాయితంబు సే
సినగతి నొప్పుదివ్యవనసీమ ముదంబున సంచరించుచున్. 58

శా. అర్చిష్మత్ప్రతిమప్రతాప! మహనీయత్యాగ! దైత్యాభియా
త్యారోచ్ఛేద్యచ్ఛతూర్ణవాంతసకలజ్యాభోగ! జాగ్రద్యశ
శ్చర్చాసాంద్రదిగంతరాళ! మదనశ్యామాసహాయేంద్రభూ
వర్చస్స్వైరశరీర మోహితజగద్వామాకళామానసా! 59

క. విదళితకాళింగ! మదా, స్పదసింధురకుంభరత్నశర్కరిలారా
దుదంచుగిరికొండవీటీ, పదవీస్థలతుండలీకభాస్కరబిరుదా! 60

— పంచచామరము —

మరుద్వ్యథాతటస్థశత్రుమండలీగళాంతరక్షరన్మహాసృగాపగాభిసారికాధృతాంబుధీ!
మరుత్పతిస్వరుక్షితిక్రమత్రుటత్కుభృద్వరస్ఫురధ్ధ్వని ప్రవృద్ధయుద్ధపుంఖితానకార్భటీ!

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వర వరప్రసాదలబ్ధసారసారస్వతాభినంది నందిసింగ
యామాత్యపుత్త్ర కౌశికగోత్రపవిత్ర సుజనవిధేయ తిమ్మయనామధేయ ప్రణీతం బైన
పారిజాతాపహరణంబను మహాప్రబంధంబునందు తృతీయాశ్వాసము.

చతుర్థాశ్వాసము



శ్రీవేంకటగిరివల్లభ, సేవాపరతంత్రహృదయ ! చిన్నమదేవీ
జీవితనాయక ! కవితా, ప్రావీణ్యఫణీశ ! కృష్ణరాయమహీశా !

— పారిజాతము. —

తే. అవధరింపుము జనమేజయక్షితీశ, వరుస కిట్లను నమ్మునివల్లభుండు
వనవిహారంబు సలుపుచు వచ్చి వచ్చి, పారిజాతంబు గాంచి సంభ్రమ మెలర్ప.

మ. అమరారాతివిఘాతి సత్యఁ గని కాంతా ! చూచితే పారిజా
తము భూమీరుహచక్రవర్తిఁ ద్రిజగత్సంపూజ్యసౌరభ్యకీ
ర్తి మనుల్లోకములంకరించు నిది గౌరీనాథుజూటస్థలంబలెక్
బుమ్మృగాంకుండు రమామనోరమునురంబు గౌస్తుభంబుం. 3

క. తరుణీ ! యీతరుశాఖాం, తరలోలదుకూలమారుతము లింద్రాణీ
పరివారనారసతులకె, పరువపు విరికోఁతఁ బొడము బడలిక నడచున్. 4

ఉ. మానిని ! దీనిరత్నకుసుమస్తబకమ్ముల కాంతిఁ గమ్మఁబూఁ
దేనియలంచుఁ గ్రోలఁజనుదెంచినయామొలదేఁటి దాఁటుకో
నూనినదప్పి మూఁగఁబడి యున్నతచంచలచంచుకోటిచే
నానెడుఁ జూడు మందగరుదంచలఝుంకృతు లుల్లసిల్లగన్. 5

క. ఈతరుశాఖల వ్రేలెడు, పేతోడవుల కాంతిలోన మెలఁగెడు పక్షి
వ్రాతము నెఱుఁగరు నిర్జర, కాతలలోచనలు పలుకఁగా వినకున్నన్. 6

క. తనపాదజలములోనం, గనుపట్టెడునీడ నినగము విలసిల్లున్
మనకన్న మున్న తామే, దినికిం డిగి యేఁగుచున్న తెఱఁగునఁ దరుణీ ! 7

ఉ. వారణరాజయాన ! సురవల్లభుఁ డాశచి నంకపీఠముం
జేరిచి సోగపెంద్రుకలఁ జిక్కులు వాపి వియన్నదీనవాం
భోరుహనాళసూత్రములఁ బొందుగ దీనిలతాంతము ల్సరు
లారచియించి నించుఁగుతుకంబున వీఁగు మెఱుంగుక్రొవ్వెదన్. 8

మ. వినుతింతు ల్దిలకంబుఁ జంపకముఁ గ్రోవిన్నిందువారంబుఁ బ్రేం
కనముస్త్రామిని గోఁగుఁజొన్నఁ బొగడం గంకేళినూహించి క

న్గోఁజ మోమెత్తఁగఁ గౌఁగిలించుకొన మూర్ఛంబొందఁజేసె నంటఁబ
ల్కన గంగల్గుమియంగఁ దన్ననుచుం గల్పాగమాయావిరుల్. 9

చ. కనఁదిలకంబు కేసరముఁ గల్గుమియున్నవిఁ బోఁడఁ బ్రేంకణం
బు నిమురమావినవ్వు సురపొన్న ముఖాంబుజ మెత్తఁ జంపకం
బు నెఱగవుంగిలం గొరవి మూర్కొన వావిలి పన్న వంజుళం
బును దువగోఁగు నైతరుణి ! పూచు సురద్రుమమున్న పువ్వులన్. 10

ఉ. నావుఁడు సత్యభామ నిజనాథున కిట్లను నేల తామసం
బీవిబుధాధినాయకమహీరుహముం బెకలించి లోకసం
భావిత మైననీపలుకుఁ బంతము చెల్ల మదీయ గేహకే
ళీవనవాటి వేడుక దలిర్పఁగ నిల్పుము జీవితేశ్వరా ! 11

మ. అనినం గైటభదైత్యవైరి దరహాసాంకూరము ల్మోవిపై
మొనయం గొండొక నిల్చి యువ్వనమున న్మోదంబుతో నిర్జరీ
జనము ల్గొల్వఁగఁ గ్రీడ సల్పి భవదిష్టం బేను గావింతు నం
గన యం చాతురరత్నగుచ్ఛమిడియెం గర్ణావతంసంబుగన్.

మ. ఈపగిది న్మురారి హృదయేశ్వరి నూఱడఁ బల్కి నిర్జరేం
ద్రోపవనస్థలంబునఁ బయోరుహనేత్రయుఁ దానుఁ జేరి ప్ర
ష్వాపచయప్రమాదభరితాత్ముఁడై చిదిమెన్ లతాంతముల్
గోపవధూకుచస్తబకలోలనిశాతనఖాంకురంబులన్. 13

మ. ఎలదేటు ల్దమవాలుఁగన్గవలపై నిందీవరభ్రాంతిచే
మెలఁగం జేరలఁ గప్పుకో నలవి గామిం జీదఱం జెంది యి
చ్చలఁ గాంచిరి నిర్నిమేషజలజాస్యల్ మానుషత్వంబు న
య్యలిభీతిన్ముకుళీకృతాక్షియగు సత్యాకాంత వీక్షించుచున్.

ఉ. అంబరచారిపంకజదళాక్షులు చంపకపుష్పరేణుజా
లంబులయందు సర్వశుభలక్షణరేఖలఁ బొల్పునట్టిపీ
తాంబరుపాదపంకజము లంటిన తావులఁ ద్రొక్క నోడి పా
ర్శ్వంబుల సంచరింతురు పరస్పరకేళివచఃప్రసంగతిన్. 15

వృషభగతిరగడ.

కొమ్మ ! వేగిర మేటికే కొనగోరఁ గోరఁటవిరులు గిల్లుము
తమ్మిపువ్వులమీఁద జలములు తార తారక యుండ జల్లుము
మృగవిలోచన ! మేను చుఱుకన మేలమేలతనిటు బ్రేయఁగ

పగవసేఁటికిఁ జూడుమీ గోరవంక వంకఁ బ్రియుండు డాయఁగ
నలుగ నేఁటికి ముడువుమీ చెలువార వారణయాన! మొల్లలం
పాలతి! సైఁపవు మాకు నీకయు పోలుఁ బోలులివడినకల్లలు
పన్నిదం బిడఁ బ్రేంకణమునఁ బొడిపొడి దొఱంగి తెచ్చితి
పొన్నమొగ్గలఁ గంటుపరి పూఁబోఁడి పోఁడిమిగాఁగ గ్రుచ్చితి
వడుగ నేఁటికి దీనివిరులు దురాశ రా శఫరీవిలోచన!
జడఁ బరాగము నిండె దుడువు రసాలసాలమరందసేచన
చామరో! సురపొన్నలకునీ చాయఁ జాయలఁ బల్కు నేఁటికి
భామ! కోయకు వేగబడి పూఁబాళఁ బాళము గాదు నేఁటికి
మగువ! పలుమఱు నిగిచి చూచుట మానుమానులివడి యొదండలు
మగిడిచనుఁడిఁక వేల యీయొలమావిమావిహరించుదండలు
పలుకకుము తుచ్ఛములు పలుమఱు బాలబాలకియన్నఁ దిట్టితి
వలసగమనముఁ జూపి చెలి! నీ వంచ వంచన సేసి పట్టితి
తావిబుగులుగొనంగఁ దొడఁగె ఘృతాచి తాచి తెయీయశోకము
రావె తేనియ కంచుఁ బలికెదు రంభ! రంభలలో ననేకము
ననలు వేఁడిన మొఱఁగి తప్పెదు నాలి నాలికుచంబు ముట్టకు
మెనయు ప్రాణపదంబుగాఁ దలఁ తీవతీవ తలంగ మెట్టకు
మంజుఘోష! సువర్ణలత లనుమానమానందనవనంబున
నంజదిది యెలదోఁటి కననే మఱచె మఱచెద మేమనంబున
నిమ్ముఁ తేమధురము లైన ఫలరసమాని మానిని! త్రుళ్ళి శుకములం
గుములుగు తేమావిచిగురులు గోయఁ గోయని సూసెఁ బికములం
గుముగుమని వాసనల గేడఁగి కొమ్మ కొమ్మకు నంది దోఁటికి
గమణి గొజ్జఁగపొదలు గడు దూరమ్ము రమ్ము చలమ్ము లేఁటికి. 16

మ. అనుచుం గాంతలు వల్లికారచితదోలాందోళనప్రక్రియం
గనకాంభోరుహకర్ణికాహృతిఁ బరాగక్షేపలీలాగతిన్
వనకేళీపరతంత్రవృత్తి నరుగ న్మార్తాండబింబము ని
ర్చ్ఛనభోమధ్యమునం గఠోరకిరణశ్రేణీదురాలోకమై 17

చ. వదలిననీవిబంధముల వాడినమోముల జాఱుకొప్పులం
జెదరినపత్రభంగములఁ జిక్కులుగొన్నమణీసరంబులం
బొదలినయూర్పుఁ దిమ్మరలఁ బుట్టెడిఁ గెంపగువాలుఁగన్నులం
ద్రిదశవధూగోయతొత్తులు రతిశ్రమభిన్నలఁ బోలిరందఱున్. 18

క. బెడిద మగునెండసోఁకున, దొడిమలు వసివాడి ననలు దొరఁగ లతల నె
ల్లెడ వనదేవత మేనం, బొడమిన లేఁగమ్మఁ జెమటబొట్టు లనంగన్. 1

శా. తూఁగెం జల్లనిగాడ్పులేమి ఫణిసందోహంబు పేరాఁకటన్
లోఁగెం దప్తసరోజశీకరసమున్ గ్రోల న్మదాళిచ్ఛటల్
గ్రాఁగెన్నీరుఁగ గాంచనాచలతటీగండోపలవ్రాతముల్
డాఁగెన్ బల్వలపంకసీమ బకజాలత్రస్తపాఠీనముల్. 20

చ. కనుఁగవ క్రమ్మ నప్పడఁగ నెఱకల్ విరియంబడ బోర మోవ నెం
డినవదనంబులం దెఱచి నిక్కినయుజ్జ్ఞులు దల్లడించుటల్
గనఁబడ నూరుపుల్ద్రళముగా నిగుడ న్వడఁగుందియా కెలం
గునఁ దమవానిఁ బిల్చుచు శకుంతములయ్యెడ నిల్చె ద్రుమాంకులన్. 21

చ. ఒకయెడఁ జక్రవాకము పయోరుహమిత్రుని వేఁడిరెండ చేఁ
దగ తెకఁ గ్రాఁగుతమ్మివిరి తేనియ యెక్కులఁ జల్ల నార్చి కాం
తకుఁ దనివార నిచ్చెఁ బరితాపము వాయ మృణాళవల్లరీ
శకలము మాత్రికింగమిచి చంచుపుటంబున నంది యిచ్చుచున్.

తే. ఆతపగ్లానిఁ బడలినయభ్రమువును, నిజకరాగ్రజలంబులం నెఱచుఁజల్లి
శ్రవణయుగతాలవృంతసంజాతశీత, వాతములఁ దేర్చె గీర్వాణవారణంబు 23

క. అపుడు జగత్పతి సత్యా, చపలాక్షియుఁ దాను వెడలె జలకేలికి ని
య్యుపవనతరుకుసుమలతా, తపత్రములు పూని వేల్పుదరుణులు గొల్వన్ 24

చ. చనుఁగవ క్రేఁకము న్జఘనచక్రభరంబును మోవ లేక యొ
య్యనఁ బదపంకజంబు లలసాలసవై ఖరి మోపుచున్ జనా
ర్దనుభుజ మూఁతగాఁగ వనితామణియోఁగెఁ బరస్పరాంగమే
ళనమునరోమహర్షముకుళవ్రజమొండొరుమేన నిండఁగన్.

చ. ఇనకరతాపవేదన సహింపఁగ లేక నిజోదకంబులన్
మునిఁగి వినీలకుంతలసమూహము నారఁగ విచ్చె నాఁగ వీ
చినికరచాలనం దమలఁ జేరి జొంపవు నాచుఁదీఁగలం
దనరునభోనదిం గనిరి దానవలోకవిరోధి యత్తఱిన్. 26

తే. కాంచి చేరంగఁ జని మధుకైటభారి, రత్నసోపానకలితమార్గమ్ముల డిగ్గి
కులసతియుఁ దాను వేలుపుఁగొలను దఱిసి, నొండొరులకేలందమ్ముల నూఁతగొనుచు.

చ. తొడవుల పుచ్చి నిర్జరవధూటులు వేలుపుట్రాని చీనిపా
వడలు ధరించి దేహరుచివైభవము ల్నవమల్లికారుచిం
దొడర నితంబచక్రములతో నెఱివాలు మెఱుంగుఁగప్పుబె
న్జడ లొరయంగఁ దగ్గగనశైవలినిం దగఁ జొచ్చి రందఱున్.

మ. మరుదంభోరుహనేత్ర లంబరధునీమధ్యంబున న్నిల్వ ని
ష్ఠురతీవ్రపయోధరాహతి జలస్తోమంబు నల్వంకలం
దెరల న్నాభిచయంబులోఁ గొనియె దానిం జాలఁ గాంభీర్యశీ
లురు సంక్షోభము నొందు వారినెచటన్ లోఁగొంచు వర్తింపరే.

చ. ఘనకుచకుంభము ల్బయలుగా విబుధాలయవారభామినీ
జనకరిణీసమూహములు సల్లె యదూద్వహకుంజరంబుపై
వనజవనీపరాగపరివాసిత మైననభస్తరంగిణీ
ఘనతరభంగతోయకణికాచయము ల్దగి పుష్కరంబులన్. 30

క. వారణయానలు కరముల, నీ రడిచినరవము మురజనిస్వనముగఁ జె
న్నారఁగఁ బర్హిణు లాడెను, వారిజహస్తముల మధుపవలయము లులియన్. 31

క. ప్రోడతనంబులు మీఱఁగఁ, జేడియ లడుగులను మొగముఁ జేతులు మెఱయ
న్వేడుక నీఁదఁగ నపుడా, క్రీడితజలజాత మయ్యె మిన్నే ఱెల్లన్. 32

తే. తామరల వ్రేటులాడుచోఁ దరుణు లెత్తు, కరరుహాంకితబాహువల్లరులు పొలిచె
బిరుదవర్ణావళీపరిస్ఫురిత మైన, పల్లవాస్త్రజయస్తంభపటలి యనఁగ. 33

చ. దానవవైరి దివ్యవనితానికురుంబముతోడ జహ్నుక
న్యానవపంకజాతనివహంబులఁ గందుకకేలి సల్పుచు
న్మేనఁ దదబ్జపత్త్రములు నిండఁగ నంటిన నొప్పె నెంతయుం
దా నుపేంద్రుఁ డౌట నయనంబులు పెక్కులు దాల్చెనో యనన్. 34

తే. తనమనోవల్లభుని భుజాస్తంభ మూఁది, సలిలవిహరణ మొనరించె సత్యభామ
యలసవైఖరి వీచిదోలాంతరావి, హారసంగతనవరాజహంసి యనఁగ. 35

క. అవతంసితశైవల లై, వికలద్వేణు లయి కోకవిస్ఫుటకుచ లై
దివిషన్నది నాకపురీ, ధవలాక్షులలోన నన్యతమ యనఁ బొల్చెన్. 36

చ. పెరిఁగినహారరత్నముల పెల్లున నొక్కతెఁ దామ్రపర్ణి యై
నెరసినపోఁగ పెన్నెఱులనిగ్గున నొక్కెడ భానుకన్య యై

గురుకుచలిప్తమైననవకుంకుమ నొక్కఁడ శోణయై నభ
శ్చరనది యొప్పె దివ్యజలజాతముఖు ల్జలకేళి సల్పఁగన్. 37

చ. అలకలు నాసికామణియు నన్నవకోమలకుచద్వయంబుఁ గుం
డలములుఁ జంచలింప జతనంబున హస్తము లూఁది చీకుబం
తల దిగజాఱి రొండొరుకడం దరలాక్షులు దోఁచి వింట బిం
జలు గొన నేయు పుష్పశరుసంపెఁగవాలికతూపులో యనన్.

మ. బలివిధ్వంసియుఁ బెక్కుభంగులను రుత్పద్మాకరాంతంబునన్
సలిలక్రీడ యొనర్చి నిర్భరమదస్తంబేరమప్రక్రియన్
వెలసె న్సత్యయుఁ దాను మజ్జనవిభావిభ్రాంతకౌటిల్యకుం
తలసంక్రాంతనితంబలై దివిజకాంతారత్నము ల్గొల్వఁగన్. 39

తే. నెఱులఁ దడి యార్చి క్రొవ్విరు ల్దుఱిమి మేనఁ
గలపము లలంది తొడవు లంగములఁ బూని
కల్పవృక్షదుకూలాంశుకము లంగట్టి
రంగనలు మాధవునితోడి యాలుగు లనఁగ. 40

చ. జలరుహపత్త్రనేత్రుఁడును సత్యయుఁ దాను నవర్ఘ్యదివ్యభూ
షలు ధరియించి నిర్జరనిశాకరబింబముఖు ల్భజింపఁ ద
ద్బలపరిపంథిబాహుపరిపాలితమైనపురంబు సొచ్చె ని
శ్చలతరనేత్రపౌరజనసంతతి హర్మ్యము లెక్కి చూడఁగన్.

— సూర్యాస్తమయాదివర్ణనము. —

క. దినరా జత్తఱిఁ బంకజ, వనములఁ జరియించు కాంతివర్గము దానున్
వనధి జలకేళి సలుపఁగఁ, జనియె నన న్వారుణీదిశాతటిఁ బొల్చెన్. 42

తే. వేల్పుఁజిగురాకుఁబోఁడులవీఁగుచన్నుఁ, గవలపైఁ గుంకుమచ్ఛాయ గడలుకొలిపి
పసిఁడిగట్టున కొకవింత మిసిమి నించి, నెఱసెఁగడసావిమాదుసలితెఱపరోఁడ. 43

ఆ. వేల్పుగట్టుగవుల వెలువడి వడదేఱఁ, బదలువాఁకనీట జలక మాడి
వైజయంతహర్మ్యవలభినీడంబులఁ, గ్రందుకొనియెఁ గిన్నరద్వయములు. 44

క. ఘనసాంధ్యరాగవినతా, తనయగరుత్సమితికడిఁది తాఁకున ధర ప్రా
లినగగనఫణిఫణామణి, యన రవిమండలము పశ్చిమాంబుధిఁ గ్రుంకెన్. 45

మ. మరుదీశద్విపదానశోభ శిఖిధూమ్యారోచిఁ గీనాశకా
సరదేహప్రభ రాక్షసానిలతి కాంచద్దీధితి న్వారిధీ

శ్వరకేతుద్యుతి మాతరిశ్వహరణచ్ఛాయన్ ధనాధ్యక్షునీ
లరుచిన్ ధూర్జటికంఠకాంతిఁ దమముల్వ్యాపించె దిగ్భిత్తులన్.

మ. వనజశ్రీధనపశ్యతోహరుఁడు జీవంజీవజీవంబు ప
చ్చనివిల్కానికి మామ చల్వగని పశ్యత్ఫాలజూటాగ్రమో
హనరత్నంబు సుధాకరుం డపుడు ప్రాగద్రిస్థలీవీథి నొ
య్యనఁ దోఁచెంజెవియ త్తటీకషణలీలానీలశంఖాకృతిన్. 47

క. ఆరాత్రి సత్యఁ గూడి ము, రారి ముదం బెసఁగ వైజయంతమున మనో
భూరాజ్యసౌఖ్యనిద్రా, పారీణత నుండుచోఁ బ్రభాతం బయ్యెన్. 48

సీ. మొగుడుతమ్ములఁ జిక్కుముగ కేఁటియలుఁగులు, సడలిపోఁ జేయు విశల్యకరణి
కాలవశంబునఁ గడచన్న వాసర, శ్రీఁ గ్రమ్మఱించు సంజీవకరణి
రేయిను వాలునఁ బాయ లైవరథాంగ, తతుల హత్తించు సంధానకరణి
తిమిరంబుచే సొంపు సమసినదిశలకు, వన్నియ నొసఁగు సౌవర్ణకరణి

తే. మించుబీరెండయగ్నిఁ బుట్టించుసరణి, కలుషఘోరపయోరాశిఁ గడపుతరణి
తోఁచెఁ బ్రాచీమహీధరోత్తుంగసరణిఁ, బ్రాఁజదువుమానికంబులబరణి తరణి. 49

— పారిజాతాపహరణము. —

క. హరి యపుడు పారిజాతా, హరణోద్యోగమున నందనారామము ని
ర్భరగతిఁ జొచ్చె విహగవర, పరివృఢుపయి నెక్కి సత్యభామయుఁ దానున్. 50

చ. సకలసురైకవంద్యుఁ డగుచక్రధరుం డిదె నేఁడు దన్ను న
ర్వ్యికిఁ గొనపోవ వచ్చెనని వెక్కసమైన మనఃప్రభూతకా
తుకమునఁ బోలె సంభ్రమముతో నటియించె నభీష్టవస్తుదా
యకతరుచక్రవర్తి యపుడాతతవాతవిధూతశాఖమై

క. శౌరి యిది పారిజాతముఁ, గోరికఁ గొని చనుచు మనలఁ గొనిపోఁడని లో
గూరిన నివ్వగఁ దక్కిన, భూరుహములు మధురసాశ్రుపూరము నించెన్. 52

మ. సురలోకాభిమతప్రదానసమతాసూయన్ వెలెం గంపమ
స్తరుఁ డత్యుద్ధతిఁ బారిజాతధరణీజాతంబు గోవర్ధనో
ద్ధరణప్రశస్తమైన హస్తమున నుత్పాటించి లీలాగతిన్
గరుడస్కంధము మీఁద నిల్పి నిలిపెం గౌతూహలం బింతికిన్.

చ. జలరుహనాభుఁ డిట్లు రభసంబున నందనపారిజాతముం
బలిమిఁ బెకల్చి యెత్త విటపంబుల క్రేలు దుకూలపల్లవం
బుల వడిఁ బట్టి యీడ్చుఁ గొనిపోవఁగనీక పెనంగులీలఁగ
ల్పలతిక లెల్ల వల్లభలు ప్రాణవిభుం బెనఁబాయ నేర్తురే. 54

చ. గరుడుని రెక్కలంబొదము గాడ్పులసోఁకునఁ దక్క వేలుపుం
దరువులుఁ బెల్లగిల్లి గగనంబునఁ బోదన వెంటనంటి రా
నరిగెడుపారిజాత హరణాచరణవ్యసనైకలోలు నా
హరిఁ గని యడ్డమై పలికి రచ్చటినందనపాలురందఱున్. 55

చ. తగునె యదుప్రవీర ! యిటుధార్ష్ట్యము నీవొనరించి యీ మరు
న్నగము హరించి పంపనఁ జనన్ దివిజాగ్రణి దీని నిచ్చెద
క్కఁగ నిజకాంత కాకుసుమకోమలయాజ్ఞ భయంబువొందుఁ దేఁ
టిగములు దీనిచెంగట నటింపను నిందులతావిఁ గ్రోలఁగన్. 56

క. అట్టిసురతరువు నెటులఁగ, చుట్టపుమేలమునఁ గొంచు నరిగెదు మది నీ
కెట్టు జనియించె మరలం, బెట్టుము బలభేది విన్న మేలే నీకున్. 57

ఉ. నా విని సత్యభామ వదనంబున లేనగ పంకరింప నే
మే వచియింపఁ బూనుహృదయేశ్వరునిం గరసంజ్ఞ మాన్చి చ
న్నోరి వల జాఱుకొంగు సవరించుచు వీడినకొప్పుఁ బల్కు లిం
పై వెడ దోపుచుం బలికెఁ జెందొవచూపులు క్రేళ్ళు దాటఁగన్. 58

సీ. వినుఁడు సురేశ్వరువనపాలకులు ! వార్ధిఁ, బొడమినయీ దివ్యభూరుహమున
కింద్రాణి యెవ్వతె యింద్రుండు నెవ్వఁడు, తోడియుండెదరను గౌస్తుభము నెవ్వఁ
డక్షపుఁడై ధరియించె నతఁడె చేకొనఁగాక, లేకలేక యిది యేమి యొకరిసొమ్మొ
యిది నాదువిభునిచే నీపదార్థనగంబు, నొడియించుకొని యేఁగుచున్నదానఁ

తే. బలముకలదేని కేఁదా వీరపత్ని యేని, మీ శచీదేవి తనప్రాణేశుఁడైన
మఘవు నిటఁ బంపి సత్యభామావిధేయు, పలవ మరలంగఁ గొనుటె పో వాసితనము.

క. అని పలికినగర్వోక్తులు, విని వనపాలకులు చాల విస్మితు లగుచుం
జని చెప్పి రంతయును దా, రనిమిషపతికిం బులోమజాన్వితునకున్. 60

— యుద్ధోద్యోగము —

శా. ఆమాటల్విని పాకశాసనుఁడు రౌద్రాకారుఁడై పేర్చి యే
మేమీ కృష్ణుఁడు మందలో బలెనె తానింద్రద్రుమోత్పాటనం

బీఁపై నిచ్చటఁ జూపవచ్చె నిది మేలే తార్క్ష్యుఁ డైన న్మదీ
యూహాపోహ నిపాతమిట్టిదని యూహా తెల్పఁ డాయెం జుమీ.

మ. అని పౌలోమి మొగంబుఁ జూచి వినుమా యబ్జాస్య! నీకింతిమా
త్రేన విన్నంబడ నేల పోదు నిదె సత్యాగర్వభాగంబు ది
వ్యనగంబు న్విడిపించి వత్తునని సాహంకారుఁడై లేచి చ
య్యన శుద్ధాంతగృహంబు వెల్వడి సుధర్మాస్థానమధ్యస్థుఁడై.

ఉ. తానటె పారిజాతవసుధారుహముం గొనిపోవువాఁడు క
న్నావఁడు యాదవుండనుచుఁ గన్నులు వేయును జేవుఱింపవై
శ్వానర ధర్మదైత్యవర వారిధిపానిల యక్షనాయకే
శానుల దిక్కుఁ జూచి కులిశంబు కరంబునఁ బూఁచిపట్టినన్.

ఉ. శోణపరంపరాహతులఁ గూరిన వేదనతో సమస్తని
ర్మాణ భృతి ప్రణాశకరు మాధవునిం జెనకంగఁ బోవు గీ
ర్వాణులఁ బోకుఁడంచు మొఱవై చెనకోయన మ్రోసెనంతని
స్స్వాణము పాకశాసనుహజారమునం గదా నాభిశంసియై. 64

మ. అపుడాబద్ధఖలీనకాశ్వచయమై యందూపరిభ్రంశిత
ద్విపమై దివ్యరథాగ్రకేతుపటసంధత్తానిళత్రస్తమై
యపరాధూతభుజావలేపభటవీరాలాపమై జంభవై
రిపురం బంతయు మందరక్షుభితవార్ధింబోలె ఘూర్ణిల్లుచున్.

ఉ. నీయనుజన్ముఁడ న్సఖుఁడ నీ కని యింటికి వచ్చి జంభదై
తేయవిరోధిచే నపుడు తేజము లన్నియుఁ గాంచి చేసె న
న్యాయము పారిజాతహరణంబునఁ గృష్ణుఁడు మంచిచుట్టమా
రా యని పల్కఁగా జనపరంపరచే విని రెల్లవారలున్. 66

వ. అత్తఱిం దత్తఱంబునం దత్తడులం బల్లింపక యెప్పళంబున నెక్కంబోవువారును, కృష్ణుఁడు కృష్ణుఁడని పౌనఃపున్యంబు గాఁ బలుకుచు నే మేమి యెక్కడెక్కడనని యనుగవారికిఁ జెలిపిపడ నుడువం దడవు శేక పారిజాతంబు పారిజాతం బని పలుకుచు రణసంభ్రమంబునం బరిభ్రమించువారును, గణుకంపణ ముసల ముద్గర పరిఘ పరశ్వథంబులని మొను బహువిధప్రహరణాహరణ విపర్యాసంబున శస్త్రశాలాంతరంబునం గలహించువారును, మనుజాధిప చలితరథ మహిమరథమాంసాహన మకరాకరేశ మాతరిశ్వ మనుష్యధర్మచమూహేశ్వరులకు మానవుం డీ దగునే యనువారును, గత్తు లంకించువారును, రిత్త జంకించువారును, సంగడీలం జీరువారును, సంగరభీరులం గేరువారును,

వాహనంబులఁ దఱుమువారును సాహసంబుల నెఱపువారునై పీఠాశేషంబున రాజద్వారంబునం దొట్టి రయ్యవసరంబున. 67

తే. గలితశృంఖల లయ్యు నకాలనిద్ర, గనుగవలఁ గ్రాలఁ దవయంతఁ గదలవయ్యె
దారుణాధోరణప్రయత్నమునఁ గాని, నముచిమథనునిపీట శుండాలఘటలు 68

క. పారిఁబోరి సెగయుచు మ్రొగ్గుచు, ధరణిస్థలిఁ బొరలఁబడుచుఁ దలకొని శిక్షం
బొరసిన నయ్యు హయంబులు, భరయింపవు కొంతతడవు పల్యాణంబుల్. 69

ఉ. డాసె పులోమజన్మ నివటంకమునం దనమేన నీడను
ల్కాసమదృష్టిఁ జూచి కినుకం బ్రతివీరుఁడ! యంచు బ్రేపెబా
ణాసివిశేషనద్ధమై పదఁ దద్ధముఁ జేకొని వచ్చెఁ గల్పశా
ఖాసవపానమత్తుఁ డమృతాంధసుఁ డొక్కఁడు జన్యకేళికిన్.

తే. కారణము లేక యారికె నారి దెగిన, విడిచిపెట్టక రణరసావేశ మొదవఁ
బట్టి కోదండదండంబు పరిఘ గాఁగ, విసరుచును వచ్చె వేల్పొకఁడు వేల్పుఱేఁడు.

క. గొనయంబు నెక్కఁ ద్రోచిన, గనయంబున నెక్కకున్నఁ గ్రమ్మినతమకం
బున విల్లు విడిచి వేఱొక, యనిమిషభటు డనికి వెడలె నడిదముఁ గొనుచున్. 72

ఉ. పట్టఁదలంచె నేని పదపద్మయుగంబు వశంబు గాక లోఁ
బుట్టినబాష్పగద్గదికఁ బోవు మనంబు బలుం డెత్తి లేక పైఁ
జుట్టిన నెయ్యపుంబదనుచూపులచే పతి వెంట నంటి త
న్పట్టిక పట్టఁగా నొకసుపర్వుఁడు వచ్చె రణాభిలాషి యై. 73

క. సురవీరుఁ డొకఁడు పతిచే, దురమునకు ననుజ్ఞ వేఁడి తొల్లిట్ట్రయులుకం
జిర కాలదుర్లభం బగు, పరిరంభము గాంచి వెడలెఁ బ్రమదం బెసఁగన్. 74

చ. వను నసి నేయఁ బంపు ఖగనాథునిసోగపసిండిఱెక్కలం
ద్క్కవఁ గొని కర్ణపూరమునకు న్రభసంబునఁ దెత్తు నేను నీ
కని తన కడ్డమై నిలుచునచ్చరతొయ్యలి నూఱడించి పో
రునకు రయంబు వేల్పుఁగొమరుం డొకరుండు రుదండహస్తుఁడై.

ఉ. మానసవేగరథ్యములు మాతలిసారథికంబు నగ్రసం
స్థానితనీలనీరదపతాకము నైనరథంబుపై శచీ
జాని పులోమవృత్రబలజంభశరప్రవిఘాతకారణం
బైనతనూత్రమం దొడిగి సాహవదోహలమానసంబునన్.

సీ. గతి ద్రుమచ్ఛిలఁగ వేచుగాలిఁ ద్రావఁగఁ బాము, నిడిగ్రైవడిఁ గాలికడియ మమర
నల దేవమణికిఁ గావలి యుద్ధప్రహరి నా, గళమున ఘంటికావళులు మెఱయఁ
బన్నగాళికి నెదుర్పడ నెండికొక్కులు, ధరియించె ననఁగఁ బక్కెర నెలంగఁ
బారిజాతాహ్వతి ప్రభవరోష మనంగ, గతిరోధజనితఫూత్కృతులు నిగుడ

తే. ఖురముఖక్షుణ్ణ కాంచనక్షోణిరజము, పర్వ సంధ్యారుణేందుబింబంబుఁ బోలు
వాహకోత్తముఁ డైన రేసంతుఁ డమర, వల్లభుని మ్రోల నుచ్చైశ్శ్రవంబు నిలిచె

శా. చండస్థూలరదద్వయద్వయమహాస్తంభంబులం బూని యు
ద్దండస్ఫారపతాకికాసహితమై దానచ్ఛటాచిత్రవ
ద్గండాభోగవిశాలకుడ్యములచే గన్పట్టునద్దేవతా
శుండాలం బరుదెంచె సంగరరమాశుద్ధాంతసౌధంబనన్. 78

ఉ. ఏడుకరంబుల న్వరుస నెత్తిన సోమము శక్తి చాప శ
స్త్రీ డమరు స్రువ వ్యజన దివ్యమహాస్త్రరసాధనంబు లా
క్రీడితకాంతితో నిజశరీరరుచిం బచరింప వచ్చె న
య్యేడికరాచతత్తడిపయిన్ హుతవాహుఁ డుదగ్రమూర్తియై.

శా. బాహాసంభృతకాలదండజనితస్ఫారస్ఫులింగాళికిన్
న్నాహోద్యంబు ఘటించి కోపగసఘూర్ణన్నేత్రదీప్తుల్పయో
వాహాంతర్గతవైద్యుతప్రభల లేనం [illegible] హాగ్నిప
ద్వాహోత్తంసము నెక్కి పోరి కడరెన్ వైవస్వతుం డుద్ధతిన్.

శా. భీమాకారులు గామరూపధరు లాభీలక్రియాపారగో
ద్దాము ల్పణ్యాజను ల్భజింపఁ గుముదస్తంబేరమం బగ్రతో
భూమిం బల్లన గట్టి రా నసిరుచిస్ఫూర్తుల్ విజృంభింప సం
గ్రామేచ్ఛం బలెఁ [illegible] యేఁగె మనుజస్కంధాంతరారూఢుఁడై. 81

చ. మకర కుళీర కచ్ఛప సమానము లైనముఖంబుల న్భయా
నకగతి నుప్పతిల్లఁ గెలన న్నిజకింకర దైత్యదానవ
ప్రకరము గొల్వ బాహుశిఖరంబునఁ బాశము పూని వార్ధినా
యకుఁ [illegible] కేఁగుదెంచెఁ గలహంసతురంగరథాధిరూఢుఁడై. 82

ఉ. అంగసుగంధము ల్నిజభటాలిపథశ్రమముల్ హరింప ను
త్తుంగగదాపరిభ్రమవిధూతము లై ఘనము ల్దిగంతమా
తంగవిశాలకర్ణములఁ దార్కొని చామరలీలఁ జూప సా
రంగహయంబు నెక్కి సమరంబున కేఁగె సమీరుఁ డుద్ధతిన్.

క. సలకూబ ముణికింశులు, బలముల నడిపి ప నర్గపతి ధురగము పై
గళదళితచంద్రహాసో, జ్జ్వలితభుజుం డగుచు నడచె వాసవు ప్రోలన్. 84

ఉ. ఆననసీమఁ గ్రోధజనితారుణకాంతి ఫాలభాగ నే
త్రానలకీలలం బెనుపహస్తమున న్నిశితత్రిశూలముం
బూని నుదించి అంకె లిడుపోటుల గిబ్బల నెక్కి యీ
శానుఁడు వచ్చెఁ బావిమద సైన్యముతో రణకౌతుకంబునన్. 85

ఉ. ఆయుధగర్వితంబు లగునంజము లెత్తి పులోమకన్యకా
నాయక ! యేన యేనయని నాకనివాసులు మొక్కి సూరెలం
బాయక కొల్చి రా జగధపాలురతో నలనందనూనుఁ డా
హోయిటు సేయు సేయనుచు హాహామికంబులు మాఱుపల్కుచున్. 86

చ. హరిహయుఁ డాహరిం గెలుచు నాసయు మోసము నాక యీ
గతిం, బురి వెడలంగ నవ్విభుని ప్రోల మరుద్వసు విశ్వరు
ద్ర భా, స్వరతుషితాదిక త్రిదశవర్గము ముప్పదిమూఁడుకోటు
లు, మృగగతి నేఁగుదెంచె ఘనఘూర్ణ్వహగర్వము లుల్లసిల్లఁగన్. 87

శా. అర్వాగ్రోహణచాతురీవిలసవాహాంకారదుర్వారతన్
సర్వాంగీణము లైన మైమఱువులు న్వస్త్రీకృపాణంబులున్
గర్వాలాపవిడంబము ల్మెఱయ జోకం జిత్రసేనాదిగం
ధర్వుల్వాజిరీతిఁ దోడుసూపిరి పురద్వారప్రదేశంబునన్. 88

ఉ. హేమధరాధరంబు చలియింప వెసన్ బలుకోటిసంఖ్యలై
యామర సైన్యము ల్నడచునప్పుడ నంతసితోక్షవారణ
స్తోమ నిరోధ మందియును బోడనె దిక్కులు గప్పె నయ్యెడం
జామరవాయుసున్నములు సాంద్రహిరణ్మయభూపరాగముల్.

ఉ. దారుణభంగి నొండొకటి దాఁకెడు వస్త్రముఖంబుల న్ఘణా
త్కారము లుల్లసిల్ల బెడిదంబుగఁ బుట్టిన సందడిం బుగ
ద్వ్వరము నిర్గమించె మరి వల్లభు సేనలు భర్గజూడ కాం
తార ముఖంబున న్వేడలు దై వతిసింధుఝురంబులో యనన్.

శా. బాణద్వేణ్మథతాంబుధిధ్వసక శాపాణింధమానీకని
స్సాణస్వానభిదేలిమాద్రితట ! నిస్సామాన్యచాపాగమ
ద్రోణాచార్య ! సుకీసమూహవరణోద్యక్తాహితశ్రేణిని
శ్రేణీభూతకృపాణ ! మాంసలభుజా శేషాహిపత్యుద్ధరా ! 91


శా. వాజ్యారోహణనైపుణీసకల! దోర్వ్యాతంధయా రూఢస
ర్వజ్ఞ్యాచక్ర! రజస్తమశ్చయతమిస్రారూపజన్యాంగణ
ప్రాజ్యోద్దీతయశశ్శశాంక! దళితారాతిక్ష్మాపాలర
క్తాజ్యోదంచిదుదారశౌర్యహుతభుగ్వ్యాప్తాఖిలాశాంతరా!

క. చండతర మూరురాయర, గండమహాబిరుద! ఘాటి కారయవిచల
తొండపలి కొండవీటీ, మండలకటకేశసింధుమంధరకుధరా! 93

తోటకము

త్వరితాధరితానిలవాజినట, త్ఖురజోరరజోభరగూఢరవి
స్ఫురణా కరణాహకసూత్కృతిమ, ద్ద్విరదాకరదారణ వీరబలా! 94

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వరవరప్రసాదలబ్ధసారసార స్వతాభినంది నందిసింగయామాత్యపుత్త్రి కౌశికగోత్రపవిత్రసుజనవిధేయ తిమ్మయనామధేయ ప్రణీతం బైనపారిజాతాపహరణం బను మహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము.



పంచమాశ్వాసము



శ్రీవర్ణనీయ! తిరుమల, దేవీహృదయేశ! యమృతదీధితికులపా
రావారపారిజాత! ధరావలయశరణ్య! కృష్ణరాయవరేణ్యా! 1

తే. అవధరింపుము జనమేజయక్షితీశ, వరున కిట్లను నమ్మునివల్లభుండు
దైవసైన్యంబు లీరీతిఁ దరతరంబ, వెడలె మొన లేర్పరించి యుద్వేలవృత్తి. 2

— యుద్ధము. —

ఉ. వచ్చితి మింక నెందుఁ జనవచ్చు నొహో నిలు పారిజాతపా
టచ్చర! యంచు జంకెలు గడల్కొనఁ గృష్ణునిఁ జుట్టుముట్టి పై
యచ్చరసేన దాఁకినవు డచ్చట మేమని చెప్ప దిక్కులం
జిచ్చులు తూపుఁదండములు సింహరవంబులు నిండెనొక్కటన్.

ఉ. ఆకమలాయతాక్షి సమరావనిజాతము డించి సంభ్రమ
స్నాకపురీమహారథుల నవ్వుచుఁ గన్గొని యంగుళిత్రగో
ధాకలనంబుతో యదుపతంసుఁడు శార్ఙ్గనిబద్ధశేషని
ర్మోకనిచోళముం దిగిచె రోషనటద్భ్రుకుటీవిలాసుఁ డై. 4

క. తిగిచి శరాసన మెక్కిడిం, చి గుణధ్వని చేసి యంపశిరముల దొనలన్
బిగియించి తూపు లొక్కట, నిగిడింపఁ దొడంగె మరుదనీకినిమీఁదన్. 5

క. భిన్నాసురాస్త్రముల చవి, గన్న సురాహితశిలీముఖము లప్డు డనిలో
మున్నెఱుఁగనిసురవీరుల, క్రొన్నెత్తురుచవియు నెఱిఁగి క్రోలఁ దొడంగెన్. 6

ఉ. అమరహితంబు గోరి యసురాంగనల న్విదళించునట్టిమా
కమరుల ద్రుంపఁగావలసె నక్కట నేఁడని సిగ్గుఁ జెందుచుం
దమునఁ గఠోరశార్ఙ్గజనితప్రదరంబులు వైరిమర్మభే, దము
లొనరించి యుద్ధవసుధాస్థలిఁ గూడఁగఁ బాఱునయ్యెడన్. 7

సీ. హరిబాణలూనంబు లై వచ్చునమరాస్త్ర, ఖండము ల్వాల్చుఁ బక్షముల జడిసి
యమృతగంధాసక్త మగుచంచుపుటమున, వడి సింధురంబులఁ బొడిచి యెత్తు

నధిపుఁ జేసినఁ బాలునాళగంబులకంటె, మునుమున్న చని లక్ష్యములు దళించు భటులపై హరులపై బహురథాగ్రములపై నొక్కఁడయ్యును దోఁచుఁ బెక్కుగతుల

తే. నఖముఖంబుల నిటికి గంద్రలుగఁ జేయు, దివిజబిరుదధ్వజంబు లుద్రేకవృత్తి నిఖిలలోకాద్భుతావహానిర్నిరోధ, విక్రమస్ఫూర్తి ఖగరాజచక్రవర్తి. 8

తే. సర్వతోముఖ మయి పేర్చుశార్ఙ్గిబాణ, వర్షసమ్మర్దదుర్దినవ్యాప్తివలన నప్పు డెదిరించి పన్నిద్ద అహిమకిరణులుఁ, గానఁ బడలేక తేజోవిహీను లైరి. 9

కం. చుక్కలరాణివాహనముల సోయగపుంజముదోయిత్రొక్కున జిక్కన యైనయక్కయదుసింహుఁడు బాణపరంపరాహతిన్, వ్రక్కలు సేయఁగాఁ బురుధిరంబునఁదోఁగుచు రేవెలుంగు గెం పెక్కినచాయనభ్యుదయమేదియఁ జాల్చెరణాంగణంబునన్.

తే. చోద్య మప్పుడు భవరోగవైద్యుఁ డైన, యంబుజోదరు డాసినయంతమాత్ర నపగతాసాధ్యగదుఁ డయ్యె యక్షభర్త, పారిరి రుద్రులు నిర్ముక్తశూలు లైరి. 11

సీ. నిర్భగ్నశృంగుఁడై నిజవాహనముఁదాను, వైవస్వతుఁడు లాఘవంబు నొందె దళితశాతకృపాణదంష్ట్రమై నైరృతి, భుజభుజంగస్వామి పాల్లుపోయె నిర్ధూతహేతియై నిలువు నీలుగ నగ్ని, దేవుండు నిర్వాణతేజుఁ డయ్యె భయపలాయనవేళ బవమానునకు నాత్మ జవసత్త్వములకల్మి సఫల మయ్యె

తే. వరుణునకు డాఁగికొనఁ జోటు వలఁతి యగుట, నుదధినాయకభావంబు నుపకరించె జలరుహోదరసవ్యాపసవ్యముక్త, నిష్ఠురాస్త్రంబు లొండొండ నగుడునపుడు. 12

వ. మఱియు నమ్మధుమథను సముద్దండ దోర్దండ మండలీకృత శార్ఙ్గకోదండ నిర్ముక్త నిర్భర క్రూర నారాచధారా నిపాతంబున గవాక్షితవక్షు లగుయక్షులును, జక్ర నిర్వక్రవిక్రమక్రీడలం బరిచ్ఛిన్నకర్ణనాసాధరు లగువిద్యాధరులును, కౌమోదకీ ప్రహారంబులం జూర్ణీకృతశిరోమధ్యు లగుసాధ్యులను, నందకాసిధారావిదారణంబునం బ్రత్యవయవశిథిలితానువిద్ధు లగుసిద్ధులును, పతంగపుంగవ పక్షవిక్షేపణాహతిం దూలి జర్జరు లగునిర్జరులును, ధైర్యంబులతోడన కంకటంబులు వ్రస్సినం జాలుఁ బదనంబు నొంది సాధ్వసోద్రేకంబున భద్రదంతావళంబుల డిగ్గ నుఱికి మేరుశిఖరంబులు వ్రాఁకియు రథ్యసారథిసహితంబుగా శతాంగంబులం పాడిపాడియైనం జోర మఱు వెలుంగక మాతంగశవంబుల క్రిందనీఁగియుభగ్నచరణంబు లై తలకెడ వుగంద్రెళ్లిన తురంగకళేబరంబులం గౌఁగిలించుకొని నిర్జీవులనుంబోలె వ్రస్సు మిక్కనకిపక్కెరలు పైఁ ద్రోచుకొనియును సంత్యక్తహేతివర్గంబును సర్వతశ్రవథా

వనమార్గంబును బ్రవర్తితప్రార్థనాలాపంబును బరిధావమానకేకికలాపంబునుం గాc గాందిశీకత్వంబునొంది తిరుగుడు వడి పాంచజన్యఘోషంబు మున్నుగాదిగంతంబు లంటంబఱచుటయుc, బ్రహారమూర్ఛాపరవశు లగుజయంతనలకూబరచిత్రసేనాదులం గినకకమల దళపుటానీయమానంబు లగునభ్రగంగాపానీయంబుల సేదదేర్చి ఫలకగర్భంబులకుం దార్చి నిజనివాసంబులకుం జేర్చికొను నాప్తసేవకవర్గంబుల వలనను, విలూనదండంబులై పడిన ధవళచ్ఛత్త్రంబులc బ్రఫుల్లపుండరీకంబు లని పరిభ్రాంతి నొడియ నట్టాడుచు నిపాతితవరణంబై నింగిc బేరెంబు వాఱు వాహవహంసంబువలనను, మేదురమేదపంకసంకులంబులగు రుధిరపల్వలంబులుదఱిసి మజ్జనక్రీడాపరాయణంబై చండి వడి కదలమిం గృతాంతుcడు విడిచిపోయిన జిఱకొట్టుచుc దిరుగుమత్తేభులాయంబువలనను, మూర్ఛితక్షపాకరమండలనిర్గతంబై నిర్గళితశృంగం బగులాంఛనమృగంబుం గురంగీశంకం దఱిమికొని వెనువెంటం దిరుగు పలాయితపవమానవిముక్తకురంగంబు వలనను, వైనతేయచరణనఖముఖాఘాతనిపాతితంబులై గణధూళిధూసరితంబు లగురుద్రజటామండల శశిఖండఖండంబులc గర్ణపూరంబులుగా నిడుకొను వేడుకం గూడ నొండొరులc గడవం గెరికొను బేతాళబాలికాజనంబులవలనను, గదనరంగంబభిరామంబయ్యె నయ్యవసరంబున.

చ. హరిహయుcడుగ్రహోజ్జ్వలితుcడై యఱిcబాఱుదిశాధినాథులన్.
దిరుగుcడుపోకుపోకుcడనితిట్టి యదల్చి నవోదయత్పరో
ధరమునలంకరించు తనధన్వముధిజ్యము చేసి గోత్రభి
త్కరముగ బాహు లెత్తి తమకంబున సేనకుc జేయివీచినన్.

క. గిరితటముc దాcకి తిరిగెడు, తరంగిణియుంబోలె దేవతాపతియాజ్ఞన్
మరలి వియచ్చరవాహిని, మురహరునిం బొదివి ఘోరముగc బోరునెడన్. 15

ఉ. తింగనుబ్రోcతప్రోcగుచును టెక్కెలపాములు వోలెc గ్రొం
చే సింగిణివింట వెల్లిగొనుచిత్రశరంబులు సూతు నొంచి ర
థ్యాంగకము ల్దళించుచు నిజావయవంబులు దూల్చ దేవతా
పుంగవుc డోసరించుటయు బోరనవద్దముసొచ్చె సైన్యముల్.

మ. మది నొక్కించుక శంక లేక సమరోన్మాదంబునం జేర్చి చె
ట్టిద మైc దాcకినదేవతారథికకోటిం గిట్టి తూలించె ను
న్మదవేదండఘటాతమశ్చయవిశంమున్యంబుc దత్సైన్యముల్
గదచే శార్ఙముచే రథాంగకముచేc గంసారిహింసారతిన్. 17

ఉ. సైనికు లెల్ల నంత గణసన్నహానం బెడలించి పాతిన
స్నానయము నచ్ఛలంబు మదినాటుకొనంగఁ గపోలమండలీ
దానమిళద్ద్విరేఫనినదంబులఘీంకృతి సందడింప వె
ల్లేనుఁగుమీఁదడీకొలిపి యింద్రుఁడు పేంద్రునిఁదాఁకెనుద్ధతిన్.

కం. పురరాగతుఁ డగుమఘవునిఁ, గనుఁగొని తనప్రోలనున్న కామిని నెమ్మో
మున దృష్టి నిలిపి మురమ, ర్దనుఁ డిట్లను హాసగర్భిత క్రోధోక్తిన్. 19

ఉ. అచ్చరలేమ లెల్ల నగ నాహవభూస్థలిఁ దానుఁ దోడుగా
వచ్చినతద్దిశాధిపతివర్గములుం దల లూడఁ బాఱియు
న్మ్రచ్చటులాస్త్రఘట్టన మనంబున నెంచక నానగండ యై
వచ్చినవాఁడు చూచితివె వాసవునిం గమలాయతేక్షణా!

ఉ. చూడుము నన్నునంచు మధుసూదనుఁ డమ్మురిఁబోసితద్భుజా
క్రోడము గాఁడ నేసిన నకుంఠితుఁడై సురరాజు కృష్ణు ని
రేడుశరంబుల న్ఖగకులేశ్వరు ముప్పదిరెంట నేసెఁ దే
ర్వాడి తదన్యదిక్పతులు గ్రక్కున గంధగజాధిరూఢులై.

చ. అనలుఁడు రెండు మూఁడు యముఁ డాసురనాథుఁడు నాలు
గైదు తో, యనిధిపుఁ డాఱు గంధవహుఁ డగ్ధపుఁడేడుమ
హేశుఁ డెన్మిదిన్, ఘనవిశిఖంబు లేసు మురఘస్మరుఁ డన్ని
యుఁ ద్రుంచి శార్ఙ్గసం, జనితమహోగ్రభల్లముల జర్జరితాంగులఁ జేసె నందఱన్.

ఆ. వేల్పుప్రమాఱియందు వేడుకపడుమూర్కి, సతులకోర్కి చీర్పఁ జాలి యపుడు
హరియు హరియుఁ బోరి రన్యోన్యజయకాంక్ష, నసురజీవితాపహాశుగముల. 23

క. మురహరబలహరు లిట్లోం, డొరుతూపులఁ గప్పఁబడుట నోదవించిరి త
మ్మిరువురఁ గనుఁగొనఁ దివిచెడు, గరుడోరగముఖులకోరికను విఘ్నంబుల్. 24

చ. అలుఁగుల దట్టమై పొడమునగ్నికణంబులు సోఁకి పైగలుల్
వ్రాలిసియుఁదొంటివేగముడివోక క్రమంబున నొండొకంట్రిబిం
జలుగొని త్రోచికొంచుశరసంఘములత్త్యముదాఁకువిస్మితా
ఖిలసురసిద్ధసాధ్యముగఁగృష్ణుఁడు జిష్ణుఁడుఁబోరసయ్యెడన్.

తే. ఘోరముగ మింటఁ బందిరి గొని జగంబు, నంధముగఁ జేయునిరుపురయంపగములు
నొండొకటి దాఁకి త్రొమ్మంట లొదవి తామ,చూర్ణమైపోవముదమయ్యెఁజూపఱకును.

కం. అలనాఁటినన్ను మఱచితె, నిలు నిలుమీ తగినయాజ్ఞ నీ కిదె యుంచుం
బులుఁగుల లేని మహేంద్రుం, దలఁగలపెనుగూఁటఁ జిక్కునట్టుగ నేసెన్. 27

మ. అలుకం గంసవిభేది నందకముచే నయ్యస్త్రము ల్దుంచి వే
బలుదూపు ల్దృఢముష్టిఁ గూర్చి బలభిద్భద్రేభకుంభంబు వ
క్కలుగా నేసినఁ బోనఁ దొరఁగె ముక్తాశ్రేణి పైపై హిమా
చలశృంగావతరన్నభశ్చరధునీచంచత్ప్రవాహాకృతిన్. 28

చ. ఇతని కితండె సాటి యగు నీతని కీతఁడె సాటి వచ్చు నొం
డ్లితరులు వీరిఁ బోలఁగలరే యను చారణసిద్ధసాధ్యసం
స్తుతులు సెలంగ నారణము చూచి రణాశనమౌని నింగిపైఁ
గుతుకరసాతిరేకమునఁ గుంచియ వీచి నటించె నయ్యెడన్.

సీ. కినిసి బిడౌజుఁ డాగ్నేయాస్త్ర మడరింప, నది శార్ఙ్గి తేజంబునందు డించెఁ
గనలి వృద్ధశ్రవుం డనిలాస్త్ర మేసిన, నది యదూద్వహునూర్పునందు డించె
నలిగి బలారి సౌరాస్త్రంబు నిగిడింప, నది శౌరివలచూడ్కియందు డించె
నడరి యింద్రుండు బ్రహ్మాస్త్రంబు పయి గొల్ప, నది మురాంతకునాభియందు డించెఁ
ఆ. పాకదమనము క్తపాశుపతాస్త్రంబు, హరినిజార్ధతనువునందు డించె
నేమి సేయవచ్చు నీశ్వరుం డఖిలాత్ముఁ, డతని గెల్వఁ దనకు నలవి యగునె. 30

చ. తటిఁగొని యంతలోన ఘనదైత్యహరుండు మహేంద్రుశింజినిం
గొలవెలతూపునం దునిమి క్రూరతరం బగుభల్ల మొక్కటి
న్నతికినఁ గూలెఁ దద్ఘనఘనాఘనకల్పిత మైన తెక్కియం
బొలుచు నోరుగాలి మొదలూడఁగఁ గూలెడు గ్రానికైవడిన్.

శా. భగ్నభ్రూకుటిదుర్ముఖుం డగుచు నాస్ఫోటించుచు న్లోనిరో
షాగ్ని జ్వాలలు బాహ్యనిర్గతము లైనట్లుత్కటారుణ్యని
ర్మగ్నంబై కనుపట్టులోచనసహస్రం బొప్ప మౌర్వీలతా
భగ్నం బైనశరాసము న్విడిచి జంభద్వేషి యత్యుగ్రతన్.

చ. కులవసుధాధరావలికిఁ గుంటితనం బొదవించె నెద్ది యా
బలితపుఁ గైదువుం గొని సుపర్వకులాగ్రణి వేయుఁగన్నులం
దలకొని కౌసుంభ స్తబకితం బగు శౌరియురంబు సూచిన
న్జలజదళోదరోదకము చాడ్పున నల్లలనాడె లోకముల్. 33

ఉ. వీరుఁడ వౌదు దీనిపలు వ్రేటున కోరిచి నిల్చితేని యం
భోరుహనాభ! యంచు సురపుంగవుఁ డప్పుడు లోకభీకరా
కారత నిల్చి భీతిపరికంపితులై సుర లూహ లేది హా
హారవము ల్ఘటింపఁ గులిశాయుధరాజము బూఁచి వైచినన్.

మహాస్రగ్ధర —
శతధారాజాయమానజ్వలన ముఖశిఖాచ్ఛాదితాభ్రస్థలంబై
వితతాఖిలధ్వని శ్రీవిలసదబధిరోద్విగ్నదిగ్వారణంబై
కృతలోకాలోకముఖ్యాఖిలగిరిచలనక్షిప్తభూమండలంబై
పతయాళుద్వాదశాత్మప్రఖరతరకరోపమ్యమై యేఁగుదేరన్.

మ. కని నెమ్మోమునఁ జిన్నన వ్వొలయఁగం గంసారి నిశ్శంకఁ దా
ర్క్ష్యుని నడ్డంబుగఁ ద్రిప్పివేగ రవితేజోదుస్సహస్ఫూర్తిమైఁ
దను డాయ న్నతకోటిఁ గేల శతపత్రక్రీడఁ బట్టెం గటా
క్షనిరీక్షాగతి నందకత్సరుకిణాంకం బైనహస్తంబునన్. 36

సీ. తలలు వీడంగ విద్యాధరు లఱచిరి, గ్రగ్గులకాండ్రైరి ఖచరవరులు
చట్టుపైపోక లై చనిరి గంధర్వులు, గరుడులు పంచబంగాళ మైరి
కన్నదిగతి గాఁగ గిన్నరు లరిగిరి, పన్నగేంద్రులు పటాపంచ లైరి
పోయినపోక లై పోయిరి సిద్ధులు, దిక్కామొగము లైరి దిగధిపతులు

తే. హరిహయత్రాణనాయత్తు లగుచు వచ్చి, మునులు సంప్రార్థనావచోముఖరు లైరి
పూని తనమీఁద వచ్చుదంభోళి నిట్లు, పంకజోదరుఁ డొడిసి చేపట్టుటయును. 37

ఉ. ముందలపట్టినట్లు తనముఖ్యతరాస్త్రము గొన్న దేవకీ
నందనుఁ జూచి సాధ్వసము నావయుఁ గ్రమ్మఁ గరీంద్రు డిగ్గి సం
క్రందనుఁ డో ముకుంద! మురఘస్మర! యే నపరాధి నంచు వే
ముందఱ వచ్చి సాఁగఁబడి మ్రొక్కెను శౌరికృపార్ద్రచిత్తుఁడై.

ఉ. లెమ్ము సురేంద్ర! నీవలన లే దొకతప్పును నీకుఱుంద లే
కొమ్మ నదవ్యభూరుహముఁ గోరినఁ దెచ్చితిఁ గాని కొమ్మనీ
సొమ్మని వజ్రి నిచ్చి మధుసూదనుఁ డాతఁడు వీఁ దలంచినం
గ్రమ్మఱ మ్రొక్కె వాసవుఁడు కందళితప్రమదాంతరంగుఁడై.

ఉ. సొమ్మన నెద్ది యేవనఁగ సొమ్మన కెవ్వఁడఁ గర్తవీవు నీ
సొమ్మఖిలప్రపంచమును శూరకులంబు నలంకరించునీ
వమ్మహి నుండునంతకు ననన్యదురాపము పారిజాతభూ
జమ్మును నుండునన్న వికసన్ముఖుఁడై హరి వీడుకొల్పుచున్.

శా. గంధర్వోరగసిద్ధసాధ్యవరులం గారుణ్యదృష్టిక్రియా
సంధానంబున వీడుకొల్పి సురభూజంబు న్వతి. న్వాహన

స్కంధాగ్రంబున నుంచి విక్రమకళా సంలబ్ధతత్ప్రేయసీ
సంఘాసిక్తఁ గృతార్థుఁడై మఱలెనిచ్చ స్వేచ్ఛాలుప్పొంగఁగన్.

ఉ. వాసవుతోడి కయ్యమున వార్తలు చెప్పుచు మోముదమ్మి ను
ల్లాసము మందహాసముఁ దొలంకఁగ వేలుపుఁ బ్రామానిపూవులం
జేసిన సొమ్ములంగములఁ జేర్చి వధూమణి నాదరించుచున్
వాసుకిభోగతల్పుఁడు సువర్ణగిరీంద్రము దాఁటెఁ జయ్యనన్.

— శ్రీకృష్ణుఁడు పారిజాతముతో నిజనగరికేతెంచుట —

చ. కనకగిరీంద్రముం గడచి గ్రక్కున రైవతకాద్రిపొంత ని
ల్చిన యదువృష్ణిభోజనృపసింహులు సేనలతోడఁ దన్నెదు
ర్కొన్న నగరంబుఁ జొచ్చె మణిగోపురసంస్థితపౌరభామినీ
జనములు సేసముత్తెములు చల్లఁగ నుల్లసితాంతరంగుఁడై.

తే. పురబహిర్ద్వారములు దాఁటి భుజగశాయి, రాజమార్గంబు దఱియ హేరాళమగుచు
బుగులుకొనియెను నామోదపూర్వకములు, పారిజాత మహీజాత పరిమళములు. 44

ఉ. ఆమహీజాతముం గనినయంతటిలో ధనధాన్య రాశితో
సానుజ ఘోటికా మహిత శాలలతో మణిసౌధపంక్తితో
గోమహిషీ శతాంగ భట కోటులతో మణిభూషణాలితోఁ
దామరతంపరై తనరెఁ దత్పురిఁ గింపచగేహవాటికల్. 45

మ. చెరసెన్మైన నిగిడ్చినట్లు వళు లుబ్బెన్దుర్బలాంగంబు లం
కురము ల్వాపె రదంబు లంఘ్రుల వడంకు ల్దీఱె వాలాతులై
కరజంబు ల్సగిరించెఁ గేశవితతు ల్దప్పారె వృద్ధాలికిన్
మరలం బ్రాయము వచ్చెఁ దత్తరుచలన్మందానిలాసంగతిన్.

క. విన నేర్చిరి బధిరులు గనఁ, గొన నేర్చిరి యంధకులు లఘుత్వము మీఱన్
జన నేర్చిరి వికలాంగకు, లనిమిషతరుకుసుమసౌరభావేశమునన్. 47

క. విస్మయముగ నగరి మును, ఘస్మరుఁడు నికేతనప్రఘాణమున భుజం
గస్మరహరవాహము డిగి, సస్మితముఖుఁ డగుచు నరిగె సమ్మోదమునన్. 48

సీ. పరభక్తి దేవకీవసుదేవులకు మ్రొక్కి, బలభద్రునకు నట్ల ప్రణతి సేసి
గురుపురోహిత బంధుకోటికి వినయంబు, గావించి మిత్త్రులఁ గౌఁగిలించి
సుత సోదరామాత్యతతినతు ల్గయికొన, యాప్తవర్గంబుల నాదరించి
గారవంబునఁ బెక్కుగతుల మన్నించుచు, వినతాతనూభవు వీడుకొలిపి

తే. ప్రేయసియుఁ దానుఁ గూడి తదీయమంది
రమున కేఁగి సుఖాలాపరచన మెఱయఁ
బ్రతిన వచ్చెఁ గదా యిదె పారిజాత
మనుచు నర్పింప నద్దేవి హర్షమంది. 49

— పారిజాతప్రతిష్ఠ. —

తే. ప్రాణవిభుఁ డెక్కుమాఱులు ప్రస్తుతించి
మందిరారామవాటికామధ్యసీమ
దివిజభూమీరుహంబుఁ బ్రతిష్ఠ సేసి
యర్ఘ్య పూజన మొనరించె ననుదినంబు. 50

వ. సతులంట ప్రాణనాథులంట సారెకు నైక్యము లైనమోహాసం
గతులంట యేమి చెప్ప బలభుస్మరుఁ బోర జయించి కల్పక
క్షితిరుహము న్నిజేశ్వరికిఁ గృష్ణుఁడు దానిటఁ దెచ్చె నంచు సం
స్తుతులొనరించి రొండొరులతో సవతుల్పదియాఱువేవురున్. 51

సీ. విరివిగా నొకవేళఁ బెరిగి మీఁదికి నెల్ల
నిజశీతలచ్ఛాయ నిగుడఁజేయుఁ
చిన్నగా నొకవేళఁ బెనువ్రేలియంత యై
చూడ్కుల కెంతయు వేడ్క సేయు
వింతగా నొకవేళ వివిధభూరుహపుష్ప
సురభిగంధంబుల సోడుమాటు
వేర్వేఱ నొకవేళ వికచకాంచనరత్న
పరిపక్వఫలములఁ బరిణమించు
తే. నభిలషించినరూపంబు నభినయించు
నుల్లమునఁ గోఱుకోరిక లెల్ల నొసఁగు
సత్యభామాగృహారామనిత్య మైన
పారిజాతంబు విస్మయాపాది యగుచు.

— నారదాగమనము. —

వ. ఇవ్విధంబున నభీష్టఫలసిద్ధిసంతోషితస్వాంతులును నిఖిలలోకైకసంస్తూయమాన
మహామహిమోదాత్తులు నై నిరంతరసౌఖ్యవర్ధిష్ణు, లగు నాసత్యాకృష్ణులను జూచు
వేడుకం గ్రమ్మఱ నొక్కనాడు నిజతనుప్రభావాపహాసితశారదనీరదుం డగు నారదుం

డరుగుడెంచి యాదంపతులు సేయు సత్కారంబులం బరితుష్టి నొంది సుఖోపవి
ష్టుండై యిష్టాలాపసమయంబున నుల్లసితముఖారవిందుండగుచు నయ్యంబుజవదనం
గనుంగొని. 53

తే. హేమనిభగాత్రి! నీభాగ్య మేమి చెప్ప
జిష్ణుభూజంబు నీపెట్టు చెట్టు జేసి
సవతులన కాదు త్రిభువనేశ్వరి యనంగఁ
బొలుచుపౌలోమి గెలిచితి వలఘుమహిమ.

చ. అతులిత తావకీన మహిమాతిశయోచిత మైనపుణ్యక
ప్రతతి మొనరింపగా వలయు వారిజలోచన నీవు నయ్యరుం
ధతియును గౌరియు న్శచియుఁ దత్పరబుద్ధి నొనర్చువేళఁ జా
చితము నుతద్విధం బెఱుఁగఁ జెప్పెదనే నిపు డానుపూర్విగన్ 55

చ. తెలతెలవాఱ మౌననియతి న్నదికిం జని తీర్థమాడి ని
ర్మలవసనంబు గట్టి నవరత్నవిభూషణము ల్ధరించి మైఁ
గలప మలంది క్రొమ్ముడిని గమ్మవిరు ల్సవరించి యుత్తమా
మలకును నాత్మభర్తకు నమస్కృతి సేసి తదీయసమ్మతిన్. 56

చ. కువలయనేత్రి తోఁటితనకోపము గర్వము మత్సరంబు మా
ని వినయముం బ్రమోదమును నిండి తొలంకెడు నెమ్మనంబున
న్సవతులయిండ్లకెల్లఁ దొలునాఁడు క్రమంబున నేఁగి తద్వ్రతో
త్సవమున కామతించి యతిసంభ్రమలీలలఁ దోడితే దగున్. 57

చ. దినదిన మట్లు తత్పరమతిం బదిసేవురు పేరఁటాండ్ర క
ర్చన లొనరించి సారఘనసారసుగంధములు న్విచిత్రసూ
తనపటరత్నభూషణవితానము లిచ్చుచు వేడ్క జైత్రశు
ద్ధనవమి యాదిగా నెల వ్రతంబొనరించినయంతమీఁదటన్. 58

మ. పరమాచారధురీణు నధ్యయనసంపన్ను న్మృభాకారు శా
స్త్రరహస్యజ్ఞు విశిష్టవంశజుఁ బ్రశాంతస్వాంతు సద్వృద్ధయా
పరతంత్రున్విదితాత్మభూసురవరుం బ్రార్థించి యాచార్యుఁ గా
వరశాక్షి! నియమింపఁగాఁదగు వ్రతోద్యాపక్రియావేళనన్. 59

శా. ఆరీతి న్నియమించి యావలను మద్యద్దంతివాహావళు
ల్భూరిరత్నచయంబు బన్నగనవరత్నశ్రేణి గోభూవళీ

వారంబు లన ధాన్యసంతతి రసవ్రాతంబు గర్పూరక
స్తూరీపంకము దాగురు క్రముక రాసులాకొటిసంఖ్యాకముల్. 60

శా. ఏతద్వస్తు పదక్షిణాకముగ నాత్మేశున్సరాసీకవా
స్వీతుంగాఁ దగ ధారవోసిద్విజుఁ జేయే యర్థము ల్వేడినం
జేతఃప్రీతగ నిచ్చి క్రమ్మఱఁబతిం జేకొంట యుక్తంబు వి
ఖ్యాతంబై తనరారు నీవ్రతము సాకల్యంబు గాఁజేసినన్. 61

క. ధన కనక వస్తుసమితియుఁ
దనయసమృద్ధియును గల్గి తానుం బతియున్
మనమున నలిగొలు తెలుగక
యనితరసులభైకసుఖము లందుదు రనుచున్.

— పుణ్యకవ్రతము. —

క. నారదుఁడు పుణ్యకవ్రత
మారూఢిగ నెఱుఁగఁ జెప్ప నవహితమతి యై
కోరిక లిగురొత్తగఁ ద
త్ప్రారంభ మొనర్చ సత్య దవుని యనుజ్ఞన్. 63

సీ. యదు వృష్ణి కుకుర భోజాంధ కాదికము గా
నాత్మకీయం బైనయాప్తగణము
సంబంధు లైనభీష్మకమహీశాదులు
పదియాఱు వేలభూపతులకులము
పాండవ కౌరవ పాంచాలు రాదిగాఁ
బరమహితం బైన బంధుసమితి
నందాదిగోపాలబృందంబు మఱియును
నెయ్యు రై వర్తించునృపచయంబు

తే. వారివారలచుట్టము లారిసఖులు,
గా జగంబునఁ గల్గిన రాజలోక
మెంత యంతయు సకుటుంబ మేగుదెంచె
బుణ్యకాఖ్యవ్రతోత్సవాభ్యుదయమునకు. 64

క. నగముల నదులఁ బయోధుల
దిగంతములఁ గానసముల దీవుల మఱియుం

దగు నెసలఁ బుణ్యకవ్రత
జగదుత్సవమునకు వచ్చె సంభారంబుల్. 65

తే. అసురహరునాజ్ఞ రైవతకాద్రిప్రాంత
విస్మయము గాఁగ నిర్మించె విశ్వకర్మ
యాత్మనిర్మాణచాతురి కవధి గాఁగ
మణిమయోజ్జ్వల మగు దానమంటపంబు 66

సీ. చూడ్కికి క్రేఁక మై సురవిమానముల చే
గగనమార్గం బెల్ల గ్రందుకొనియె
మనుజనాయక వరమకుటాగ్రమణుల చే
దిగ్భిత్తు లధిక చిత్రితము లయ్యె
నాహూతులైన మహామునీశ్వరుల చే
బోడవడ దయ్యె భూభువనతలము
సందర్శనాయాత జనభరంబునఁ గ్రింద
భుగ్నస్ఫటం బయ్యె భుజగిభర్త

తే. సముదితబహుముఖ ముఖర తూర్యముల వలనఁ
బద్మజాండంబు ఘోషసంభరిత మయ్యె
సకలలోక మహైశ్వర్యజనక మయిన
పుణ్యకాఖ్యమహోత్సవాభ్యుదయమునను. 67

ఉ. దానవభేది సత్యయును దాను యథోచితవృత్తి మంగళ
స్నాన మొనర్చి శుభ్రవసనంబులు గట్టి యనర్ఘరత్న భూ
షానివహంబు పూని హరిచందనచర్చ వహించి వృద్ధస
భ్యానుమతి న్సులగ్నమున నావ్రతదీక్ష వహించె నయ్యెడన్. 68

క. ప్రతికల్పోచిత దాన
ప్రతిగ్రహార్హముగ నిఖిలపరిషదనుజ్ఞం
గృతనిశ్చయుఁడై సవినయ
మతిచే సన్మతిలఁ జేసె నారదమౌనిన్. 69

సీ. మదవతీకరయుక్త మణికుంభసంభృత
సౌరభోదకముల జలక మార్చి,

హిమధామకిరణవిభ్రమ విడంబితశుభ్ర
కౌశేయయుగళంబు గట్ట నిచ్చి
ఘనసార మృగమద గంధ బంధుర మైన
గంధసారము మేన గలయ నలది
విస్ఫురిత పరిమళ ప్రసవమాల్యంబులు
ఘనజటాజూటంబు మునుగ జుట్టి

తే. లలితమణిమయ భూషణావళులు దొడిగి
యిష్టరాజోపచార సంతుష్టి జేసి
ఋత్విజులఁగాఁగ ధాన్యాదిఋషుల నిలిపి
వారిఁ బూజించెసకలోత్సవంబు మెఱయ

శా. భద్రేభంబులమీఁద నెక్కి వెనుకం బ్రద్యుమ్నుఁడై వేడ్క సౌ
భద్రాదుల్వెన ధర్మజప్రముఖభూపశ్రేణితో శౌరి తూ
ర్యద్రాఘిష్ఠరవంబు లుప్పతిలఁ జేర న్వచ్చె సంపన్ననా
నాద్రవ్యం బగు దానమంటపము నంతస్సంభృతానందుడై 71

ఉ. ద్రోపదియు న్సుభద్రయును దోఁజనుదే విభవాగతాన్యపృ
థ్వీవరకామినీమణులు వేడ్క భజింపగ సత్యభామ ము
క్తావిబద్ధపంజరయుతం బగుపల్లకి యెక్కి వచ్చె వృ
దావిసరంబు మున్నుగ వ్రతప్రతిపాదనసావధాన యై

— వ్రతదానములు. —

చ. జలజముహాప త్త్రినేత్ర మునిసత్తమవృద్ధనువాసినీజనం
బులు వెను వెంటరాఁ జని ప్రభుత్వముతో వ్రతదానమంటప
స్థలమున నర్చితంబగువదాన్యమహీమహా సార్వభౌమమున్
వలగొని వచ్చి దేవమునివర్యున కిచ్చె యథోచితార్చనల్.

చ. సతులు పదారువేవురును సంగడి రావదనాంబుజంబునం
గృతకవికాస మచ్చుపడ కృష్ణునిపట్టపుదేవి యిందిరా
ప్రతినిధి రుక్మిణీరమణి రాఁ దగ వౌ నని వచ్చెఁ బుణ్యక
వ్రతము గనుంగొనం గములరాగమణీ శిబికాధిరూఢయై. 4

వ. అట్టిమైన నమ్మహోత్సవ దానోచితంబుగా వేర్వేఱ నేర్పరింపంబడు సాలంకారధేను
సహస్రంబులు నిడు వను నిజవత్సంబులం బిలుచునంభారవంబులవలనఁ, బ్రతిత్ర

కంబు పర్వతంబులుగాఁ గల్పింపఁబడుకనక రజత తామ్ర కాంస్యాదిలోహంబులుం పద్మరాగ ప్రవాళ హరినీల మౌక్తిక మరకతాది రత్నంబులుం దిలగోధూమ యవవ్రీహిమాష ముద్గాదిధాన్యంబులుం గనకనిర్మిత ఛత్ర చామర శయ్యా వ్యజన పాదుకాద్యుపకరణంబులుఁ గజ తురగ స్యందనాదివాహనంబులు మొదలుగాఁ గలుగుదానద్రవ్యంబులు సమకూర్చు నధికారులసంభ్రమాలాపంబులవలన, నపూర్వ మహోత్సవ సంతోషితస్వాంతు లగుదిగంతమహీకాంతుల పరస్పరసరససల్లాపంబుల వలన, వివిధదేశాగతంబు లగురాజలోకశుద్ధాంతవర్గంబుల కడ గలుగ జడియు వేత్రహస్తులతర్జనఘూర్జనంబులవలన, సంయమీశ్వర తిలకంబుల వికస్వరస్వరంబుల నామ్రేడించు వేదమంత్రపఠనంబులవలన, వైభవాలోకనలంపటులై యాకసంబున గుంపులుగొని నిలింపు లగ్గించుసంస్తవరవంబులవలనం, బటహ భేరీ ఝల్లర్యాదివాద్యనాదంబులవలనను, నాసమయం బభ్యర్ణచంద్రోదయాఘూర్ణమానార్ణవంబునుం గ్రేణిసేయుచుండె నట్టియెడఁ దత్కలకలంబు వినివారించి నారదుండు సత్యభామ కిట్లనియె. 75

క. వికచాబ్జనేత్ర! యీపు
ణ్యకవ్రతవిధానమునకు నాథుని భాగో
దక పూర్వ మీవలయు ని
య్యకొలుపుమా యిపుడు యాదవాన్వయతిలకున్. 76

— సత్యభామ నారదునకుఁ గృష్ణుని దానమిచ్చుట. —

చ. అనవుడు సత్యభామహృదయంబున లజ్జయు సమ్మదంబునుం
బెనఁగొనఁ బ్రాణవల్లభునిఁ బ్రేమరసాలసవీక్షణంబునం
గనుఁగొని మోము వాంచి మధుకైటభమర్దన! చిత్తగించితే
మునిపతిమాటనావుడును మోవిపయింజిఱునవ్వుగుల్కఁగన్. 77

మ. నవచంద్రాలిక! నీకు నేల యనుమానం బాగమోక్తంబుగా
న విచారింపక ధారవోయు మనిన సల్లజ్జాభరాక్రాంతయై
సవతుల్ వ్యాంచిరి వక్త్రపంకరుహముల్ సంబంధిభూపాలక
ప్రవరుల్ నవ్విరి నర్మగర్భితవచఃప్రాగల్భ్య మేపారఁగన్.

చ. మునిపతియానతిం జకితముగ్ధమృగీతరలాక్షి ప్రాణనాథునిఁ
గనకాంబరాంచలముతోఁ గుసుమాయుధవాగురానిబం, ధ

నమును బోనిక్రొవ్విరులదండఁ దగుల్కొనఁ జుట్టి వేడ్కఁగ
ల్పనగముఁ గూడఁగంకణఝుళంఝుళమంజులదోర్యుగంబునన్. 79

తే. పరమమునిమానసాలానబంధనమున
గుదుగపడ కుండు యాదవకుంజరంబు
వికచరాజీవనేత్రచే వేల్పుమ్రానఁ
గమ్మఁబూవులదండచేఁ గట్టువడియె 80

చ. బలిదనుజేంద్రుఁ గట్టితని పల్కఁగ విందుము గాని నేఁడు మా
చెలి యిదె పుష్పదామకముచే నినుఁ గట్టఁగఁగంటి మింక నె
మ్మొలు పచరింప రాదనుచు మేలము లాడెడుసత్యబోట్ల స
న్నల నెసఁగొల్పుచుం గెలన నవ్విరి ధర్మజ భీమ ఫల్గునుల్. 81

మ. సమయజ్ఞుం డయి గర్గసంయమి మహాసంకల్పముం జెప్పగ
ల్పమహీజంబు సదక్షిణాకము నిజప్రాణేశుఁగూఁడ న్సుప, ర్వ
ముని శ్రేష్ఠునకిచ్చె దానముగ ధారాపూర్వమవ్వేళఁదు,భ్య
మహం సంప్రదదేనమోనమ, యటం చద్దేవి మోదంబునన్. 82

ఆ. ధారవోసి మఱియుఁ దద్వ్రతాంగంబుగా
దాన మిచ్చె నపుడు తలిరుఁబోఁడి
మణి సువర్ణ ధాన్యమయపర్వతంబులు
గోసహస్ర వాజి కుంజరములు. 83

క. ఇవ్విధమున దానము గొని
చివ్వల యోగిరపుదపసి చెట్టును గూడం
బువ్వులసరులం జుట్టిన
యవ్విభుని చెఱంగు విడిచి యల్లన నగుచున్. 84

క. సత్యముగ నిన్ను నిప్పుడు
సత్యాసతి మాకు నిచ్చె సకలామ్నాయ
స్తుత్య ! యిఁక మా యభీప్సిత
కృత్యంబులు సలుపు మనుచుఁ గేళిపరుండై.

— నారదుఁడు కృష్ణునిచేఁ బనులుగొనుట. —

సీ. పేళవించినవి సుమ్మీ చీనిమొట్లని
మాంసలాంసంబున మహతిఁ జేర్చి

మిన్నేటిజలము సుమ్మీ తొలంకెడు నని
డాచేత మణికమండలు వొసంగి
యిది జపోచితము సుమ్మీ జతనం బని
వలచేత బద్మాక్షవలయ మిచ్చి
యీశానుఁ డిచ్చెఁ జుమ్మీ మాకు నిది యని
శార్దూలచర్మంబుఁ జంకఁ జొనిపి

తే. పొమ్ము పొమ్మని యొక కొంత పోవఁ బోవ
రమ్ము రమ్మని మరల జేరంగఁ బిలిచి
కపటనటనాపరుం డైనకంసవైరిఁ
బరమముని నవ్వుటాలకు బనులు గొనియె

మ. నిగమాంతప్రతిపాద్యు నాద్యు నభవు న్నిత్యు న్గుణాతీతు వి
శ్వగురుం జిన్మయు నవ్యయుం బరము నిశ్శంకం బనుల్గొంచు మా
నిగరిష్ఠుండు కృతార్థు డయ్యెనన సందేహింపగా నేల భ
క్తగణాధీనుఁ డనంగ నవ్విభుడు లోకఖ్యాతి బెంపొందడే

చ. అపుడు విరించిసూనుడు జనార్దను నెయ్యపువాలుఁ గంటిఁ జూ
చి పడఁతి నీమనోహరుని జేకొను మిచ్చెద నంచు బల్కు చో
నపరిమితప్రమోదభరితానన యై వెస నిచ్చె వేలుపుం
దపసికి నాత్మభూషణవితానము నిన్నియు నిష్క్రయంబుగన్. 88

క. ఇచ్చి కయికొనియెఁ గ్రమ్మఱ
నచ్చిగురుంబోఁడి విభుని నావైభవమున్
మెచ్చి కుతియించి రపుడు వి
యచ్చరు లచ్చెరువు గాఁగ నలరులవానన్. 89

చ. తనుతరమధ్య యాగమవిధానము తప్పక యుండ మౌనిచే
ననుమతిఁ గాంచి మ్రొక్కి వినయంబున నందఱ నామతించి క
ల్పనగము క్రొవ్విరుల్కనకపాత్రములందఁ గనించి యిచ్చె వా
యనములు రుక్మిణీప్రభృతు లౌసవతుల్పదియాఱు వేలకున్. 90

క. ఈచందమున నమానుష
గోచరమహిమాఢ్యుఁ డైనగోవిందుని స

త్యాచంద్రముఖీవరు సుర
వాంఛయమునివరుడు చతురవాచాప్రౌఢిన్. 91

— నారదుండు కృష్ణుని స్తుతించుట. —

అనులోమకందము.—

నాయశరగసారవిరయ
తాయనజనుసారసుభగధరధీనియమా
మాయనిధీరధగభసుర
సాయజనయ తాయరవిరసాగరశయనా.

పాదభ్రమకము.—

క. ధీర శయనియశరధీ
మారవిభానుమతమమత మసుభావిగమా
సార సవన నవసరసా
దారద సమ తార హార తామసదరదా. 93

గోమూత్రికాబంధము.—

క. విదళితదైత్య రమాగృహ
పదసారస వినతదేవ పతగేశహయా
చిదమిత చైత్యశమావహ
మదవారణ విమతభావమత పాశజయా

నాగబంధము.—

చ జలదవితానసీల ఖలసాలకులక్షతివారణేశ ని
శ్చలముని పర్యపాల సురచారణయక్షనవానుకూల కుం
డలివరహారలోల నరనారదతత్పర భావితేయ యు
జ్జ్వలమనునీతిశీలితవశంపద శక్రరమానికేతనా ! 95

ఛురికాబంధము.—

క. శ్రీవర వర పదహృతభవ
భావన వనజాయతేక్ష పాలితవిబుధా
ధావితధనుభవనియమి స
భావనచతురా సముద్ధృతార్ణవవసుధా. 96

చక్రబంధము —

శా. చిత్రాకృత్యభినందితవ్రజమృగాక్షీమధ్యగా యక్షరా
మిత్రోష్ణద్యుతిదిగ్ధచక్ర జనివల్మీకర్ష పా కృష్ణభా

స్తోత్రారాధ్య నుతింతు నిన్ను జగదీశా విక్రమాతిస్థిరా
రాత్రీశాంచితభామితాబ్జ సదయా రాధానుభావాకరా. 97

ద్వ్యక్షరికందము.—

మనమున ననుమానము నా
నను నీనామ మనుమనుమనసమును నేమ
మ్మున మాన నన్ను మన్నన
మను మను నానామునీనమానానూనా

ద్వికందక్రౌంచపదవృత్తము.—

క. అంకురితశ్రీ సంగభు
జాంకా హరిహయమణిమదహరతనువరా
సంకటకృద్దైత్యాశయ
శంకాజననసుజచరిత శయధృతశంఖా !

క. పంకజనాభా భంజిత
పంకా పరమపురుష భవపరిభవనామా
శంకరభావా కిసలయ
సంకాశపదయుగ కలశశరనిధిశయనా ! 100

భుజంగప్రయాతగర్భస్రగ్విణి.—

వాసుదేవా ఘనస్వచ్ఛకాంతీ రమా
వాస వంశస్వరివ్యక్తవేదక్రమా
రాసలాస్యప్రకార ప్రవీణోద్యమా
వాసవాదిస్తుతవ్యక్తనామా నమః 101

క. అని చిత్రగతుల నవ్విభుఁ
గొనియాడి మునీంద్రుఁ డరిగె గోపవధూటీ
జనతావల్లభుఁడును మి
త్రనికాయముతోడ నిజపురంబున కరిగెన్. 102

చ. నిజపురి కేఁగుదెంచి ధరణీధరుఁ డప్పుడు భోజరాజ ధ
ర్మజ కురునాథ ముఖ్యమహిమండలనాథులఁ దక్కఁగల్గుబ
న్ధుజనులఁ గల్పకద్రుమజనూతనదివ్యవిభూషణాంబర
వ్రజములొసంగి వీడ్కొని నిరంతరసౌఖ్యరసైకలోలుఁడై.

క. తలిరుటాకుదఁ జిలుకలు జల
జల వడియఁగఁ దడిసి మెలఁగుచలికరువలి ను
న్నొలపమున విరియుపగుపప్రు
దోలం మొగడలవలపు దెలుఁపుతోఁటలలోనన్. 104

క. దర దళదంబుజ ముకుళో
దర దళ మిళ దళికుల చ్ఛద ప్రహతి సర
త్సరస రజోధూసర పరి
సర సరసీ తీర కుంజసదనస్థలులన్. 105

క. మరకత గోమేదక పు
ష్యరాగ విద్రుమ విదూరసంభవ ముక్తా
హారినీల వజ్ర కురువిం
ద రత్నమయ కృతక భూమిధరకందరలన్. 106

సీ. భోజకన్యాసరిద్రాజహంసము సత్య
భామాశుకీకేళిపంజరంబు
జాంబవతీనిశాచంద్రోదయంబు కా
ళిందీసరోజినీందిందిరంబు
భద్రాకలాపినీప్రావృడంబుదము సు
దంతారసాలల తాపికంబు
మిత్రవిందావనీచైత్రాగమము లక్ష
ణావారియష్టి కానాయకంబు

తే. షోడశసహస్రకామినీస్తోమధేను
కారిరంసాసమోత్కటవారణేంద్ర
మనగ సౌఖ్యాంబునిధ నోలలాడుచుండెఁ
గృష్ణుఁ డఖిలావనైక వరిష్ఠుఁ డగుచు

సీ. కౌశికగోత్రవిఖ్యాతుఁ డాపస్తంబ
సూత్రుఁ డార్వేలపవిత్రకులుఁడు
నందిసింగామాత్యనందనుఁ దిమ్మాంబకు
దనయుండు సకలవిద్యావివేక
చతురుఁడు మలయమారుతకవీంద్రునకు మే
నల్లుండు కృష్ణరాయక్షితీశ

కరుణాసమాలబ్ధఘనచతురంతయా
నమహాగ్రహారసన్మానయుతుఁడు

తే. తిమ్మయార్యుండు శివపరాధీనమతి య
ఘోరశివసురుశిష్యుండు పారిజాత
హరణ మను కావ్య మొనరించె నంధ్రభాష
నాదివాకరతారాసుధాకరముగ. 105

శా. ఏకచ్ఛత్రితసర్వభూతల నృసింహేంద్రక్ష్మాభృత్తపః
పాకద్యోతితరూప మౌక్తికతులాభాగ ప్రద నోన్నతా
శోక స్తన్యసమాస్త్రిసన్నిభ హరిత్కూలంకషోద్యద్యశ
శ్శ్రీకర్ణాటమహీశ వైరికరిరాట్సింహప్రతాపోదయా! 109

క. భువనవిజయాఖ్యసంస
న్నవరత్నవిభాప్రభాతనలినాప్తరమా
ధవచరణకమలసేవా
ప్రవణమతీ వీరరుద్రపర్వతవజ్రీ!

మంగళమహాశ్రీ.—
చిత్తజభిదంఘ్రి యుగచింతనకళాధిగత
జిష్ణుసమవైభవవిశేషా
విత్తరమణామరగవీ తరణిభూ జలద
విశ్రుత కరాంబురుహగోష్ఠీ
నృత్తమణిరంగతలనీతిమనురాజనిభ
నిర్భరదయారసపయోధీ
మత్తగజయూథమదమగ్నసుఖితాళిరవ
మాన్యగృహ మంగళమహాశ్రీ. 111

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వరవరప్రసాదలబ్ధసారసారస్వతాభినంది నందిసింగయామాత్యపుత్త్ర కౌశికగోత్రపవిత్ర సుజనవిధేయ తిమ్మయనామధేయ ప్రణీతంబైన పారిజాతాపహరణం బను మహాప్రబంధంబునందుఁ సర్వంబునుం బంచమాశ్వాసము.

పారిజాతాపహరణము సంపూర్ణము.
